





# న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 173 వెల : 4 ఆదివారం 08 జూన్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# కేబినేట్ విస్తరణకు
# కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్



- నేడు మంత్రివర్గ ప్రమాణస్వీకారం
- రాజ్‌భవన్‌లో ఏర్పాట్లకు ఆదేశాలు
- ముగ్గురు లేదా నలుగురు ప్రమాణం
- ఏయే వర్గాలకు ఛాన్స్ దక్కేది సస్పెన్స్

హైదరాబాద్,జూన్ 7: తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదివారం తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగనుందని సమాచారం. మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురికి చోటు- దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల మీనాక్షీ నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు-, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. ఈ క్రమంలో నేడు మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణకు మిగతావి 2లో

## బనకచర్లపై కేంద్రంఎలాంటి నిర్ణయం
# తీసుకోలేదు

- ఎపి ప్రభుత్వం కేంద్రానికి డిపిఆర్ ఇచ్చింది
- సిఎం రేవంత్ కూడా జలవనరుల శాఖను కలవాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్,జూన్ 7: బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల మీద కేంద్రం నిర్ణయం తీసుకోలేదని తేల్చి చెప్పారు. గోదావరి జలాల పంపిణీ మేరకు తెలంగాణకు అన్యాయం జరగవద్దని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరుతున్నాను.. ఎందుకు బనకచర్ల ప్రాజెక్టును నిలిపి వేయాలనే దానిపై పూర్తి వివరాలతో జల వనరుల శాఖను కలవాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు వలన తెలంగాణకి ఏ విధంగా నష్టం జరుగుతోందో డీటెయిల్డ్ గా లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు చేశారు. అయితే, గత వారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చిందని అన్నారు. కేంద్రం ఇంకా ఆ రిపోర్ట్ పరిశీలించలేదు.. బనకచర్ల ప్రాజెక్ట్ రిపోర్ట్ చదవలేదు.. అధ్యయనం చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటుంది.. కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు ఎలిజిబిలిటీ- వచ్చింది అని మిగతావి 2లో

## నా మాటలకు కట్టుబడి ఉన్నా...

- ఇసికి మరోమారు రాహుల్ సమాధానం




వివరాలు 2లో



## సోనియాకు అస్వస్థత

- సిమ్లా ఆస్పత్రిలో చేరిక

సిమ్లా, జూన్ 07: కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను సిమ్లాలోని ఇందిరాగాంధీ మిగతావి 2లో

## తెలంగాణ రైతాంగానికి కెసిఆర్
# శ్రీరామరక్ష



- రైతు ప్రయోజనాలు కాపాడేది బిఆర్ఎస్మాత్రమే
- కాంగ్రెస్, బిజెపిలు గోదావరి,కృష్ణ దోపిడీలపై మాట్లాడరు
- కాళేశ్వరంపై కావాలనే పదేపదే అబద్ధాల ప్రచారం
- మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,జూన్ 7: గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న నిందలు, దందాలు, చందా లు.. ఇదే కాంగ్రెస్ పాలన అని విమర్శి ంచారు. నీళ్ల విషయంలో మిగతావి 2లో

## తెలుగు రాష్ట్రాల్లో
# విషాద ఘటనలు

- నదిలో గల్లంతయి ఏడుగురు యువకుల మృతి
- ఎపిలో ఒకరు, తెలంగాణలో ఆరుగురు మృత్యువాత



అల్లూరు/భూపాలపల్లి,జూన్ 07: తెలుగు రాష్ట్రాల్లో వేర్వేరు చోట్ల రెండు విషాదాలు చోటు చేసుకున్నాయి. నదిలో ఈతకు వెళ్లిన యవకులు గల్లంతు అయ్యారు. అల్లూరి సీతా రామరాజు జిల్లాలోని సీలేరు నదిలో సరదాగా నదీ స్నానానికి వెళ్లిన ఐదుగురు యువకులు ప్రవాహ వేగానికి కొట్టుకుపోయారు. అదే సమ యంలో స్థానికులు గమనించి నదిలోకి యువకులను కాపాడేందుకు ప్రయత్నించారు. వీరిలో నలుగురు ఒడ్డుకు చేర్చగలిగారు కానీ, అభిలాష్ అనే యువకుడు మాత్రం గల్లంత య్యాడు. చింతూరు మండలంలోని మోతుగూ డెం సమీపంలో ఈ విషాదం సంభవించింది. నదిలో కొట్టుకుపోయిన యువకుడి ఆచూకీ కనిపెట్టేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇకపోతే అలాగే తెలంగాణలోని జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలోనూ మిగతావి 2లో



## కాళేశ్వరం వివాదంలోకి
# లాగే యత్నం

- కావాలనే ఈటెల కమిషన్ ముందు అబద్దాలు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వివరణ
- సుమోటోగా కమిషన్ ముందు హాజరవుతానని వెల్లడి

హైదరాబాద్,జూన్ 7: కాళేశ్వరం వివాదంలోకి తనను కావాలని లాగుతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి ఈటల అబద్ధాలు చెప్పారన్నారు. సబ్ కమిటీకి, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధం లేదని.. మిగతావి 2లో

## తెలంగాణ కేబినేట్‌లో
# విజయశాంతికి చోటు?

- హైదరాబాద్‌లో జోరుగా ప్రచారం
- ప్రచారంలో రాజగోపాల్ రెడ్డి, వివేక్‌ల పేర్లు





హైదరాబాద్,జూన్7: రాష్ట్ర మంత్రి వర్గంలో ఎవరెవరికి చోటు దక్కుతుందనే విషయ ంలో అప్పుడూ ఊహాగానాలు మొదల య్యాయి. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతానికి చోటు దక్కే అవకాశాలు అధికంగా కనిపిస్తు న్నాయి. మంత్రివర్గ విస్తరణ జరుగనున్నదనే ప్రచారం జోరుగా సాగుతున్న నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఎమ్మెల్సీ విజయశాంతికి మంత్రి పదవి ఖాయం అనేది సర్వత్రా చర్చ మొదలైంది. అలాగే వివేక వెంకట్ స్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్‌లకు కూడా చోటు దక్కవచ్చని ప్రచారం సాగుతోంది. గతంలో గ్రేటర్ నుంచి రాష్ట్రమంత్రి వర్గంలో ప్రాతినిధ్యం ఉండేది. ప్రస్తుతం లేదు. అయితే, ఎన్నికల్లో గ్రేటర్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులెవరూ విజయం చేజిక్కించుకోలేదు. దీంతో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతానికి రాష్ట్ర క్యాబినేట్ దక్కలేదు. నామినేటెడ్ కేటగిరిలోనూ పలువురు ఎమ్మెల్సీలుగా నియమితులయ్యారు. అందులో విజయశాంతి ఒకరు. రాష్ట్రంలో మిగతావి 2లో

## నేటి నుంచి రెండ్రోజులు పాటు
# చేప ప్రసాదం పంపిణీ

- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు



వివరాలు 2లో

## వచ్చే ఐదురోజులు
# వానలే వానలు

- వాతావరణ శాఖ చల్లటి కబురు



వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## సోనియాకు అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి)

మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో శనివారం నాడు చేర్చారు. ప్రస్తుతం ఆమెకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రిలో సోనియా చేరిన విషయాన్ని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రిన్సిపల్ అడ్వైజర్ (మీడియా) నరేష్ చౌహాన్ ధ్రువీకరించారు. స్వల్ప ఆరోగ్య సమస్యలతో రొటీన్ హెల్త్ చెకప్ కోసం ఆమె ఆసుపత్రిలో చేరినట్టు- చెప్పారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. సోనియాగాంధీకి ఎంఆర్ఐ పరీక్షలు జరిపినట్టు- తెలుస్తోంది. 78 ఏళ్ల సోనియాగాంధీ చివరిసారిగా మే 27న దివంగత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 61వ వర్ధంతి సందర్భంగా కనిపించారు.

## వచ్చే ఐదురోజులు వానలేవానలు

### - వాతావరణ శాఖ చల్లటి కబురు



హైదరాబాద్,జూన్ 7: రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ శుభవార్త చెప్పింది. నైరుతి రుతుపవనాల ఆగమనంతో వర్షాలు కురిశాయి. ప్రస్తుతం వర్షాలు ముఖం చాటేయడంతో.. మళ్లీ ఎండలు దంచికొడు తున్నాయి. భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. అయితే, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో రాగల ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ మధ్య మహారాష్ట్ర నుంచి ఉత్తర ఇంటీ-రియర్ కర్నాటక, తెలంగాణ మీదుగా కోస్తా ఆంధ్ర వరకు సగటు- సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఉపరితల ద్రోణి బలపడిందని పేర్కొంది. ఉత్తర ఇంటీరియర్ కర్నాటక, పరిసర ప్రాంతాల్లో సగుట సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తుల ఉన్న ఉపరితల ఆవర్తనం బలహీనపడిందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే ఐదు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.ఆదివారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల,భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. అన్ని జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. సోమవారం నాడు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మంగళవారం నాడు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. బుధవారం నాడు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## మాకూ కేబినేట్‌లో చోటివ్వండి

### - సిఎంను కోరిన మాదిగ ఎమ్మెల్యేలు

/హైదరాబాద్,జూన్ 7: మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశంకల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పలువురు మాదిగ సామాజిక వర్గానికి ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రివర్గంలో

## కేబినేట్ విస్తరణకు కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి ఏర్పాట్లు- చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణలో ముగ్గురికి చోటు-దక్కే అవకాశం ఉందని,అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది పోటీపడుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నేతలు, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు- తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు. ముదిరాజ్‌లకు కచ్చితంగా అవకాశం ఇస్తానని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మైనార్టీలకు కూడా కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు చోటు లభించే ఛాన్స్ ఉన్నట్లు- తెలుస్తోంది. ఓసీ సామాజిక వర్గానికి లేకుండా బీసీ, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మాత్రమే ఇచ్చే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది. మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డికి మంత్రివర్గంలో కచ్చితంగా చోటు ఇవ్వాల్సిందేనని కొందరు నేతలు పట్టుబడుతున్నట్టు సమాచారం. ఇప్పటికే కసరత్తు చేసిన పేర్లను పార్టీ అధిష్ఠానానికి నివేదించినట్టు- తెలుస్తోంది. ఈరోజు రాత్రికి లేదా రేపు ఉదయానికి మంత్రివర్గంలోకి తీసుకునేవారి పేర్లపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఆదివారం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహణకు గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మకు సమాచారం ఇచ్చినట్లు- తెలుస్తోంది. రేపు నాలుగైదు ముహూర్తాలు ఖరారు చేసినట్లు- సమాచారం. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పేర్లు నిర్ధరణ అయ్యాక.. ఏ ముహూర్తంలో ప్రమాణస్వీకారం ఉంటుందో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పార్టీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే పలు దఫాలుగా చర్చించారు.

## బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

(మొదటి పేజీ తరువాయి)

కిషన్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది.. నేను మరోసారి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండను.. సేవ్ తెలంగాణ నినాదంతో బీజేపీ ముందుకు వెళ్తుంది.. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకెళ్తాం అన్నారు. బీజేపీ నేతగా ఈటల రాజేందర్ ను కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్లలేదు.. గత ఆర్థిక మంత్రిగా ఈటల విచారణకు వెళ్లారు.. బీజేపీ స్టాండ్ చెప్పాలని కమిషన్ అడగలేదు.. ఆర్థిక మంత్రిగా ఏం జరిగిందో ఈటల కమిషన్ ముందు వివరించారు.. ఇక, తుమ్మల నాగేశ్వర్ రావు ఆల్ పార్టీ మంత్రి.. బీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలలో మంత్రిగా పని చేశారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. దేశంలో గత 11 ఏళ్లుగా సుపరిపాలన సాగుతోందని, అందుకే యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా వివరించాలని, వ్యతిరేక ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని భాజపా శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణకు కేంద్రం అన్ని రంగాల్లో నిధులిచ్చిందని తెలిపారు. ఉగ్రవాదుల చేతుల్లో వందలమంది చనిపోతే గతంలో కాంగ్రెస్ స్పందించలేదు. ఉగ్రవాదులు పర్యాటకులను చంపితే 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు చేశాం. తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించే పార్టీ భాజపా. కాంగ్రెస్, భారాసలు ప్రజలకిచ్చిన హామీలను మరిచిపోయాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

## తెలంగాణ రైతాంగానికి కెసిఆర్ శ్రీరామరక్ష

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాళ్లు అంటే.. దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు అంటున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ ఉద్యమానికి శీర్షిక నీళ్లు, నిధులు, నియామకాలు. అందుకే పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వం ఈ మూడు రంగాల్లో సంపూర్ణమైన న్యాయం చేసింది. నీళ్ల విషయంలో కృష్ణా, గోదావరిలో ప్రతినీటి బొట్టు-ను ఒడిసిపట్టి చుక్క నీటిని వదలకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును కాలంతో పోటీపడి కట్టినా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 90 శాతం పూర్తిచేసినా, సీతారామ ప్రాజెక్టును కూడా 90 శాతం పూర్తిచేసి తెలంగాణ రైతాంగం ప్రయోజనం కోసం కేసీఆర్ సర్కారం నిరంతరం పనిచేసింది. కానీ నేడు నీళ్లు, నిధులు, నియామకాలు అనే శీర్షిక ఎక్కడో పోయింది. ఇవాళ రాష్ట్రంలో జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు. బీఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని ఇది. నిస్సిగ్గుగా రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ, బీజేపీ నీళ్ల విషయంలో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికి హరీశ్‌రావు వివరంగా సమాచారం అందిస్తారు. గుజరాత్‌లో మార్బీ అనే ప్రాంతంలో ఒక పెద్ద బ్రిడ్జి కూలి పోయి 140 మంది చనిపోయినా ఏ ఎన్‌డీఎస్ఏ పోదు, ఏజెన్సీ పోదు. ఆ 140 మంది చావులకు ఫలానావాడు బాధ్యుడని ఏ ఏజెన్సీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ మాట్లాడదు. బీహార్‌లో నాలుగు రోజులకి ఒక బ్రిడ్జి కూలిపోతున్నా అడిగే నాథుడు లేడు. అదే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సుంకిశాల రి-టైనింగ్ వాల్ కూలిపోయి రూ.100 కోట్లు- నష్టం జరిగితే ఎన్‌డీఎస్ఏ రాదు, ఎవడు రాడు. అలానే అవినీతి, కమీషన్ల కక్కుర్తితో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిపోయి 8 మంది చనిపోయినా.. ప్రమాదం జరిగి 100 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కేంద్రంలో ఉండే ఒక్క మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడరు. ఎవరూ బాధ్యత తీసుకునేవారు లేరు. అలాగే వట్టెం పంప్ హౌస్ మునిగిపోతే దాని గురించి మాట్లాడే వాళ్ళు లేరు, పెద్ద వాగు ప్రాజెక్ట్ రెండు సార్లు కొట్టుకు పోయినా అడిగేవాడు లేడు. కానీ కాళేశ్వరంలో 100 కాంపోనెంట్లు ఉంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టు-కొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాడు అంటే దాన్ని పట్టు-కొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు రెండు రోజుల్లో ఎన్‌డీఎస్ఏ రిపోర్టును వారి పార్టీ ఆఫీసులో తయారు చేశారు ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం చేశారు. దానికి తిరుగులేని విధంగా ఎల్ అండ్ టీ- సంస్థ ఎన్‌డీఎస్ఏ నివేదికను తిరస్కరిస్తున్నామని స్పష్టం చెప్పింది. అది చెత్తబుట్టలో పడేయడానికి తప్ప ఎందుకు పనికిరాదని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని కట్టిన సంస్థ పనికిరానిదైతే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని అదే సంస్థతో ఎందుకు కట్టించావని రేవంత్ రెడ్డిని అడుగుతున్నా. కాంగ్రెస్ కార్యాలయాన్ని కూడా తెలంగాణ నుంచి పోయిన మూటలతో కట్టారని అందరికీ తెలుసు. వాస్తవాలు తెలియజెప్పడానికి, కాంగ్రెస్, బీజేపీలు కుమ్మ-కై-÷-క నీళ్లిచ్చిన కేసీఆర్ మీద, నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్ ప్రభుత్వంపైన అభాండాలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. కమిషన్ పేరుతో నాటకాలు ఆడుతున్న విషయంలో వాస్తవాలను బట్టబయలు చేయడానికే హరీశ్ రావును తానే కోరాను. ఈ పరంపరలో ఇది మొదటి మీటింగ్. డాలస్, లండన్‌లో చాలామంది ఎన్ఆర్ఐలు తమకు కూడా వివరాలు చెప్పాలని, మేము కూడా సోషల్ మీడియాలో చెప్తామన్నారు. ఈ విషయంలో ఒకడేమో బట్టకాల్చి మీదేస్తుంటే.. మరొకడేమో తానా అంటే తందానా అంటు-న్నడు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు కలిసి తెలంగాణ బొండిగ పిసికే ప్రయత్నం చేస్తున్నరు. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన పనిని కావాలని అపవాదులు వచ్చేవిధంగా అనుమానాలు కలిగేలా ప్రచారం చేస్తున్నరు, వాస్తవాలు చెప్పాలని కోరారు. జిల్లాల్లో కూడా ఇలాంటి మీటింగ్‌లు ఏర్పాటు- చేస్తాం. ఇది మొదటి ప్రయత్నం కాదు. ఇప్పటికే మేడిగడ్డం పోయాం. దానిని వెంటనే రిపేర్ చేయాలని, నీళ్లిచ్చే అవకాశం ఉన్నా ఇవ్వడం లేదని ఎన్‌డీఎస్ఏ యాక్ట్ కూడా చూపెట్టాం. ఓనరే రిపేర్ చేయాలని అందులో ఉంది. ప్రభుత్వం దానిని ఇప్పటికీ పట్టించుకోవడం లేదు. రైతుల పొలాలను ఎండబెడుతున్నది. ఈ విషయంలో ప్రభుత్వం తన వైఖరిని చెప్పాలి. గోదావరి జలాల విషయంలో ఏపీ అనుమతుల్లేకుండా కడుతున్న ప్రాజెక్టు మీద ముఖ్యమంత్రి మాట్లాడడు, బీజేపీ కేంద్ర మంత్రులు మాట్లాడరు, కాంగ్రెస్ బీజేపీ వాళ్లు నోరు తెరవరు. అందుకే గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఏనాటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్షని కేటీఆర్ అన్నారు.

## తెలంగాణ కేబినేట్‌లో విజయశాంతికి చోటు?

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక.. రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ప్రస్తుతం గ్రేటర్‌కు మంత్రి పదవి రావడం ఖాయమనేది, అందులో విజయశాంతి పేరు అధికంగా వినిపిస్తున్నది. ఎన్నికల్లో పార్టీ తరపున ప్రచారం చేశారు. అధికారం వచ్చాక ఏమీ అడగలేదనీ, ఎమ్మెల్సీ పదవిని పిలిచి ఇచ్చారనేది టాక్ ఉన్నది. ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గం 11 మందితో ఉండగా అందులో ఇద్దరు మహిళలు కొండా సురేఖ, సీతక్కలకు మాత్రమే మంత్రి పదవి లభించింది. ఉన్న వారిలోనూ 1:3 గా చూసినా మరో మహిళకు మంత్రివర్గంలో చోటుకల్పించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనూ విజయశాంతికి మంత్రి పదవి లభించే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. దీనికి తోడు సినీరంగానికి చెందిన ఆమెకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల చలనచిత్ర పరిశ్రమ కాంగ్రెస్‌కు అనుకూలంగా మారే దిశగా ప్రయత్నం చేసినట్టుగా ఉంటుందనేది రాజకీయ వర్గాల్లోని అభిప్రాయం. ఇకపోతే వివేక్ వెంకటస్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిల పేర్లుకూడా వినిపిస్తున్నాయి. రాహుల్ వీరిద్దరికీ హామీ ఇచ్చారని ప్రచారం. అయితే ఎవరెవరు అదృష్టవంతులో ఆదివారం ఉదయానికి తేలనుంది.

## నేటి నుంచి రెండ్రోజులు పాటు చేప ప్రసాదం పంపిణీ

### • నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు



/హైదరాబాద్,జూన్ 7: ఆస్తమా రోగులకు బత్తిన సోదరులు ప్రతీ ఏటా ఉచితంగా సరఫరా చేసే చేప ప్రసాదం పంపిణీకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో రేపటి నుండి అంటే ఆదివారం నుండి రెండు రోజుల పాటు జరిగే చేప ప్రసాదం పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తెలిపారు.చేప ప్రసాదం నిర్వాహకుడు బత్తిని గౌరీశంకర్ గౌడ్‌తో కలిసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. రోగులు, వారి సహాయకుల కోసం భోజనం, వసతి, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు.మృగశిర కార్తె సందర్భంగా బత్తిన సోదరులు పంపిణీ చేసే చేప ప్రసాదం పంపిణికి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాట్లు పూర్తయ్యాయి.ఆదివారం ఉదయం 11 గంటల నుంచి ప్రారంభమయ్యే చేప మందు పంపిణీ సోమవారం కూడా కొనసాగనుంది. దీనితో ఈ చేప ప్రసాదం పంపిణీకి కేవలం తెలుగు రాష్ట్రాల ప్రజలే కాకుండా కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్,మధ్యప్రదేశ్, బీహార్, ఉత్తర ప్రదేశ్, ఒడిసా, చత్తీస్ ఘడ్ తదితర రాష్ట్రాల నుంచి అస్తమా బాధితులు వస్తుంటారు. ఫిష్ మెడిసిన్ తీసుకునేందుకు గాను ఇప్పటికే ఎగ్జిబిషన్ మైదానానికి ఉబ్బస వ్యాధి గ్రస్తులు రావడం మొదలు కాగా వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు.ఆర్ అండ్ బీ అధికారులు షెడ్లు, ఫ్లడ్ లైట్లు, క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు అందుబాటులో

## తెలుగు రాష్ట్రాల్లో విషాద ఘటనలు

(మొదటి పేజీ తరువాయి)

ఆరుగురు నదీ స్నానానికి వెళ్లి గల్లంతయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజి ఎగువ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. గోదావరిలో స్నానానికి వెళ్లిన ఏడుగురు యువకులు ప్రమాదవశాత్తూ ప్రవాహవేగానికి కొట్టుకుపోగా.. ఒకరు మాత్రమే సురక్షితంగా బయటపడిగలిగారు. గల్లంతైన వారిలో నలుగురు యువకులు అంబటిపల్లికి చెందినవారు కాగా మిగతా ఇద్దరు కొర్లకుంట గ్రామస్థులు. కాగా, అంబటిపల్లికి చెందిన నలుగురూ ఒకే కుటుంబానికి చెందినవారని సమాచారం. ప్రమాద ఘటన గురించి తెలిసి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. జాలర్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. మహదేవపూర్ మండలం అంబటిపల్లి దగ్గరలో గల మేడిగడ్డ బ్యారేజీ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. అయితే, గల్లంతైన వారిలో అంబటిపల్లి గ్రామానికి చెందిన నలుగు యువకులు పత్తి మధుసూదన్, పత్తి శివ మనోజ్, తొగరి రక్షిత్, కర్నాల సాగర్, ఉండగా.. కొర్లకుంట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులైన పండు, రాహుల్ గోదావరిలో ఈరోజు సాయంత్రం స్నానానికి వెళ్లగా ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడి గల్లంతు అయ్యారు. కాగా, విషయం తెలుసుకున్న మహాదేవపుర్ ఎస్ఐ పవన్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్నారు. గల్లంతమైన యువకుల కొరకు గాలింపు చర్యలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఇక, మేడిగడ్డ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అధికారులకు వెంటనే సహయక చర్యలు చేపట్టాలని సూచించారు.

## కాళేశ్వరం వివాదంలోకి లాగే యత్నం

(మొదటి పేజీ తరువాయి)

మేడిగడ్డ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చిన తర్వాత కమిషన్ వేశారని చెప్పారు. కాళేశ్వరం విషయంలో మాజీ మంత్రి ఈటల చేసిన ప్రకటన పూర్తిగా అవాస్తవమని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్ ముందు ఈటల అబద్ధాలు చెప్పాల్సిన అవసరమేంటి? ఈటల ఆనాలోచితంగా వాంగ్మూలం ఇచ్చారా? అలాంటి పరిస్థితులు వచ్చాయా? తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరు. కాళేశ్వరంపై సబ్ కమిటీ- ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదు. వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తాను. నేను సుమోటోగా కమిషన్ ముందుకు వెళ్తాను. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చాం. పెండింగ్ ప్రాజెక్టులపై మాత్రమే తెలంగాణ ప్రభుత్వం కమిషన్ వేసిందని తుమ్మల స్పష్టం చేశారు.ఈటల రాజేందర్ చేసిన ప్రకటన అవాస్తవమని.. కమిషన్ ముందు అబద్దాలు చెప్పాల్సిన అవసరం ఏంటని.. ప్రశ్నించారు. ఈటెల తన వాంగ్మూలాన్ని అనాలోచితంగా ఇచ్చారా లేక ఇవ్వాల్సిన పరిస్థితులు వచ్చాయా అని అడిగారు.తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరని పేర్కొన్నారు. తాను సుమోటోగా కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్తానని మంత్రి తెలిపారు. కాళేశ్వరంపై సబ్‌కమిటీ- ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదని.. అందుకు సంబంధించిన వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చామని.. పెండింగ్ ప్రాజెక్టులపై మాత్రమే కమిషన్ వేశారని పేర్కొన్నారు.కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఈటెల పొంతనలేని సమాధానం ఇచ్చారని, ఆయన చెప్పిన సబ్ కమిటీ-.. కాళేశ్వరం కోసం వేసింది కాదన్నారు. కాళేశ్వరంకు శాంక్షన్ ఇచ్చిన తర్వాత పెండింగ్ ప్రాజెక్టుల కోసం వేసిన సబ్ కమిటీ- అదని తుమ్మల క్లారిటీ- ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రాణహిత, దేవాదుల, కాంతలపల్లి, తుపాకుల

# ఇందిరమ్మ ఇండ్లను అర్హులకే కేటాయించాలి:ఆకులపల్లి శ్రీనయ్య

**గుర్రంపోడు:జూన్ 07:** నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం గానుగుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని గానుగుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకులపల్లి శ్రీనయ్య అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గానుగుపల్లి గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు కాకుండా వ్యవసాయ భూములు,ట్రాక్టర్లు, ఆస్తులు ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించారని ఇది ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఈ విషయంపై మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు.



మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిరుపేదల పక్షాన ఉండి అందరికీ న్యాయం చేసే మంచి మనసున్న మహారాజు అయినప్పటికీ నాంపల్లి మండలంలో కేవలం కొంతమంది కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాటల ద్వారా అసలు విషయం ఆయన దగ్గరికి చేరకుండా కేవలం ముగ్గురు నలుగురు చేతుల్లోనే మండల రాజకీయాలు తిరుగుతున్నాయని దీనిపై తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన అన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఒకసారి తీవ్రంగా ఆలోచించి గానుగుపల్లి గ్రామంలో కేవలం అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి అందరికీ న్యాయం చేయాలని కోరారు.

# భారీ వర్షాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి...

**పార్వతీపురం జూన్ 7:** పార్వతీపురం మన్యం జిల్లా,వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు జూన్ 10 వ తేదీ నుంచి జూన్ 19వ తేదీ వరకు భారీ వర్షాలకు అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్అన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారీ వర్షాలు కారణంగా ఆకస్మికంగా వరదలు సంభవించే ప్రదేశాలు గుర్తించి అటువంటి ప్రదేశాల వద్ద అప్రమత్తం చేయాలని ఆదేశించారు. భారీ వరద ప్రవాహం సమయంలో నదులు, కాలువలు, చెరువులు తదితర జలవనరులలో దిగుటకు, దాటుటకు ప్రయత్నించరాదని ఆయన ఆదేశించారు. రహదారులు, కల్వర్టు పైనుండి నీరు పారే చోట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. తాగునీరు కలుషితం



కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యం పాటించాలని, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు తగు సూచనలు ఇవ్వాలని వ్యవసాయ శాఖను ఆదేశించారు. భారీ వర్షాలు కారణంగా తాగు నీటి సరఫరా సమస్య తలెత్తకుండా అన్ని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడితే ఆసుపత్రుల అత్యవసర విభాగాల్లో వైద్య సేవలకు అంతరాయం కలుగకుండా చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. వైద్య శాఖ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయుటకు సిద్ధంగా ఉండాలని ఆయన చెప్పారు. ప్రసవ తేదీల దగ్గరలో ఉన్న గర్భిణీలకు ముందుగా ఆసుపత్రులు, గర్భిణీల వసతి గృహాలకు తరలించాలని ఆయన సూచించారు. పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయన సూచించారు. వి ఆర్ ఓ లు ప్రధాన కేంద్రాల్లో ఉండి పరిస్తితులకు అనుగుణంగా ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన ఆదేశించారు.

# మాదిగల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా వరంగల్ ఉమ్మడి జిల్లా సమావేశం

**హనుమకొండ:** హంటర్ రోడ్ డి కన్వెన్షన్ హల్ మాదిగల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా వరంగల్ ఉమ్మడి జిల్లా సమావేశం. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య గారు. మాజీ ఎంపీ పసునూరి దయాకర్. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ గారు కరీంనగర్ జిల్లా పరిశీలకులు పీసీసీ జనరల్ సెక్రటరీ నమిండ్ల శ్రీనివాస్ జన్ను పరంజ్యోతి. గంగరపు అమృత రావు. డా. పేరామాండ్ల రామకృష్ణ. డా. శ్రవణ్ గారు. గారితో పాటు కుల పెద్దలు అన్ని విభాగల నాయకులు మాదిగ సోదరి సోదరిమానులు తదితరులు పాల్గొన్నారు......



# బక్రీద్ శుభాకాంక్షలు



**మాదాపూర్ :**
"బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని మధాపూర్ ఏసీపీ శ్రీ కె. సత్యనారాయణ గారు మరియు టిఆర్ఎస్వి స్టేట్ లీడర్ ఎత్తరి గంగాధర్ గారు సురారం లోని మద్ షకీల్ గారి నివాసానికి విచ్చేసి, ఆయనకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి పర్వదిన వేడుకల్లో పాల్గొన్నారు. తమ విలువైన సమయాన్ని కేటాయించి ఈ కార్యక్రమానికి హాజరైన ఏసీపీ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

## నిరుపేద దళిత కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు పెళ్లికానుక

### కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్



**మాల్:** గుడుగుంట్ల సునీత రమేష్ గార్ల కుమార్తె పూజ,మరియు గుడుగుంట్ల నిర్మల కుమార్ గార్ల కుమార్తె కవిత, మరియు గుడుగుంట్ల పద్మ రాములు గార్ల కుమార్తె అశ్విని, మరియు వస్కుల అండాలు రాములు గార్ల కుమార్తె శివలీల, ముదిగొండ మంజుల రామచంద్రి గార్ల కుమార్తె అనూష వివాహాలకు పెళ్ళికానుకగా యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ రూ 50,000/- ల ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్ మాజీ వార్డు సభ్యులు గొల్లపల్లి వెంకటేష్, చిన్నోళ్ల వెంకటయ్య విహెచ్ పిసి అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్ నాయకులు కప్పాటి యాదయ్య గుడుగుంట్ల రాములు గుడుగుంట్ల కృష్ణ గుడుగుంట్ల కుమార్ చిన్నోళ్ల బుచ్చయ్య కలకొండ పర్వతాలు కంబాలపల్లి సాయిలు జాపాల రాములు ఎర్రం సోమయ్య జాపాల కృష్ణయ్య కొప్పుల వెంకటేష్ మిద్దె పెద్ద జంగయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారిని సన్మానించిన ఫ్లెమింగ్ ల్యాబరేటరి కార్మిక సభ్యులు



**కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారి నివాసం వద్ద ఫ్లెమింగ్ ల్యాబరేటరీ కార్మికులు మర్యాదపూర్వకంగా కలిసి కార్మిక ఒప్పంద అగ్రిమెంట్ కు కృషిచేసిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గారిని సన్మానించడం జరిగింది..అనంతరం కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ కూన శ్రీశైలం గౌడ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ.. నియోజకవర్గం ప్రజలకు, కార్మిక కర్షకులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు..ఈ సమాజ మనుగడ శ్రామిక లోకంతో ముడిపడి ఉందన్నారు.. రాజనీతిజ్ఞుడిగా ప్రజలకు సేవచేస్తూ, కార్మిక నాయకుడిగా కార్మికుల సమస్యలపై పోరాడుతనన్నారు..ఈ కార్యక్రమంలో అడ్వైసర్ మల్లేశం, జనరల్ సెక్రెటరీ వెంకటేశ్వరా రావు, కార్మిక సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## నూతన సీసీ రోడ్ల ను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని మిథిలా నగర్ లో 13 లక్షల రూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ %ు% నూతన సీసీ రోడ్ల సమస్య ఉందని నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి దృషిటికి రాగ పై అధికారులతో మాట్లాడి మరియు కాలనీ లోని పలు అభివృద్ధి పనులను మంజూరు చేయించిన సందర్భంగా..ఈరోజు మిథిలా నగర్ లో నూతన సీసీ రోడ్ల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, ఆలేటి శ్రీనివాస్ రావు, కుత్బుల్లాపూర్ సేవాదళ్ ఏ -వింగ్ అధ్యక్షులు పి విజయ్ రెడ్డి, మిథిలా నగర్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు సురేష్ కుమార్, ధనుంజయ్ రెడ్డి, యజ్ఞేశ్వరరావు, శివాజీ, జనార్దన్ రెడ్డి, బిఎస్ఎన్ కిరణ్ చక్రవర్తి, జె. ప్రవీణ్ కుమార్, పి విజయ్ రెడ్డి, డా. గంగాధర్ చారి, కె. భీమేశ్వరరావు, ఆర్ శ్రీధర్, విజయ్ వర్మ, సిహెచ్. లక్ష్మణ్, టి. సంపత్ రావు, ఎం రవి, మురళీధర్, ఠాగూర్ పాల్గొన్నారు.

# విద్యారంభాన్ని కష్టంగా కాకుండా ఇష్టంగా ప్రారంభించడంలో ప్లే స్కూల్ లు ఎంతగానో ఉపయోగపడుతాయి

### - బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్...



**(కుత్బుల్లాపూర్)** కుత్బుల్లాపూర్ 130 – సుభాష్ నగర్ భాగ్యలక్ష్మి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన "అలస్కా ప్లే స్కూల్" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పిల్లల విద్యా ప్రారంభంలో ఆడుతూ పాడుతూ విద్యను అభ్యసింపచేయడంలో ప్లే స్కూల్ లు ఎంతగానో ఉపయోగపడతాయన్నరూ ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ హేమలతా సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, భాగ్యలక్ష్మి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంటి మల్లేష్, యాదగిరి, నరేందర్ రెడ్డి, ఆనంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మా మంచి లెక్కల మాస్టారు గుడారి వెంకటరమణకు ఘన వీడ్కోలు...




**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు,జూన్ 7 :** లెక్కలు అంటే కొంత మంది విద్యార్థులకు మక్కువ. మిక్కిలి విద్యార్థులకు లెక్కలంటే భయం. లెక్కలలో మెలుకువలు అందరికీ అర్థమయ్యేలా చెబుతూ సాలూరు గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినులు ప్రభుత్వ పాఠశాల కేటగిరి లో అధిక మార్కులు సాధించిన విషయం తెలిసిందే. సాలూరు స్థానిక బాలికొన్నత పాఠశాల నుండి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం విజయనగరం జిల్లా గజపతినగరం బాలుర హై స్కూల్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గర్ల్స్ హై స్కూల్ సిబ్బంది,విద్యార్థులు లెక్కల మాస్టారు గుడారి వెంకటరమణ మాస్టారు కి ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

## కారంపూడిలో యం యన్ హాస్పిటల్ ప్రారంభం





**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** నిరుపేదలకు వైద్య సేవలు అందించటానికి యం యన్ హాస్పిటల్ ప్రారంభించడం జరిగిందని వైద్యులు కె. శంతన్ అన్నారు.

శుక్రవారం మండల కేంద్రమైన కారంపూడి లోని డాక్టర్ వసంతరావు హాస్పిటల్ పాత స్టేట్ బ్యాంకులో యం యన్ హాస్పిటల్ ఏర్పాటు చేసి గైనకాలజిస్ట్, లాప్రోస్కోపిక్ సర్జరీ లు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొని రావటం జరిగిందని, అధునాతన వైద్యం సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు అందించనున్నట్లు తెలిపారు. పల్నాడు ప్రాంత ప్రజలు వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా కారంపూడి లోనే వైద్యశాల ఏర్పాటు చేశామని డాక్టర్. కె. శంతన్ తెలిపారు. ప్రజలు ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. హాస్పిటల్ ప్రారంభ కార్యక్రమంలో డాక్టర్ వసంతరావు న్యాయవాదులు. చల్లా వెంకటేశ్వరరావు, భవనం నరసింహారెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ నాగేశ్వరరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### డొనాల్డ్ ట్రంప్ మరియు ఎలాన్ మస్క్ మధ్య ఇటీవలి గొడవలు ప్రధానంగా రాజకీయ మరియు వ్యాపార సంబంధిత విభేదాల వల్ల తలెత్తింది:

1. రాజకీయ విభేదాలు: ట్రంప్ పాలనలోని కొన్ని నీతులు మరియు నిర్ణయాలను మస్క్ తీవ్రంగా విమర్శించారు. మస్క్, ట్రంప్ నిర్వహణను నీచంగా విమర్శిస్తూ, ట్రంప్‌ను అధ్యక్ష పదవి నుండి తొలగించి, జేడీ వాన్స్‌ను అధ్యక్షుడిగా నియమించాలని సూచించారని %శ% పోస్టలలో పేర్కొనబడింది. ఈ వ్యాఖ్యలు ట్రంప్‌ను ఆగ్రహానికి గురిచేశాయి, మరియు ఆయన మస్క్‌ను "నీచమైన వ్యక్తి"గా విమర్శించారు.
2. వ్యాపార ప్రభావంలి: వీరి గొడవలు ఆర్థిక మార్కెట్‌పై కూడా ప్రభావం చూపాయి. ట్రంప్ మరియు మస్క్ మధ్య వివాదం తీవ్రమవడంతో టెస్లా షేర్లు 14% పడిపోయాయి, దీనివల్ల అమెరికన్ మార్కెట్‌లో సుమారు 150 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లినట్లు సమాచారం
3. వ్యక్తిగత విమర్శలులి: ట్రంప్, మస్క్ తన మద్దతు లేకుండా ఎన్నికల్లో గెలవలేదని, మస్క్ తన ప్రభావాన్ని అతిగా ఉపయోగిస్తున్నాడని ఆరోపించారు. అదే సమయంలో, మస్క్ ట్రంప్‌ను "రాజకీయంగా అసమర్థుడు" అని విమర్శించారు, ఇది వారి మధ్య వైరాన్ని మరింత పెంచింది.
4. మునుపటి సంబంధంలి: గతంలో మస్క్ ట్రంప్‌కు మద్దతు ఇచ్చారు, ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఆర్థిక సహాయం అందించారు. అయితే, ఇటీవలి నీతులు మరియు ట్రంప్ ప్రభుత్వంలో మస్క్ పాత్రపై వచ్చిన విమర్శలు వారి సంబంధాన్ని దెబ్బతీశాయి.

ట్రంప్ మరియు మస్క్ మధ్య గొడవలు రాజకీయ విభేదాలు, వ్యక్తిగత విమర్శలు, మరియు వ్యాపార ప్రభావాల కలయిక వల్ల తలెత్తాయి. ఈ వివాదం వారి మధ్య సంబంధాన్ని దెబ్బతీసింది మరియు ఆర్థిక మార్కెట్‌పై కూడా ప్రతికూల ప్రభావం చూపింది.

## మహిళ ఎస్సైతో దురుసుగా ప్రవర్తించినపడుగురు అరెస్ట్



**ఖమ్మం :** ఖమ్మం జిల్లా కల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో విధినిర్వహణలో ఉన్న ఎస్సై హరిత తో దురుసుగా ప్రవర్తించిన ఏడుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.

## ఆసుపత్రిలో చేరిన అధినేత్రి సోనియా గాంధీ

### ఆందోళనలో అభిమానులు



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ అస్వస్థకు గురి అయ్యారు. ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ సిమ్లాలో ని ఇందిరాగాంధీ మెడికల్ కాలేజీలో ఆమెకు చికిత్స అందిస్తున్నారు. మూడు రోజుల క్రితమే ఆమె ఆసుపత్రిలో చేరగా వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఆమె ఆరోగ్య పరిస్థితి పై ఇంకా ప్రకటన చేయలేదు. అనారోగ్యానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

న్యూస్-9
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా బక్రీద్ వేడుకలు



**హైదరాబాద్:** త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలను నిర్వహిస్తున్నారు. పండుగ సందర్భంగా హైదరాబాద్‌తోపాటు గ్రామాలు, పట్టణాల్లోని మసీదులు, ఈద్గాలకు తెల్లవారుజాము నుంచే క్యూకట్టారు.త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలను నిర్వహిస్తున్నారు. పండుగ సందర్భంగా హైదరాబాద్‌తోపాటు గ్రామాలు, పట్టణాల్లోని మసీదులు, ఈద్గాలకు తెల్లవారుజాము నుంచే క్యూకట్టారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటున్నారు. కొత్తబట్టలు ధరించి పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఈద్గా మైదానంలో జరిగిన ప్రార్థనలకు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరయ్యారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## శ్రీవారి సర్వదర్శనానికి 20 గంటల సమయం



**తిరుమల** ఓం నమో వేంకటేశాయ తిరుమల సమాచారం ఉచిత సర్వదర్శనానికి అన్ని కంపార్ట్‌మెంట్లు నిండి బయట శిలాతోరణం వరకు క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు ఉచిత సర్వదర్శనానికి సుమారు 20 గంటల సమయం..టైమ్ స్లాట్ (దర్శనానికి సుమారు 5 గంటల సమయం..300/- ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 4 గంటల సమయం నిన్న 07-06-2025 రోజున స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 72,174 మందినిన్న స్వామివారికి తలనీలాలు సమర్పించిన భక్తుల సంఖ్య. 35,192 మంది నిన్న స్వామివారి హుండి ఆదాయం 2.88 కోట్లు

## నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు.. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్




**రామగుండం, :** రహదారులపై వాహనాలు నిలిపి ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగిస్తే జరిమానాలు తప్పవని రామగుండం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ%ా% రామగుండం కమిషనరేట్ మొత్తం పారిశ్రామిక ప్రాంతంగా ఉందని, వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయన్నారు. పట్టణాల్లోని రోడ్లపై నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నిలపరాదన్నారు. రాజీవ్ రహదారిపై కూడా వాహనాలు నిలపవద్దని, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దేశంలో ప్రతి ఏడాది రోడ్డు ప్రమాదాల వల్ల 1.65 లక్షల మంది మృత్యువాత పడుతున్నారని, 5 లక్షలకు పైగా క్షతగాత్రులవుతున్నారన్నారు.రవాణా శాఖ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ కచ్చితంగా వాడాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదన్నారు. ప్రతినిత్యం వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నామని, వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ లు అనిల్ కుమార్, రాజేశ్వరరావు, సత్యనారాయణ లు పాల్గొన్నారు.

## రఘునాథపురం ఆలయ ధూపదీప నైవేధ్యానికి రూ.10 వేలు వితరణ



**రాజాపేట, జూన్ 07 :** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురంలో కోరిన కోరికలు తీర్చే అతి మహిమాన్వితమైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంను శనివారం ద్వాదశి పర్వదినాన్ని పునస్కరించుకుని గ్రామ వాస్తవ్యుడు గుజ్జా రామచంద్రం ధర్మపత్ని కవిత దంపతులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు శ్రీమాన్ సౌమిత్రి రఘునాథ చార్యులు వారికి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు స్వామి వారి శాశ్వత ధూపదీప నైవేద్యంకు రూ. 10,116/- ను ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామికి అందజేశారు.రామచంద్రం కవిత దంపతులను, ఆలయ వైస్ చైర్మన్, ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి అభినందించారు

## తల్లిదండ్రులు గుడికెళ్లి వచ్చేసరికి.. ఇంట్లో కుమారుడు సజీవదహనం

**జగద్గిరిగుట్ట, జూన్ 7 :** విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు అంటుకుని ఓ యువకుడు సజీవ దహనమయ్యాడు. ఈ సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రింగ్ బస్తీలో నివాసముండే ఉపేందర్ కుమారుడు సాయి (27) ప్రైవేటు ఉద్యోగం చేసేవాడు. అవివాహితుడైన సాయి తన తల్లిదండ్రులతో కలిసి ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం అతను ఇంట్లో ఉండగా తల్లిదండ్రులు గుడికి వెళ్లారు.అయితే ఇంట్లో షార్ట్ సర్క్యూట్ అయ్యి అగ్నిప్రమాదం సంభవించింది. ఈ సంఘటనలో సాయి పూర్తిగా మంటల్లో కాలిపోయి సజీవ దహనమయ్యాడు. గుడికి వెళ్లిన తల్లితండ్రులు ఇంటికి వచ్చి చూసేసరికి రూమ్ అంతా పొగలు ఉండటంతో.. వారు స్థానికుల సాయంతో లోపలికి వెళ్లి చూడగా అప్పటికే సాయి విగతజీవిగా కనిపించాడు.

# నిందలు.. దందాలు.. చందాలు.. ఇదే కాంగ్రెస్ పాలన: కేటీఆర్





**హైదరాబాద్:** గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు.. ఇదే కాంగ్రెస్ పాలన అని విమర్శించారు. నీళ్ల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాళ్లు అంటే.. దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు అంటున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ ఉద్యమానికి శీర్షిక నీళ్లు, నిధులు, నియామకాలు. అందుకే పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వం ఈ మూడు రంగాల్లో సంపూర్ణమైన న్యాయం చేసింది. నీళ్ల విషయంలో కృష్ణా, గోదావరిలో ప్రతినీటి బొట్టును ఒడిసిపట్టి చుక్క నీటిని వదలకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును కాలంతో పోటీపడి కట్టినా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 90 శాతం పూర్తిచేసినా, సీతారామ ప్రాజెక్టును కూడా 90 శాతం పూర్తిచేసి తెలంగాణ రైతాంగం ప్రయోజనం కోసం కేసీఆర్ సర్కారం నిరంతరం పనిచేసింది. కానీ నేడు నీళ్లు, నిధులు, నియామకాలు అనే శీర్షిక ఎక్కడో పోయింది. ఇవాళ రాష్ట్రంలో జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు. బీఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని ఇది. నిస్సిగ్గుగా రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ, బీజేపీ నీళ్ల విషయంలో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికి హరీశ్‌రావు వివరంగా సమాచారం అందిస్తారు.గుజరాత్‌లో మార్బీ అనే ప్రాంతంలో ఒక పెద్ద బ్రిడ్జి కూలి పోయి 140 మంది చనిపోయినా ఏ ఎన్‌డీఎస్‌ఏ పోదు, ఏజెన్సీ పోదు. ఆ 140 మంది చావులకు ఫలానావాడు బాధ్యుడని ఏ ఏజెన్సీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ మాట్లాడదు. బీహార్‌లో నాలుగు రోజులకి ఒక బ్రిడ్జి కూలిపోతున్నా అడిగే నాథుడు లేడు. అదే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోయి రూ.100 కోట్లు నష్టం జరిగితే ఎన్‌డీఎస్‌ఏ రాదు, ఎవడు రాడు. అలానే అవినీతి, కమీషన్ల కక్కుర్తితో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిపోయి 8 మంది చనిపోయినా.. ప్రమాదం జరిగి 100 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కేంద్రంలో ఉండే ఒక్క మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడరు. ఎవరూ బాధ్యత తీసుకునేవారు లేరు. అలాగే వట్టెం పంప్ హౌస్ మునిగిపోతే దాని గురించి మాట్లాడే వాళ్ళు లేరు, పెద్ద వాగు ప్రాజెక్ట్ రెండు సార్లు కొట్టుకు పోయినా అడిగేవాడు లేడు.కానీ కాళేశ్వరంలో 100 కాంపోనెంట్లు ఉంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాడు అంటే దాన్ని పట్టుకొని దుడ్డెనికట్టేయమని బీజేపీ వాళ్లు రెండు రోజుల్లో ఎన్‌డీఎస్ఏ రిపోర్టును వారి పార్టీ ఆఫీసులో తయారు చేశారు ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం చేశారు. దానికి తిరుగులేని విధంగా ఎల్ అండ్ టీ సంస్థ ఎన్‌డీఎస్ఏ నివేదికను తిరస్కరిస్తున్నామని స్పష్టం చెప్పింది. అది చెత్తబుట్టలో పడేయడానికి తప్ప ఎందుకు పనికిరాదని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని కట్టిన సంస్థ పనికిరానిదైతే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని అదే సంస్థతో ఎందుకు కట్టించావని రేవంత్ రెడ్డిని అడుగుతున్నా. కాంగ్రెస్ కార్యాలయాన్ని కూడా తెలంగాణ నుంచి పోయిన మూటలతో కట్టారని అందరికీ తెలుసు. వాస్తవాలు తెలియజెప్పడానికి, కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై నీళ్లిచ్చిన కేసీఆర్ మీద, నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్ ప్రభుత్వంపైన అభాండాలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. కమిషన్ పేరుతో నాటకాలు ఆడుతున్న విషయంలో వాస్తవాలను బట్టబయలు చేయడానికే హరీశ్ రావును తానే కోరాను. ఈ పరంపరలో ఇది మొదటి మీటింగ్. డాలస్, లండన్‌లో చాలామంది ఎన్ఆర్ఐలు తమకు కూడా వివరాలు చెప్పాలని, మేము కూడా సోషల్ మీడియాలో చెప్తామన్నారు. ఈ విషయంలో ఒకడేమో బట్టకాల్చి మీదేస్తుంటే.. మరొకడేమో తానా అంటే తందానా అంటున్నడు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు కలిసి తెలంగాణ బొండిగ పిసికే ప్రయత్నం చేస్తున్నరు. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన పనిని కావాలని అపవాదులు వచ్చేవిధంగా అనుమానాలు కలిగేలా ప్రచారం చేస్తున్నరు, వాస్తవాలు చెప్పాలని కోరారు. జిల్లాల్లో కూడా ఇలాంటి మీటింగ్‌లు ఏర్పాటు చేస్తాం. ఇది మొదటి ప్రయత్నం కాదు. ఇప్పటికే మేడిగడ్డం పోయాం. దానిని వెంటనే రిపేర్ చేయాలని, నీళ్లిచ్చే అవకాశం ఉన్నా ఇవ్వడం లేదని ఎన్‌డీఎస్‌ఏ యాక్ట్ కూడా చూపెట్టాం. ఓసరే రిపేర్ చేయాలని అందులో ఉంది. ప్రభుత్వం దానిని ఇప్పటికీ పట్టించుకోవడం లేదు. రైతుల పొలాలను ఎండబెడుతున్నది. ఈ విషయంలో ప్రభుత్వం తన వైఖరిని చెప్పాలి. గోదావరి జలాల విషయంలో ఏపీ అనుమతులేకుండా కడుతున్న ప్రాజెక్టు మీద ముఖ్యమంత్రి మాట్లాడడు, బీజేపీ కేంద్ర మంత్రులు మాట్లాడరు, కాంగ్రెస్ బీజేపీ వాళ్లు నోరు తెరవరు. అందుకే గోదావరి, కృష్ణా విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఏ కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష.' అని కేటీఆర్ అన్నారు.

## మొండికేసిన విమానం పైలెట్.. డిప్యూటీ సీఎం షిండే ప్రయాణం ఆలస్యం



**ముంబై:** మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏకనాథ్ షిండేవిమానం ప్రయాణం ఆలస్యమైంది. జల్గావ్ నుంచి ముంబైకి వెళ్లాల్సిన వ్యక్తిగత విమానం ఆలస్యంగా టేకాఫ్ తీసుకున్నది. విమానాన్ని తోలేందుకు పైలెట్ నిరాకరించడంతో ఆయన కొన్ని గంటలు ఆలస్యంగా వెళ్లారు. డ్యూటీ అవర్స్ ముగిసినందు వల్ల తాను విమానాన్ని నడపబోనని పైలెట్ చెప్పాడు. దీంతో ఖంగుతున్న డిప్యూటీ సీఎం ఆ పైలెట్‌ను ఒప్పించేందుకు తెగ తంటాలు పడ్డారు. ముక్తయినగర్‌లో జరిగిన ఓ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా పాల్కీ యాత్ర నిర్వహించారు. దాంట్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత తిరుగు ప్రయాణం అయ్యేందుకు విమానం వద్దకు వచ్చారు వాస్తవానికి జల్గావ్‌కు సాయంత్రం 3.45 నిమిషాలకు షిండే రావాలి. కానీ రెండున్నర గంటలు ఆలస్యంగా వచ్చారు. ఆ తర్వాత కొందరు మంత్రులతో కలిసి ఆయన పాల్కీ యాత్ర ప్రదేశానికి వెళ్లారు. సంత్ ముక్తాయి ఆలయంలో జరిగిన యాత్రలో పాల్గొన్న తర్వాత రాత్రి 9.15 నిమిషాలకు మళ్లీ విమానం వద్దకు వచ్చారు. అయితే ఆ సమయంలో పైలెట్ విమానాన్ని నడిపేందుకు నిరాకరించాడు. తన పని గంటలు ముగిసినట్లు అతను చెప్పాడు. డ్యూటీ అవర్స్ అయిపోయాయని, మళ్లీ పర్మిషన్ తీసుకోవాలంటే సమయం పడుతుందన్నాడు. ఆరోగ్యం సరిగా లేని కారణంగా, విమానాన్ని నడపలేనని ఆ పైలెట్ చెప్పినట్లు కూడా తెలుస్తోంది.విమాన పైలెట్‌తో మంత్రులు సుమారు 45 నిమిషాల పాటు చర్చించారు. చివరకు అతన్ని ఒప్పించారు. విమాన క్లియరెన్స్ కోసం సంబంధిత శాఖలతోనూ మాట్లాడారు. ఆ తర్వాత ముంబైకి విమానం ఎగిరింది. అయితే రిటర్న్ ఫ్లయిట్‌లో.. మంత్రి షిండేతో పాటు ఆయన బృందం ఓ మహిళను రెస్క్యూ చేశారు. ముంబైలో అత్యవసరంగా కిడ్నీ చికిత్సకు వెళ్లాల్సిన మహిళను తమతో తీసుకెళ్లారు. శీతల్ పాటిల్ అనే మహిళ మరో విమానంలో వెళ్లాల్సి ఉంది. కానీ అది మిస్ కావడంతో.. షిండే విమానంలో ఆమె వెళ్లింది. పేషెంట్ రాక సందర్భంగా ముంబై ఎయిర్‌పోర్టులో అంబులెన్సు సర్వీస్‌లను అందుబాటులో ఉంచారు.

# సింధూ జలాల ఒప్పందం పునరుద్ధరించండి.. భారత్‌కు నాలుగు లేఖలు రాసిన పాకిస్థాన్



**న్యూఢిల్లీ:** పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందాన్నిభారత్ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఆ ఒప్పందంపై పునరాలోచన చేయాలని పాకిస్థాన్ కోరుతోంది. ఇప్పటికే ఇండియాకు నాలుగు లేఖలు కూడా రాసినట్లు తెలుస్తోంది. సింధూ నదికి చెందిన నీళ్లు ఇండియా అడ్డుకున్న నేపథ్యంలో.. పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం మొదలైనట్లు కొన్ని వర్గాల ద్వారా తెలుస్తోంది. ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేస్తూ సింధూర్ ఆపరేషన్ చేపట్టిన తర్వాత కూడా ఇండస్ వాటర్ ట్రీటీపై పాకిస్థాన్ లేఖ రాసినట్లు చెబుతున్నారు.ఉగ్రవాదం, వాణిజ్యం ఒకే విధానంగా ఉండడం కుదరదని ఇండియా తేల్చింది. రక్తం, నీళ్లు కూడా ఒకే చోట ప్రవహించదన్నారు. సింధూ జలాల ఒప్పందాన్ని పరస్పర విశ్వాసం, స్నేహం ఆధారంగా రూపొందించారు. కానీ సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడుతున్న పాకిస్థాన్ చర్యలను భారత్ ఖండిస్తోంది. పాకిస్థాన్ నీటి వనరుల శాఖ కార్యదర్శి సయ్యిద్ అలీ ముర్తాజా ఆ లేఖలను .. కేంద్ర జలశక్తి మంత్రిత్వ కార్యాలయానికి పంపినట్లు స్పష్టం అవుతున్నది. ఆ లేఖను మళ్లీ విదేశాంగ కార్యాలయానికి పంపారు.నీటి సంక్షోభాన్ని పరిష్కరించకుంటే ఆకలితో చస్తామని, సింధూ పరివాహక ప్రాంతం తమకు జీవాధారం అని, మూడో వంతు నీళ్లు తమకు దేశం బయటి నుంచి వస్తోందని, సింధూ బేసిన్‌పై 10లో 9 మంది ఆధారపడుతారని, 90 శాతం పంటలు ఆ జలాలపైనే ఆధారపడుతాయని, పవర్ ప్రాజెక్టులు, డ్యామ్‌లు అన్నీ సింధూ నదిపైనే కట్టారని, మాపై వాటర్ బాంబు పడినట్లు ఉందని, దాన్ని త్వరగా డిఫ్యూజ్ చేయాలని ఇటీవల పాకిస్థాన్ సేనేటర్ సయ్యిద్ అలీ జాఫర్ తెలిపారు. సింధూ, జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లజ్ నదులకు చెందిన నీటిని వాడుకునేందుకు 1960లో ఇండస్ వాటర్ ట్రీటీని ఏర్పర్చుకున్నారు.

# మహిళా ఎస్‌ఐపై చేయి చేసుకున్న కాంగ్రెస్ నేత



**ఖమ్మం:** ఖమ్మం జిల్లా కల్లూరులో కాంగ్రెస్ నేతలు రెచ్చిపోయారు. విధి నిర్వహణలో ఉన్న మహిళా ఎస్‌ఐపై దాడి చేశారు. ఆమె ఛాతీపై చేయి వేసి పక్కకు తోసేశారు. శుక్రవారం రాత్రి తల్లాడకు చెందిన కాంగ్రెస్ నేత రాయల రాము కల్లూరు ఎన్ఎస్పీలోని ఓ హోటల్‌కు వచ్చాడు. మద్యం మత్తులో ఉన్న రాము.. పరోటా విషయంలో హోటల్ సిబ్బందితో వాగ్వాదం పెట్టుకున్నాడు. గొడవ ముదరడంతో రాము తన అనుచరులకు సమాచారం ఇచ్చాడు. తల్లాడ నుంచి కల్లూరుకు భారీగా చేరుకుని హల్‌చల్ చేశారు.దీంతో హోటల్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న కల్లూరు ఎస్‌ఐ హరిత.. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. కానీ వారు వినకపోవడంతోపాటు మరింత రెచ్చిపోయారు. కాంగ్రెస్ నేత రాయలు రాము సహా అతని అనుచరులు పోలీసులను దూషిస్తూ మహిళా ఎస్‌ఐతో వాగ్వాదానికి దిగారు. పరుష పదజాలంతో ఆమెను దూషించారు. దీంతో ఎస్‌ఐ హరిత.. రాముపై చేయి చేసుకున్నారు. నన్నే కొడతావా అంటూ మహిళ అనికూడా చూడకుండా ఆమె ఛాతీపై చేసివేసి తోసేశాడు. అప్రమత్తమైన పోలీసులు రాముతోపాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. మొత్తం ఆరుగురిపై కేసు నమోదుచేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. అధికారం మదంతో రెచ్చిపోయిన కాంగ్రెస్ నాయకులు మహిళా ఎస్‌ఐపై దాడిచేయడం పట్ల నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఫుడ్ డెలివరీ ఏజెంట్ ముసుగులో.. అక్రమంగా పిస్టల్స్ సరఫరా

**లక్నో:** ఫుడ్ డెలివరీ ఏజెంట్ ముసుగులో ఒక వ్యక్తి ఆయుధాలను అక్రమంగా సరఫరా చేస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు బైక్‌పై వెళ్తున్న అతడ్ని అడ్డుకున్నారు. ఫుడ్ డెలివరీ బ్యాగ్‌ను తనిఖీ చేసి షాక్ అయ్యారు. అందులో ఉన్న పిస్టల్స్, కార్ట్రిడ్జ్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ముజాఫర్‌నగర్‌లో ఈ సంఘటన జరిగింది. ఒక యువకుడు ఆయుధాలను అక్రమంగా సరఫరా చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో జమాల్పూర్ కాలువ కల్వర్ట్ సమీపంలో వాహనాలను తనిఖీ చేశారు.కాగా, ఫుడ్ డెలివరీ బాయ్ గెటప్‌లో ఉన్న 22 ఏళ్ల సుధాన్షు బైక్‌పై అక్కడి నుంచి వేగంగా వెళ్లేందుకు ప్రయత్నించాడు. పోలీసులు అతడ్ని అడ్డుకుని అరెస్ట్ చేశారు.ఢిల్లీ, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో అక్రమంగా ఆయుధాలు సరఫరా చేస్తున్నాడని చెప్పారు.కాగా, సుధాన్షు ఆయుధాలను ఎవరి నుంచి కొనుగోలు చేస్తున్నాడు, ఎవరికి సరఫరా చేస్తున్నాడు అన్న దానిపై దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. అలాగే సుధాన్షు ఇచ్చిన సమాచారం ఆధారంగా అతడి మాదిరిగా ఆయుధాలను అక్రమంగా సరఫరా చేస్తున్న మరికొందరిని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించారు.

## ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎలాన్ మస్క్.. ప్రపంచ కుబేరుడి కొత్త పార్టీ పేరు ఇదేనా



**అమెరికా** అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , స్పేస్ ఎక్స్ అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌మధ్య వివాదం రోజురోజుకూ ముదురుతున్నది. నిన్నమొన్నటి వరకు చెట్టాపట్టాలేసుకుని తిరిగిన ఈ ఇద్దరూ ఇప్పుడు ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు సొంత డబ్బును నీళ్లలా ఖర్చు చేసిన మస్క్ ఇప్పుడు అదే ట్రంప్ వైఖరిని తప్పుబడుతున్నారు. ఇటీవలే డోజ్ శాఖ నుంచి వైదొలిగిన మస్క్. బహిరంగంగానే ట్రంప్‌పై సంచలన ఆరోపణలు చేస్తున్నారు. ప్రస్తుతం వీరి మధ్య విభేదాలు కొత్త చర్చకు దారి తీశాయి.ట్రంప్‌తో విభేదాల వేళ ఎలాన్ మస్క్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు గురించి మస్క్ ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. మధ్య వయస్కుల్లో 80 శాతం అమెరికన్లకు ప్రాతినిధ్యం వహించేలా కొత్త పార్టీ స్థాపించడానికి ఇది తగిన సమయమేనా..? అంటూ తనకున్న 20 కోట్ల మందికి పైగా ఫాలోవర్లను ప్రశ్నించారు. దీని కోసం పోల్ పెట్టారు. ఆసక్తికరంగా 80శాతం మంది దీనికి అనుకూలంగా ఓటు వేశారు.

## 24 గంటల్లో 391 కొత్త కేసులు.. నాలుగు మరణాలు




**ఢిల్లీ** దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గత 24 గంటల్లో 391 కొత్త కేసులు నమోదయ్యాయి. దీంతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 5,755కు పెరిగింది. అదే సమయంలో నిన్న ఒక్కరోజే నాలుగు మరణాలు కూడా నమోదయ్యాయి.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం.. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి శనివారం ఉదయం 8 గంటల వరకూ 391 మందికి పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం దేశంలో 5755 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఇక ఇప్పటి వరకూ 5,484 మంది డిశ్చార్జ్ అయ్యారు. అత్యధికంగా కేరళలో 1806 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఆ తర్వాత గుజరాత్‌లో 717, ఢిల్లీలో 665, పశ్చిమ బెంగాల్‌లో 622, మహారాష్ట్రలో 577, కర్ణాటకలో 444 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి.ఇక తెలుగు రాష్ట్రాలైన ఏపీలో నిన్న ఒక్కరోజే 10 కేసులు వెలుగు చూడగా.. తెలంగాణలో నాలుగు కేసులు బయటపడ్డాయి. ప్రస్తుతం ఏపీలో 72, తెలంగాణలో 9 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఇక నిన్న మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడులో ఒక్కొక్కరు చొప్పున మొత్తం నలుగురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ ఏడాది ఇప్పటి వరకూ కొవిడ్‌తో మరణించిన వారి సంఖ్య 59కి పెరిగింది.

## విందుకు వెళ్లివస్తూ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన కారు.. ఇద్దరు ఐటీ ఉద్యోగులు దుర్మరణం




**మేడ్చల్:** మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ ( సమీపంలోని ఏదులాబాద్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. శు క్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఎదులాబాద్ వద్ద అదుపుతప్పిన కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారుబాధితులు మాదాపూర్‌లోని ఓ ఐటీ కంపెనీలో ఉద్యోగులుగా పనిచేస్తున్నారని, మాధారంలోని విందుకు వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతులను కుంట్లూరుకు చెందిన భార్గవ్, సైనిక్‌పురికి చెందిన వర్షిత్‌గా గుర్తించామన్నారు. ప్రమాదంలో ప్రవీణ్ యాదవ్, దినేశ్ గాయపడ్డారని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు ఈ రూట్‌లో వాహనాల దారి మళ్లింపు




**హైదరాబాద్:** బక్రీద్ సందర్భంగా హైదరాబాద్‌లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ముస్లి సోదరుల ప్రత్యేక ప్రార్థనల నేపథ్యంలో శనివారం ఉదయం 11.30 గంటల వరకు మీరాలం ట్యాంక్ ఈద్గా దగ్గర ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. పురానాపూల్, కామటిపుర, కిషన్‌బాగ్ నుంచి మీరాలం ఈద్గా వైపు వచ్చే ప్రార్థన చేసుకోవడానికి వచ్చే వాహదారులను బహదూర్‌పుర క్రాస్ రోడ్స్ మీదుగా అనుమతించిన జనరల్ వాహనదారులను మన్మోహన్‌సింగ్ ఫ్లై ఓవర్ వైపు మళ్లిస్తామని తెలిపారు.శివరాంపల్లి, దానమ్మ గుడిసెల మీదుగా ప్రార్థనల కోసం వచ్చే వారిని దానమ్మహట్స్ క్రాస్‌రోడ్స్ మీదుగా శాస్త్రిపురం, ఎన్‌ఎస్‌కుంట వైపు మళ్లిస్తారు. కాలాపత్తర్ నుంచి ఈద్గావైపుకు వచ్చే వారిని కాలాపత్తర్ ఎల్ అండ్ ఓ పీఎస్ మీదుగా పంపుతారని, మోచి కాలనీ, బహదూర్‌పుర, శంషీర్‌గంజ్, నవాబ్‌సాహెబ్ కుంట మీదుగా మళ్లిస్తారని చెప్పారు. పురానాపూల్ నుంచి బహదూర్‌పుర వైపు వెళ్లే వాహనాలను జియాగూడ, సిటీకాలేజ్ మీదుగా మళ్లిస్తామని, శంషాబాద్, రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి నుంచి బహదూర్‌పుర వైపు వచ్చే హెవీ వాహనాలను మన్మోహన్‌సింగ్ ఫ్లైఓవర్ మీదుగా మళ్లిస్తారు.

## ఆడపిల్ల వివాహానికి సరుకుల సహాయం అందించిన మాజీ సర్పంచ్

**కులకచర్ల, జూన్ 7 :** వికారాబాద్ జిల్లాలో ఆడపిల్ల వివాహానికి పటేల్‌చెరువు తండా గ్రామ మాజీ సర్పంచ్ శాంతి తులసీరామ్ చేయూతనిచ్చారు. తనవంతుగా ఆడపిల్ల తల్లిదండ్రులకు సరుకులను అందజేశారు.కులకచర్ల మండల పరిధిలోని పటేల్‌చెరువు తండా గ్రామ ఇటీవల వివాహం నిశ్చయమైంది. ఈ నేపథ్యంలో వారి కుటుంబానికి క్వింటాల్ సన్న బియ్యం, 15 కిలోల నూనెను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శాంతి తులసీరామ్ మాట్లాడుతూ.. తమ గ్రామ పంచాయతీ పరిధిలో ఆడబిడ్డ వివాహం జరిగితే తనవంతుగా సరుకులు అందజేస్తున్నానని తెలిపారు.

# త్వరలో రూ.500 నోట్ల రద్దు..? ప్రభుత్వం ఏం చెప్పిందంటే..?



**ఢిల్లీ** కేంద్ర ప్రభుత్వం ఇటీవలే రూ.2 వేల నోట్లను రద్దు చేసిన విషయం తెలిసిందే. రూ.2వేల నోట్లను చెలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు 19 మే 2023న ఆర్‌బీఐ ప్రకటించింది. అయితే, త్వరలో దేశంలో రూ.500 నోట్లను 500 కూడా ప్రభుత్వం రద్దు చేయనుందంటూ ఓ వార్త తెగ వైరల్ అవుతోంది. 2026 మార్చి నాటికి రూ.500 నోట్లను ఆర్‌బీఐ చెలామణి నుంచి ఉపసంహరించుకుంటుందంటూ విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.'కాపిటల్ టీవీ' అనే యూట్యూబ్ ఛానల్ దీనిపై వీడియో సైతం రిలీజ్ చేసింది. 2026 మార్చి నాటికి రూ.500 నోట్లు చాలామణీలో లేకుండా పోతాయని పేర్కొంది. 12 నిమిషాల నిడివిగల ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. ఈ ప్రచారంపై ప్రభుత్వానికి చెందిన పీఐబీ ఫ్యాక్ట్ చెక్ తాజాగా స్పందించింది. 'ప్రభుత్వం 500 రూపాయల నోట్లను ఉపసంహరించుకోవటం లేదు. అవి చలామణీలోనే ఉంటాయి. ఈ నోట్లు దేశవ్యాప్తంగా చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతాయి. వాటి జారీ, స్వీకరణ యథావిధిగా కొనసాగుతుంది' అని ది ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో స్పష్టం చేసింది. ఇలాంటి తప్పుడు వార్తలను నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించింది.

# ఓపెన్ స్కూల్ పరీక్షల ఫలితాలు విడుదల.. పదిలో 57, ఇంటర్‌లో 59 శాతం పాస్




**హైదరాబాద్, జూన్ 7** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ వార్షిక పరీక్షల ఫలితాలు (%ాజూవఅ ాఎష్ట్రశీశ్రీ =వంబశ్రీం%) విడుదలయ్యాయి. శనివారం ఈ ఫలితాలను అధికారులు వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఈ సారి పదో తరగతిలో 57.60, ఇంటర్మీడియట్‌లో 59.77శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఏప్రిల్ 20 నుంచి మే 28 వరకు ఈ పరీక్షలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు హాజరైన వారి ఫలితాలను అధికారులు వెబ్‌సైట్‌లో పొందుపరిచారు .సత్తాచాటిన మహిళలు..పదో తరగతిలో 28,547 మంది పరీక్షలు రాయగా, 16,443 (57.80) శాతం ఉత్తీర్ణతసాధించారు. ఇంటర్మీడియట్ కోర్సుల్లో 41.051 మంది పరీక్షలు రాస్తే, 24,538 (59.77శాతం) పాసయ్యారు. 25రోజుల్లో మెమోలను పంపిస్తామని ఓపెన్ స్కూల్ సొసైటీ డైరెక్టర్ పీవీ శ్రీహరి తెలిపారు. మార్కుల రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం ఈ నెల 12 నుంచి 18 వరకు ఫీజు చెల్లించవచ్చన్నారు. ఇక రెండింటి ఫలితాల్లోను మహిళలే సత్తాచాటారు. మహిళలు పదో తరగతిలో 63.97శాతం, ఇంటర్మీడియట్లో 63.41 శాతం పాస్ అయ్యారు. ఇక పురుషులు పదో తరగతిలో 53.24శాతం, ఇంటర్లో 57.49శాతం చొప్పున ఉత్తీర్ణులయ్యారు.

# బీజాపూర్ నేషనల్‌పార్కులో ఎదురుకాల్పులు.. ఇద్దరు మావోయిస్టులు మృతి



**జాపూర్:** వరుసగా అగ్రనేతలను కోల్పోతున్న మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా మావోయిస్టు అగ్రనేతలే లక్ష్యంగా ముందుకు సాగుతున్న భద్రతా బలగాలు కనిపించినవారిని కనిపించినట్లు చంపేస్తున్నాయి. పార్టీ సీనియర్ నేత నాయుడు సుధాకర్ మరణించిన 24 గంటల వ్యవధిలోనే మరో కీలక నేత మైలారపు ఆడెళ్లు అలియాస్ భాస్కర్ శుక్రవారం చనిపోయిన విషయం తెలిసిందే. తాజాగా ఛతీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా నేషనల్ పార్కు అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో మరో ఇద్దరు మావోయిస్టు అగ్ర కమాండర్లు మృతిచెందారు. ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు.భద్రతాబలగాలు బీజాపూర్ నేషనల్‌పార్కులు గత మూడు రోజులుగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య జరుగుతున్న ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలక నేతలు మరణించారు. గురు, శు క్రవారాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సుధాకర్, భాస్కర్ మరణించారు. భాస్కర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షలు, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ.25 లక్షల రివార్డు ప్రకటించగా, సుధాకర్‌పై రూ.40 లక్ష రివార్డు ఉన్నది.

# విషమంగానే ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోగ్యం వెంటిలేటర్‌పై కొనసాగుతున్న చికిత్స



**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోగ్యం విషమంగానే ఉంది. అపస్మారక స్థితిలో ఉన్న ఆయనకు వైద్యులు వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. గురువారం ఆయన ఇంట్లో అకస్మాత్తుగా గుండెపోటుకు గురికావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానకు తరలించిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి హాస్పిటల్‌లోనే చికిత్స అందిస్తున్నారు. కార్డియాక్ అరెస్టు కావడం.. సీపీఆర్‌తో తిరిగి గుండె కొట్టుకోవడంతోపాటు నాడి సాధారణ స్థితికి వచ్చినా.. ఇంకా అపస్మారక స్థితి నుంచి ఆయన బయటపడలేదు. కొంత సమయం గడిస్తే తప్ప ఏమీ చెప్పలేమని వైద్యులు తెలిపారు. నిపుణులైన వైద్యబృందం 24 గంటలూ పర్యవేక్షిస్తున్నదని చెప్పారు.గోపీనాథ్‌కు కేటీఆర్ కుటుంబం అండ ఛాతినొప్పితో స్పృహ కోల్పోయి ఏఐజీ దవాఖానలో చికిత్స పొందుతున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబానికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుటుంబం అండగా నిలుస్తున్నది. మాగంటి అస్వస్థత విషయం తెలిసిన వెంటనే కేటీఆర్ సతీమణి శైలిమ హుటాహుటిన గురువారం సాయంత్రమే దవాఖానకు చేరుకున్నారు. గోపీనాథ్ కుటుంబాన్ని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వారి కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటూ భరోసానిస్తున్నారు. గోపీనాథ్ ఆరోగ్యపరిస్థితి గురించి ఎప్పటికప్పుడు అమెరికాలో ఉన్న కేటీఆర్‌కు ఫోన్‌ద్వారా తెలియజేస్తున్నారు.

# మన్యంలో 100 కేజీల గంజాయి పట్టివేత

### ఇద్దరు నిందితులు అరెస్ట్ మారుతి కారు సీజ్



**చింతూరు, (ఏఎస్ఆర్ జిల్లా), జూన్ 7,** చింతూరు మన్యంలో మోతుగూడెం పోలీసులు 100కేజీల గంజాయిని శుక్రవారం సాయంత్రం పట్టుకున్నారు. ఈ గంజాయికి సంబంధించిన వివరాలను చింతూరు సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో చింతూరు అదనపు ఎస్పీ పంకజ్ కుమార్ శనివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అల్లూరి జిల్లాలో గంజాయి నిర్మూలనలో భాగంగా జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ ఆదేశాల మేరకు చింతూరు సర్కిల్‌లోని మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు చేపట్టామన్నారు. ఈ వాహన తనిఖీలు నిర్వహిస్తుండుగా డొంకరాయి వైపు నుండి చింతూరు వైపు వస్తున్న టీఎస్08ఈహెచ్0756 మారుతి స్విఫ్ట్ కారును ఆపి తనిఖీ చేయగా, అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించామన్నారు ఈ గంజాయిని ఒరిస్సా రాష్ట్రం మల్కనగిరి జిల్లా చింతూరు మండలం తూలుగొండ గ్రామానికి చెందిన కరణం రామాంజనేయులు, ఆదే గ్రామానికి చెందిన అరెల్ల బోజ్జిలు ఇరువురు కలసి కారులో తరలిస్తుండుగా పట్టుకున్నామన్నారు. ఈ కారులో మొత్తం 100కేజీల గంజాయి ఉందని ఆ గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ.5లక్షల వరకు ఉంటుందని బయట మార్కెట్లో ఇంకా ఎక్కువ ఉంటుందన్నారు. గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు గంజాయి అమ్మిన ఒడిస్సా రాష్ట్రం మల్కనగిరికి చెందిన చెందిన కొవాసి తాతరావు, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాకి చెందిన షేక్ సుబ్బానీలపై కేసు నమోదు చేశామన్నారు. పోలీసులకు దొరికిన ఇద్దరు నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు.నిందితుల నేర చరిత్ర..గంజాయి తరలిస్తూ పట్టుబడ్డ నిందితులపై గతంలో కేసులు ఉన్నాయని చింతూరు అదనపు ఎస్పీ పేర్కొన్నారు. కొవాసి తాతరావుపై డొంకరాయి, చింతూరు పోలీస్ స్టేషన్లలో రెండు కేసులు ఉన్నాయని, కరణం రామాంజనేయులుపై చింతూరు పోలీస్ స్టేషన్లో ఒక గంజాయి కేసు, షేక్ సుబ్బానీపై చింతూరు పోలీస్ స్టేషన్ లో ఒక గంజాయి కేసు ఉందన్నారు. ఈ నలుగురు గంజాయి అక్రమ రవాణాకు గ్యాంగ్‌గా పనిచేస్తున్నారన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు ఇద్దరు ఐటి ఉద్యోగులు దుర్మరణం




**మేడ్చల్ జిల్లా** ఘట్‌కేసర్ సమీపంలోని ఏదులాబాద్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఎదులాబాద్ వద్ద అదుపుతప్పిన కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. బాధితులు మాదాపూర్‌లోని ఓ ఐటీ కంపెనీలో ఉద్యోగులుగా పనిచేస్తున్నారని, మాధారంలోని విందుకు వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతులను కుంట్లూరుకు చెందిన భార్గవ్, సైనిక్‌పురికి చెందిన వర్షిత్‌గా గుర్తించామన్నారు. ప్రమాదంలో ప్రవీణ్ యాదవ్, దినేశ్ గాయపడ్డారని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు

# ఓఆర్ఆర్ లోపల కొత్త ఆటో రిక్షాలకు అనుమతులు.. జీవో జారీ



**హైదరాబాద్** ఓఆర్ఆర్ లోపల కొత్తగా ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ ఆటో రిక్షాలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఓఆర్ఆర్ లోపల కొత్త ఆటో రిక్షాలకు పరిమిట్లు ఇవ్వడంలో పరిమితి ఉంది. అయితే ఆ పరిమితిని సడలిస్తూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.263ని విడుదల చేసింది. హైదరాబాద్ నగరంలో జనాభా పెరుగుదల కారణంగా ఆటో రిక్షాల పర్మిట్లకు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో నగరంలో వాయు, శబ్ద కాలుష్యాన్ని నియంత్రిస్తూనే ప్రజా రవాణా మెరుగుపరచడానికి ఎలక్ట్రిక్/%ప్రా+/జచీ+% ఆటో రిక్షాలను అనుమతించడం అవసరమని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో ఓఆర్ఆర్ లోపల కొత్తగా 20 వేల ఎలక్ట్రిక్ ఆటో రిక్షాలకు, 10 వేల ఎల్పీజీ, 10 వేల సీఎన్జీ ఆటో రిక్షాలకు అనుమతినిచ్చింది. పెట్రోలు, డీజిల్ వాహనాలకు సంబంధించిన ఆటోలకు రేటిరోఫిట్‌మెంట్ చేసి వాటి ఇంజిన్‌ను ఎలక్ట్రిక్, లాగా మార్చుకోవడానికి మరో 25 వేల వాహనాలకు అనుమతినిస్తూ జీవో జారీ చేసింది.

# ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు : హెచ్‌ఎం సాంబయ్య



**వెల్దుర్తి, జూన్ 07** ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత చదువులు చదివిన అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని, దీంతో నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని వెల్దుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సాంబయ్య అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా రెండవ రోజైన శనివారం వెల్దుర్తి పట్టణంలోని బోదులగూడెం గ్రామంలో ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికి వెళ్లారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులు, బడీడు పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. అలాగే బడీడు పిల్లలను పాఠశాలలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సాంబయ్య తల్లిదండ్రులతో మాట్లాడుతూ.. పాఠశాలల్లో అన్ని అర్హత కలిగిన పోటీ పరీక్షలలో ఎంపికైన ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తారని.. తద్వారా పిల్లలకు మంచి బోధన అందుతుందన్నారు. అలాగే పాఠశాలలో క్రీడలతోపాటు మధ్యాహ్నం మంచి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయన్నారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు లక్షలు వెచ్చించి ప్రైవేటు పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి ఆర్థిక ఇబ్బందులకు గురికావొద్దని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మంచి విద్యాబోధనను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించాలని మర్రిచెట్టుతండా రైతుల వినతి

**దేవరకొండ :** తమభూసమస్యలు పరిష్కరించాలని కోరుతూ దేవరకొండ మండలం మర్రిచెట్టు తండా గ్రామ రైతులు శనివారం తాసీల్దార్ మధుసూదన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నేడు మండలంలోని కొండభీమనపల్లి గ్రామ రైతు వేదికలో అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మర్రిచెట్టుతండా రైతులు తాసీల్దార్‌కు తమ సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో రైతులు పట్టా కలిగి ఉన్న పలు సర్వే నంబర్లు ఆన్‌లైన్‌లో కనిపించడం లేదన్నారు.

# అమానుషం.. ఐసీయూలోని రోగికి మత్తుమందు ఇచ్చి అత్యాచారం

**రాజస్థాన్**లో అమానుష ఘటన వెలుగు చూసింది. ఈఎస్ఐసీ మెడికల్ కాలేజీ లోని ఐసీయూ వార్డు లో చికిత్స పొందుతున్న 32 ఏళ్ల మహిళపై నర్సింగ్ సిబ్బంది అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈనెల 4వతేదీన రాత్రి జరిగిన ఈ ఘటన తాజాగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు నమోదు చేసి ఎఫ్ఐఆర్ వివరాల ప్రకారం.. 32 ఏళ్ల మహిళ ఐసీయూ వార్డులో చికిత్స పొందుతోంది. ఆమె కుటుంబ సభ్యులు వార్డు బయట వేచి ఉన్నారు. ఆ సమయంలో అక్కడి నర్సింగ్ స్టాఫ్ ఒకరు మహిళపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆమె పడుకున్న మంచం చుట్టూ కర్టెన్స్ వేసి.. ఆమెకు మత్తు మందు ఇచ్చాడు. అనంతరం ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలు స్పృహలోకి వచ్చాక ఈ దారుణాన్ని కుటుంబ సభ్యులకు వివరించింది. దీంతో వారు ఆసుపత్రి సిబ్బందిని ప్రశ్నించగా.. ఆ ఆరోపణలు వారు ఖండించారు. దీంతో బాధిత కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను పరామర్శించిన కేటీఆర్



**హైదరాబాద్:** తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స పొందుతున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%ఖు=%) పరామర్శించారు. శనివారం ఉదయం అమెరికా పర్యటనను ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న కేటీఆర్.. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, పార్టీ నాయకులతో కలిసి గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానకు వెళ్లారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌న్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గోపీనాథ్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. త్వరలోనే మాగంటి గోపీనాథ్ కోలుకోవాలని కేటీఆర్ ఆకాంక్షించారు. కాగా, గత గురువారం మాగంటి గోపీనాథ్ గుండెపోటుకు గురికావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానకు తరలించిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి హాస్పిటల్‌లోనే చికిత్స అందిస్తున్నారు. కార్డియాక్ అరెస్టు కావడం.. సీపీఆర్‌తో తిరిగి గుండె కొట్టుకోవడంతోపాటు నాడి సాధారణ స్థితికి వచ్చినా.. ఇంకా అపస్మారక స్థితి నుంచి ఆయన బయటపడలేదు. కొంత సమయం గడిస్తే తప్ప ఏమీ చెప్పలేమని వైద్యులు తెలిపారు. నిపుణులైన వైద్యబృందం 24 గంటలూ పర్యవేక్షిస్తున్నదని చెప్పారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, రవీందర్ రావు, నాయకులు మాలోతు కవిత, రాగిడి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు ఉన్నారు.

# ముస్లీం సోదరులకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి / గణపురం :** ముస్లీం సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ జిల్లా కేంద్రంలోని బాంబుల గడ్డ, గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని ఈద్గాలో బక్రీద్ పర్వదినం సందర్భంగా శనివారం ముస్లీం మత పెద్దలతో కలిసి వారు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందరర్భంగా ఎమ్మెల్యే జిల్లా ప్రజలకు ఈద్-ఉల్ ఆదా (బక్రీద్) శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్ఆర్ మాట్లాడుతూ%ూ% త్యాగానికి, సహనానికి, మతసామరస్యానికి ప్రతీకగా బక్రీద్ నిలుస్తుందన్నారు. ముస్లీం సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, మజీద్ లకు, షాదీఖానాలకు, కబరస్తానలకు నిధులిస్తూ వారి సంక్షేమం కోసం పనిచేస్తున్నామన్నారు. ఉపాధి, ఉద్యోగాల్లో, రుణ సౌకర్యాల్లో ముస్లీంలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. రాజీవ్ యువ వికాస్ లో ముస్లీం సోదరులకు ప్రత్యేక కోటా కేటాయించామన్నారు. పేద ముస్లీం కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందన్నారు. కులాల పేరుతో, మతాల పేరుతో రెచ్చగొట్టే రాజకీయ పార్టీలను ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి అన్ని వర్గాలను సమానంగా భావిస్తుందని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని రాబోయే రోజుల్లో ముస్లీం సోదరులు, అన్నివర్గాల ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# నాలాలపై ప్రత్యేక అధ్యయనం



**హైదరాబాద్,** నగరంలో నాలాల సమస్య గత కొంత కాలంగా ప్రధాన సమస్యగా మారిందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పేర్కొన్నారు. భారీ వర్షాల సమయంలో నగరంలోని పలు ప్రాంతాలు నీట మునిగిపోవడం, రహదారులు జలమయమవడం, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడటం ఇందుకు నిదర్శనమని చెప్పారు. ఈ సమస్యకు ప్రధాన కారణం నాలాలపై జరుగుతున్న ఆక్రమణలేనని అధికారులు గుర్తించారని, దీంతో, హైదరాబాద్ నగరంలో నాలాల సమస్యపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారని వెల్లడించారు. నాలాలపై జరుగుతున్న ఆక్రమణలను అరికట్టేందుకు, ఇప్పటికే ఉన్న వాటిని తొలగించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టనున్నట్లు కమిషనర్ స్పష్టం చేశారు. ఈ మేరకు నగరంలోని నాలాలపై ఒక ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. నాలాల అంశంపైనే రాబోయే నాలుగు నెలల పాటు పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించనున్నట్లు కమిషనర్ రంగనాథ్ వివరించారు. ముఖ్యంగా నగరంలో వరద నీరు తరచుగా నిలిచిపోయే ప్రాంతాలను గుర్తించి, వాటిపై ప్రత్యేకంగా అధ్యయనం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అధ్యయనం ద్వారా సమస్య మూలాలను కనుగొని, శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. నాలాలు, ఇతర నీటి వనరులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా నాలాలపై అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, వాటిని తక్షణమే తొలగిస్తామని ఆయన తేల్చి చెప్పారు. అయితే, పేదలు నివాసం ఉంటున్న నిర్మాణాల విషయాన్ని మానవతా దృక్పథంతో పరిశీలించి, ఆ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఈ దిశగా చర్యలు ప్రారంభమయ్యాయని, దానికి ఉదాహరణగా రసూల్‌పురా నాలాపై ఉన్న అక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగించినట్లు కమిషనర్ రంగనాథ్ గుర్తు చేశారు. నగరంలో నాలాల వ్యవస్థను పరిరక్షించి, వరద ముప్పు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా తమ ప్రణాళికలు కొనసాగుతాయని ఆయన చెప్పారు.

# తేజస్వి యాదవ్‌కి తృటిలో తప్పిన పెను ప్రమాదం



**ఢిల్లీ** రాష్ట్రీయ జనతాదళ్ పార్టీ అగ్ర నాయకుడు, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ కు పెను ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న కాన్వాయ్ రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో తేజస్వి తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘటనలో ఆయన భద్రతా సిబ్బందిలోని ముగ్గురు గార్డులు గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. తేజస్వి యాదవ్ మాధేపురా నుంచి పాట్నాకు కారులో ప్రయాణిస్తున్నారు. ఇవాళ తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో టీ తాగేందుకని వైశాలి జిల్లాలోని గోరౌల్ టోల్ ప్లాజా సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు పక్కన ఒక హెూటల్ వద్ద ఆగారు. ఆ సమయంలో వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన ఒక ట్రక్కు కాన్వాయ్‌లోని ఒక వాహనాన్ని బలంగా ఢీకొట్టింది ప్రమాదం జరిగినప్పుడు తేజస్వి యాదవ్ ధ్వంసమైన వాహనానికి అతి సమీపంలోనే ఉన్నారు. ఈ ఘటనలో ఆయనకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ముగ్గురు గార్డులు మాత్రం స్వల్పంగా గాయపడినట్లు తెలిసింది. గాయపడిన సిబ్బందిని చికిత్స నిమిత్తం హాజీపూర్‌లోని సదర్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మరోవైపు ప్రమాద సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు

# నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై అభాండాలు: హరీశ్‌రావు



**హైదరాబాద్:** రాజకీయ లబ్ధి కోసమే కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు (%ఝతీఅంష్ట ఝశీ%) విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగితే మొత్తం కాళేశ్వర ప్రాజెక్టు కూలినట్లు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై అభాండాలు వేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ గొంతు పిసికే ప్రయత్నం చేస్తున్నాయని చెప్పారు. కాళేశ్వరంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని, తాము చెప్పే విషయాలు నూటికి నూరు పాళ్లు నిజమన్నారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలు-వాస్తవాలు' అనే పేరుతో తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కి.మీ సొరంగాలు, 1,531 కి.మీ గ్రావిటీ కాలువలు, 98 కి.మీ ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజీ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు నీటి ఎత్తిపోతలు. తమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీరు ఎత్తిపోసేలా మొదట రూపకల్పన చేశారు. తమ్మిడిహట్టి వద్ద నీళ్లు తక్కువ ఉంటాయని ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చాం. మేడిగడ్డ బ్యారేజీని 7 బ్లాకులుగా 85 పియర్లుగా నిర్మించారు. కాళేశ్వరం లేకుండా పంటలు పండాయని కాంగ్రెస్ చెబుతోంది. ఈ ప్రాజెక్టు వల్లనే యాసంగిలోనూ పంటలు పండాయి. ఈ ప్రాజెక్టుకు 3 వనరుల ద్వారా నీటి లభ్యత ఉంది. ఆ నీటితో వేలాది చెరువులు నింపొచ్చు. మేడిగడ్డ నుంచి మల్లన్న సాగర్ వరకు నిర్మించినవన్నీ వాడకంలోనే ఉన్నాయి. కాళేశ్వరం కింద కాలువ ద్వారానే 90 వేల ఎకరాలకు నీరు అందించొచ్చు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు గోదావరి జలాల్లో 940 టీఎంసీలు కేటాయించారు. తెలంగాణ గోదావరి జలాలను ఏనాడూ 400 టీఎంసీలకు మించి వాడుకోలేదు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగేళ్లలో అనుమతులు కూడా సాధించలేదు. ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించకుండానే కాలువల తవ్వకం పనులు చేపట్టారు. 2007లో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు వ్యయాన్ని రూ.17 వేల కోట్లుగా చెప్పారు. రాజకీయ లబ్ధి కోసమే కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగితే మొత్తం కాళేశ్వర ప్రాజెక్టు కూలినట్లు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై అభాండాలు వేస్తున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టు ప్రారంభించకముందే 2011నాటికి అంచనా వ్యయాన్ని రూ.40 వేల కోట్లకు పెంచారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా కేవలం 11 టీఎంసీల నీటి మాత్రమే నిల్వ చేసే అవకాశం ఉండేది. కానీ, కేసీఆర్ ముందుచూపుతో కాళేశ్వరం ద్వారా 141 టీఎంసీల నీరు నిల్వ ఉండేలా 16 రిజర్వాయర్ల నిర్మాణం జరిగింది. మేడిగడ్డ, అన్నరం, సుందిళ్ల, మేడారం, మల్కపేట, అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, బస్వాపూర్, గంధమల్ల, కొండం చెరువు, భూంపల్లి, మోతె, ధర్మారావుపేట, కాటేవాడి, ముద్దోజివాడి, తిమ్మక్కపల్లి రిజర్వాయర్లలో 141 నీటి నిల్వ సామర్థ్యం ఉంది. ఒక్క మల్లన్న సాగర్ లోనే 50 టీఎంసీల నీటి నిల్వ ఉంటుంది. ఎస్సారెస్పీకి నీళ్లు రానప్పుడు, కడెం నిండకుండా ఎల్లంపల్లికి కూడా నీళ్లు రానపుడు, మేడిగడ్డలో నీళు ంటాయి. ఎక్కడా నీళ్లు లేనపుడు కూడా నీళ్లు లభ్యమయ్యే పాయింట్ మేడిగడ్డ. వర్షాలు బాగా కురిసినపుడు ఎస్సారెస్పీ నుంచి మిడ్ మానేరుకు నీళ్లు తెచ్చుకున్నం.

# ఆహార నాణ్యతపై రాజీ పడొద్దు

**కర్నూలు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**



**కర్నూలు :** అన్న క్యాంటీన్‌లలో ఆహార నాణ్యతపై రాజీ పడొద్దని, ప్రతి రోజూ ప్రజలకు రుచికరమైన భోజనం అందించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు నిర్వాహకులను ఆదేశించారు. గురువారం ఆయన కొండారెడ్డి బురుజు సమీపంలోని అన్న క్యాంటీన్‌ను అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి అన్న క్యాంటీన్‌కు ఒక నోడల్ అధికారిని నియమించామని, వారు ప్రతి రోజూ ఆహార నాణ్యత, పరిసరాల పరిశుభ్రతపై తనిఖీ చేస్తున్నారన్నారు. నాణ్యతలో రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని నోడల్ అధికారులను ఆదేశించామన్నారు

# నష్టపరిహారం ఇవ్వాలని: ఎమ్మెల్యే శిరీష దేవి



**రంపచోడవరం :** రంప చోడవరం. మారేడుమిల్లి తదితర ప్రాంతాల్లో రోడ్ల పక్కన అక్రమ నాలు తొలగించిన వారికి ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని ఎమ్మెల్యే శిరీష దేవి కోరారు అమరావతిలో మంగళవారం జరిగిన గ్రీవెన్స్ లో వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు ఉపాధి కల్పించి స్థలాలు కేటాయించాలని కోరినట్టు వెల్లడించారు

# చాములూరులో ఇంటి స్థలాల కోసం కంప చెట్లు తొలగిస్తున్న సిపిఐ నాయకులు



**అనంతపురం 07:** ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సొంత ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాలలో మూడు సెంట్లు స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం చేపట్టి ఇల్లు కట్టి ఇస్తామని చెప్పిన వాగ్దానాన్ని అధికారం లోకి వచ్చి సంవత్సరం పూర్తిఅవుతున్నా అమలు చెయ్యక పోవడంతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నార్పల మండలంలోని చామలూరు గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలు దాదాపుగా 80 మంది గుడిసెలు వేసుకోవాలని శనివారం కంప చెట్లు తొలగిస్తూ సిపిఐ జెండాలు నాటారు. ఈ స్థలంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ మూడు సెంట్ల ప్రకారం పంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి. పెద్ద పెద్దయ్య, నారాయణప్ప, శీన, సంజీవ రాయుడు సుందరమ్మ, పెద్దక్క చాములూరు నిమ్మల ఉమాపతి, ఎర్రినాగప్ప ఇందిరమ్మ, నారాయణస్వామి ఎర్రి స్వామి మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# 16 నెలలు దాటిన పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు



**అడ్డతీగల** 08.రంపచోడవరం నియోజకవర్గం, అడ్డతీగల మండలం నాయుడు పాకలు గ్రామంలో, 16 నెలలు దాటిన పిల్లలు నుండి 24 నెలలు లోపు ఉన్న పిల్లలకు, తట్టు పొంగు, పోలియో, ధనుర్వాతము, కంటికి సంబంధించిన వ్యాధులు నివారణ టీకాలు వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎల్లవరం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ద్వారా, ఆశ వర్కర్, హెచ్ వి, ఏఎన్ఎం, లు పాల్గొన్నారు

# బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎల్లార్తి గ్రామం లో ముస్లిమ్ సోదరాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడు యస్ కె గిరి



**హొళగుందా :** ఎల్లార్తి గ్రామంలో ఉన్న ముస్లింలకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు చెప్పారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యస్ కె గిరి మాట్లాడుతూ త్యాగనికి ప్రతికంగా ప్రతి రూపం బక్రీద్ పండగ ముస్లిమ్స్ సోదరులు ఈద్గా లో సకాలంలో వర్షం కురువువాలని రైతు లు అందరు సంతోషం గా ఉండాలని కోరారు

# బాలికపై అత్యాచారం చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలిదళిత కుటుంబానికి రక్షణ కల్పించాలి జేఏసీ చెలిమప్ప డిమాండ్



**అనంతపురం 07:** రామగిరి మండలం ఏడు గుర్రాల పల్లి గ్రామంలోదళిత బాలిక పై 14 మంది అత్యాచారం చేసి గర్భవతి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్సీ ఎస్టీ జేఏసీ తాలూకు అధ్యక్షులు చెలమప్ప ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు చింతలపల్లి మైలారప్ప డిమాండ్ చేశారు అత్యాచారానికి గురైన బాలిక మైనర్ బాలికపై జరిగిన దారుణం చాలా ఘోరమైనదని దీనికి బాధ్యులైన వారిపై చట్టపరంగా శిక్షించాలని కోరారు. పేదరికం అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని దళితులనే చిన్న చూపులో భాగంగానే ఈ దురాగతం చోటు చేసుకుందని మీరే మాకు రక్షణ కల్పించాలన్నారు. దాదాపు రెండు సంవత్సరాలుగా మైనర్ బాలికపై బలవంతపు అత్యాచారం జరిగిందని నిందితులంతా పథకం ప్రకారమే చేయడం దుర్మార్గమన్నారు. దళిత మహిళ హోంమంత్రి కూడా మహిళని,బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ఒంటిమిది గోవిందప్ప అనుపల్లి రామన్న దుర్గ ప్ప ఎలవల వంక సురేష్ పాల్గొన్నారు.

# ప్రాణికోటి ఉనికికి కారణమైన సముద్రాలను కాపాడుకోలేమా !

**(08 జూన్ "ప్రపంచ మహాసముద్రాల దినోత్సవం" సందర్భంగా)**

భూగ్రహాన్ని 71 శాతం వరకు జలమే ఆక్రమించుకొని అసంఖ్యాక జీవుల మనుగడకు ఊపిరి పోస్తున్నది. సముద్ర జలాల ప్రాణికోటికి ప్రాణ వాయువును అందిస్తూ, బిలియన్ల మానవాళికా జీవనోపాధులను కల్పిస్తూ, దాదాపు 80 శాతం జీవ వైవిధ్యాన్ని కాపాడడానికి మహా సముద్రాలు ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి. నేటి డిజిటల్ యుగంలో సముద్ర జలాలు అతిగా చేపలను పట్టడం, ప్లాస్టిక్ కాలుష్యం, వాతావరణ ప్రతికూల మార్పులు, సముద్ర ఉపరితలాల ఉష్ణోగ్రతలు పెరగడం, జల ఆమ్లీకరణ, సముద్ర జీవ వైవిధ్యం లాంటి పలు తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటున్నది. నేడు కేవలం 17 శాతం నేల,8 శాతం మహాసముద్రాలు మాత్రమే పరిరక్షించబడుతున్నాయి. మహాసముద్రాల దీర్ఘకాలిక మనుగడలు, బీచ్‌లు, సముద్ర సంపద, జల చక్రం, కార్బన్ చక్రం, సముద్ర ఆహారం, ఉపరితల రవాణా, ఓడ రేవులు, సముద్ర క్రీడలు, సముద్ర శ్వచ్ఛత, సముద్ర వనరుల వినియోగం మొదలగు పలు అంశాలు మహాసముద్రాలతో ముడిపడి ఉన్నాయి. ధరణిని నీలి గ్రహంగా పిలవడానికి నీలి వర్ణపు మహాసముద్రాలే కారణం. మనం 30 శాతం వరకు సముద్రాలను సంరక్షించుకోగలిగితే వాతావరణ సానుకూల మార్పులు, జీవ వైవిధ్య పరిరక్షణ, సుస్థిర జీవ వ్యవస్థలు సుసాధ్యం అవుతాయి. నేడు భూమండలంపై పసిఫిక్ (అత్యంత పొడవైన, లోతైన), అట్లాంటిక్(అతి లవణ సాంద్రత), ఇండియన్, అర్కిటిక్(అతి చిన్న, అతిశీతల, అతి ఇరుకైన), అంటార్కిటిక్(సదరన్) అనబడే ఐదు ప్రధాన మహాసముద్రాలు ఉన్నాయని మనకు తెలుసు.

**మహాసముద్రాలను కాపాడితే అవి మానవాళిని కాపాడుతాయి:**

1992లో ఐరాస కీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 08 జూన్ రోజున విశ్వవ్యాప్తంగా "ప్రపంచ మహాసముద్రాల దినోత్సవం (వరల్డ్ ఓసియన్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. మహాసముద్రాల ప్రయోజనాలను ప్రజలకు వివరించడం, వాటిని పరిరక్షించుకుంటేనే భవిష్యత్తు తరాల మనుగడ సుసాధ్యం అవుతుందని వివరించడం జరుగుతుంది. సముద్ర చేపలను పరిమితులకు మించి అతిగా పట్టడం వల్ల అపార్థాలు జరుగుతాయని వివరించడం ప్రధానమైనదిగా భావిస్తున్నారు. ప్రపంచ మహాసముద్రాల దినం-2025 ఇతివృత్తంగా "ఆశ్చర్యం : మనల్ని కాపాడే దానిని కాపాడుకోవడం (వార్ : సస్టేనింగ్ వాట్ సస్టేన్స్ అజ్)" అనబడే అంశాన్ని తీసుకున్నారు. శాస్త్రీయ పరిజ్ఞానాన్ని జోడిస్తూ,ఆవిష్కరణలను ఊతం ఇస్తూ, సాంప్రదాయ పద్ధతులకు మెరుగులు దిద్దుతూ మహాసముద్రాల ఆరోగ్యాలను కాపాడడం కొనసాగాలి. ప్రతి ఏట 13 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర జలాల్లోకి చేరుతున్నాయి. నేడు మహాసముద్రాలను డంపింగ్ యార్డులుగా పరిగణించడం ప్రమాదకరం, ఆక్షేపణీయం. దీని వల్ల మహమ్మారి వైరస్‌లు, సునామీలు, తుఫాన్లు,అకాల వర్షాలు, తీవ్ర అనారోగ్యాలు లాంటి విపత్తులు వస్తున్నాయి. నేడు మహాసముద్రాలను కాపాడడానికి దాదాపు 2,000లకు పైగా సంస్థలు కృషి చేయడం ముదావహం.

**లక్షల జీవుల నెలవులు:**

భూమిపై ఉన్న జలవనరుల్లోనే 90 శాతం వరకు జీవావరణం దాగినఉంది. భూమి ఉపరితల జలాల్లో 97 శాతం మహాసముద్రాల్లోనే దాగి ఉన్నాయి. అన్ని మహాసముద్రాల ఘనపరిమాణం 1.35 బిలియన్ క్యూబిక్ కిలోమీటర్లు ఉండగా, సముద్రాల సగటు లోతు 3,700 మీటర్లుగా రికార్డు అయ్యింది. సముద్రాల్లో 2,30,000 రకాల జీవజాతులు గుర్తించబడినవి. ప్రపంచ మానవాళి దృష్టిని మహాసముద్రాల పరిరక్షణ వైపు మరల్చడంతో పాటు సముద్రాలను నిలబెడితేనే అవి ప్రాణికోటిని కూడా నిలుపుతాయని గుర్తుంచుకోవాలి. దాదాపు 3 బిలియన్ల ప్రజలు సముద్ర జలాలపై పోషకాహారం కోసం ఆధారపడి జీవనోపాధు లను పొందుతున్నారని, దాదాపు 10 శాతం ప్రజలు సముద్ర చేపల మీద ఆధారపడి జీవితాలను గడుపుతున్నారని తెలుసుకోవాలి. ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తులు, పౌర సమాజం చేయి చేయి కలిపి మహాసముద్రాలను పరిక్షించుకోవాలి, రేపటి సుస్థిరాభివృద్ధికి బాటలు వేయాలి. జలమే జీవనాధారమని, సముద్రాలను కాపాడితేనే ఉజ్వల భవిత అని భావిస్తూ సముద్ర దేవతకు రక్షణ గొడుగు పడుతూ, రక్షించమని వేడుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# మెదడు కణితి సమస్య ప్రాణాంతకం !

**(08 జూన్ "ప్రపంచ మెదడు కణితి (బ్రెయిన్ ట్యూమర్) దినం" సందర్భంగా)**

ప్రపంచవ్యాప్తంగా 08 జూన్ రోజున "ప్రపంచ మెదడు కణితి దినం (వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే)" పాటించుట 2000 సంవత్సరం నుంచి ప్రారంభమైంది. మెదడు కణితి లేదా బ్రెయిన్ ట్యూమర్ లేదా లంప్స్ లేదా గడ్డల గూర్చి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వ్యాధిగ్రస్థులకు భరోసా ఇవ్వడం నిరంతరం కొనసాగాలి. 2019 అంచనాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా 3.40 లక్షల మెదడు కణితి రోగులు, 2.27 లక్షల బ్రెయిన్ ట్యూమర్ కారం మరణాలు నమోదు అయ్యాయి. భారత్‌లో సాలీనా దాదాపు 28,000 కేసులు, 24,000 మరణాలు జరుగుతున్నాయి. భారత్‌లో 2 శాతం వరకు మెదడు కణితి సమస్యలు వస్తున్నట్లు అంచనా వేస్తున్నారు. కేంద్ర నాడీ మండల సమస్యగా గుర్తించబడిన బ్రెయిన్ ట్యూమర్ సమస్యలు రాకుండా జాగ్రత్త పడడంలో తరుచుగా పరీక్షలు చేయించుకోవడం ఉత్తమమైన మార్గమని గమనించాలి.

**బ్రెయిన్ ట్యూమర్‌కు ప్రధాన కారణాలు:**

మెదడులోని ఏదో ఒక భాగంలో అసాధారణంగా కణజాలం పెరగడంతో కణితులు లేదా ట్యూమర్స్ ఏర్పడి తీవ్ర సమస్యగా ఉత్పన్నం అవుతుంది. మెదడు కణితి సమస్యలకు స్పష్టమైన కారణాలు ఏమీ ఊహించలేము. అనువంశిక, రేడియో (ఎక్స్ కిరణాలు) కిరణాలు సోకడం,పురుగు మందులకు గురి కావడం,ప్రమాదకర రసాయనాల సమీపాన పని చేయడం లాంటి కారణాల వల్ల మెదడు కణితి సమస్యలు రావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అన్ని వయస్సుల వారికి మెదడు కణితి సమస్యలు రావచ్చని, 10 ఏండ్ల లోపు పిల్లలు, 50 ఏండ్లకు పైబడిన వయోజనులకు ఈ సమస్య ఎక్కువగా రావచ్చు మెదడు కణితి సమస్య వల్ల 9 - 12 మాసాల్లో మరణం సంభవించవచ్చని, కొద్ది రోగులు మాత్రమే 3 ఏండ్ల వరకు బతకవచ్చని తేలింది.

**మెదడు కణితి రోగ లక్షణాలు - చికిత్సా మార్గాలు :**

బ్రెయిన్ ట్యూమర్ వ్యాధి లక్షణాల్లో తీవ్రమైన తలనొప్పి, వణకడం,వాంతులు, జ్ఞాపకశక్తి సమస్యలు,నీరసం,మూర్ఛలు, నిలబడలేక పోవడం,నడకలో ఇబ్బందులు,మాటలో తత్తరపాటు, మింగడంలో సమస్యలు,దృష్టి సమస్యలు లాంటివి కనిపిస్తాయి. మెదడు కణితి గుర్తించడంలో ఎంఆర్ఐ,సిటి స్కాన్, సెరిబ్రల్ ఆంజియోగ్రామ్‌లను వాడతారు. కణితుల పరిమాణం,గ్రేడ్,దశ, లొకేషన్,స్వభావాలను బట్టి వైద్యం అందిస్తారు. రేడియోషన్, కీమోథెరపీ, ఇమ్యూనోథెరపీ, స్టీరాయిడ్స్ వాడకం, మెదడులోని అదనపు ద్రవాలను తొలగించడం లాంటి చికిత్సలు చేస్తారు. శస్త్రచికిత్స ద్వారా కణితిని తొలగించే అవకాశం కూడా ఉంటుంది. కణితులు ముదిరితే జీవితకాలాన్ని కొంత వరకు పెంచవచ్చని, పూర్తి చికిత్సకు అవకాశం లేదని తెలుసుకోవాలి. మనసుకు, దేహానికి వారధిగా పని చేస్తున్న మెదడును తరుచుగా పరీక్షలు చేయించుకుంటూ చురుకైన,సరళమైన, మంచి అలవాట్లు కలిగిన జీవన విధానాన్ని అలవర్చుకుందాం, ఆరోగ్యంగా కొనసాగుదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రూ.31 కోట్లతో ఉపాధి నిధులతో రోడ్ల నిర్మాణం

**సీఆర్ఐఎఫ్ నిధులతో 1314 కి.మీల పరిధిలో రోడ్లను విస్తరించాం**
**పీఎంజీఎస్ వై కింద మారుమూల గ్రామాల్లో రోడ్లను నిర్మించాం**
**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి**
**కొత్తపల్లిలో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన రోడ్డును ప్రారంభించిన కేంద్ర మంత్రి**
**ఆసిఫ్ నగర్ లో ఎంపీ లాడ్స్ నిధులతో కూరగాయల మార్కెట్ షెడ్ కు శంకుస్థాపన**



**కరీంనగర్ :** కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.31 కోట్ల 12 లక్షల రూపాయలతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో అంతర్గత రోడ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. ఈరోజు ఉదయం కరీంనగర్ నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని ఖాజీపూర్ లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 14 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డును బండి సంజయ్ ప్రారంభించారు. అనంతరం కొత్తపల్లి మండలంలోని ఆసిఫ్ నగర్ లో 9 లక్షల 50 రూపాయల ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మించనున్న మార్కెట్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ "కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మొత్తం పెద్ద ఎత్తున పనులు కొనసాగుతున్నాయి. ప్రధానంగా రోడ్లను నిర్మిస్తున్నాం. ఈసారి ఈ పథకం కింద దాదాపు 31 కోట్ల 12 లక్షల రూపాయల పనులు జరుగుతున్నాయి. ఈ కొత్తపల్లి మండలంలో రోడ్ల నిర్మాణం కోసం ఈ ఏడాది 74 లక్షల రూపాయలను విడుదల చేశారు. అందులో భాగంగా ఖాజీపూర్ లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 14 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డును ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది."అని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి (CRIF ) కింద రూ. 291 కోట్లను ఖర్చు చేసి 1341 కిలోమీటర్ల మేరకు రోడ్లను నిర్మించామన్నారు. తెలంగాణ లోనే అత్యధికంగా CRIF నిధులను తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రోడ్లను నిర్మించ గలగడం సంతోషంగా ఉందన్నారు. ఇవిగాకుండా ప్రధాన మంత్రి సడక్ యోజన కింద వందల కోట్లను ఖర్చు చేసి మారుమూల గ్రామాల్లో రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. "కరీంనగర్‌పార్లమెంట్ విషయానికొస్తే.... "జాతీయ రహదారుల నిర్మాణం కోసం దాదాపు 5 వేల కోట్లు ఖర్చు చేసినం... కరీంనగర్ నుండి వరంగల్, సిద్దిపేట నుండి ఎల్కతుర్తి నేషనల్ హైవేల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతు న్నాయి. అతి త్వరలోనే కరీంనగర్- జగిత్యాల రోడ్డ నిర్మాణ పనులను ప్రారంభించబోతున్నం" అని పేర్కొన్నారు. ప్రయాణీకులకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నేషనల్ హైవే నిధులతో రాజీవ్ రహదారిని విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. అయితే ప్రస్తుతం స్టేట్ హైవేగా ఉన్న ఈరోడ్డు మెయింటెనెన్స్ కు సంబంధించి కాంట్రాక్ట్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. సదరు కాంట్రాక్టర్‌తో మాట్లాడుకుని సమస్యను సెటిల్ చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపితే వెంటనే రాజీవ్ రహదారిని విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# సీఐ గారికి అంత అత్యుత్సాహం ఎందుకండీ..?

**-వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలనే టార్గెట్ చేస్తారా..?**
**టీడీపీ నేతలకు కొమ్ము కాయడానికే ఇక్కడకి వచ్చారా..?**
**అది నిజమైతే ఖాకీ చొక్కా కాకుండా పసుపు చొక్కా వేసుకోండి**
**తిరుపతి రూరల్ సీఐ చిన్నగోవిందుపై చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఫైర్**






**తిరుపతి :** 'సీఐ గారు.. మీకు అంత అత్యుత్సాహం ఎందుకండీ.. పసుపు పార్టీ బ్యానర్లు మీ కంటికి కనపడలేదా..? మీరు ఏమైనా ఆ పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నారా..? పోలీసు శాఖలో పనిచేస్తున్నారా..? ఈ రాష్ట్రంలో అమలు అవుతున్న రెడ్ బుక్ రాజ్యాంగం అమలులో నెంబర్ వన్ సీఐగా కావాలని తపన పడుతున్నారా..?అందుకే వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలను టార్గెట్‌గా పెట్టుకున్నారా..? టీడీపీ నేతలు ఎవ్వరు పేరు చెడితే వారిపై కేసులు పెడతారు.. కళ్ల ముందే టీడీపీ గుండాలు రెచ్చిపోతుంటే అమాయకపు ప్రజలపై లాఠీ చార్జి చేస్తారు.. అలాంటపుడు ఖాకీ చొక్కా కాకుండా పసుపు చొక్కా వేసుకోండి.. మీరు చేస్తున్న అరాచకానికి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.. గుర్తుంచుకోండి..' అంటూ చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హెచ్చరించారు. చంద్రగిరి డీఎస్పీ కార్యాలయంలో శనివారం బాధితులతో కలసి సీఐ చిన్నగోవిందు, లింగేశ్వరనగర్ పంచాయతీలో గొడవలకు కారణమైన వారిపై చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. డీఎస్పీ ప్రసాద్ కు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు... తిరుపతి రూరల్ మండలం లింగేశ్వరనగర్ పంచాయతీ సర్పంచ్ ముసుకు కోటేశ్వరరావు జన్మదినం సందర్భంగా తన ఇంటి వద్ద శుక్రవారం రాత్రి జన్మదిన వేడుకలు జరుపుకుంటుండగా స్థానిక టీడీపీ మహిళా నేత హేమలత, ఆమె కుమారుడు చిట్టిలు సర్పంచ్ ఆయన ప్లెక్సీలను చించివేశారు. దీంతో తమ ప్లెక్సీలు ఎందుకు చింపుతున్నారని అడిగిన సర్పంచ్ కోటేశ్వరరావుతో పాటు అతని భార్య ముని పుష్పలపై దాడి చేశారు. దీంతో ఇరువర్గాల మద్యన వివాదం చోటు చేసుకుందని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఫిర్యాదు చేసిన తరువాత మీడియాతో మాట్లాడుతూ ఎక్కడైనా పల్లెల్లో ఏదైనా గొడవ జరిగితే పోలీసులు అక్కడకు వెళ్లి ఇరువర్గాలకు నచ్చజెప్పి వివాదం తీవ్రతరం కాకుండా శాంతి యుత పద్దతిలో అణచివేస్తారని,తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు మాత్రం అసలు గొడవ ఏమిటి..? ఎవ్వరు ఎవ్వరిపైకి దాడి చేశారు..? గొడవలకు గల కారణాలు ఏమిటి..? అన్న ప్రాథమిక సమాచారం తీసుకోక సర్పంచ్ ఇంటికి బర్తడే పార్టీకి వచ్చిన గ్రామస్తుల అందరిపై లాఠీ చార్జి చేయడం, అక్కడ టీడీపీ ప్లెక్సీలు అలాగే వుండగా, వైఎస్ఆర్‌సీపీ ప్లెక్సీలను బలవంతంగా తాను సీఐ అన్న విషయం మరచి ఆయనే చించివేయడం, తన సిబ్బంది చేత చించివేయించడం వంటి పనులు చేశారన్నారు. అలా చేయడం పోలీసులకు తగదని, ఖాకీ చొక్కా వేసుకుని అలాంటి పనులు చేయడం కంటే పసుపు చొక్కా వేసుకుని చేస్తే బాగుంటుందన్నారు. గతంలో కూడా వైఎస్ఆర్ సీపీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి టీడీపీ వాళ్లపై ఫిర్యాదులు తీసుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల వైఎస్ఆర్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్త ఒకరు ఏదో పోస్టు పెట్టారని అతనిపై కక్షకట్టి స్థానిక ఎమ్మెల్యే నాని ఒత్తిడి చేయడంతో అక్రమంగా అరెస్టు చేసి 14 రోజుల రిమాండ్‌కు పంపించారన్నారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలనే టార్గెట్‌గా పెట్టుకుని వేదింపులకు దిగుతున్న ఆ సీఐపై న్యాయ పోరాటం చేస్తామని, అంతకంటే ముందు ఆయన పైఅధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. తమ ఫిర్యాదుపై డీఎస్పీ ఏలాంటి చర్యలు తీసుకోకుంటే త్వరలో ఎస్పీని కలుస్తామని, ఆపై న్యాయస్థానంలో ప్రయివేటు కేసులు పెడతామన్నారు. లింగేశ్వరనగర్ పంచాయతీలో తిరుపతి రూరల్ సీఐ చిన్నగోవిందు చేసిన అరాచకం వీడియోలను కోర్టు ముందు పెట్టి ఖచ్చితంగా ఆయనపై కేసు నమోదయ్యేలా చూస్తామని, అంతకంటే ముందుగా తమ పార్టీ సర్పంచ్ ప్లెక్సీలు చించివేసి గొడవకు కారకులైన వారందరిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెంట పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకోవడంతో పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అవగాహనతోనే సైబర్ మోసాలు అరికట్టవచ్చు

### సమాచార హక్కు రక్షణ చట్టం - 2005రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్



**ఆదిలాబాద్ రూరల్ మండలం: జూన్ 7,** ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ రూరల్ మండలం పందిరిలోద్ది గ్రామంలో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్, ఏటీఎం కార్డు వివరాలు తెలుపవద్దని సూచించారు. ఫోన్లకు వచ్చే మెసేజ్ లకు, వాట్సప్ లింక్ లకు, ఏపీకే ఫైల్స్ కు, రివార్డ్ ఫైల్స్ కు స్పందించ వద్దని తెలిపారు. ఓటిపి ఎవరికి షేర్ చేయొద్దని సూచించారు. అనుచిత ఫోన్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. బెట్టింగ్ యాప్స్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. అవగాహన ద్వారానే సైబర్ మోసాలు అరికట్టవచ్చని సూచించారు. సైబర్ మోసాల పట్ల ఎలాంటి అనుమానం వచ్చిన స్థానిక పోలీసులను సంప్రదించాలని అన్నారు. సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సమాచార హక్కు చట్టంపై, మానవ హక్కుల పై, భారత రాజ్యాంగం పై కనీస అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సహ చట్టం దరఖాస్తు విధానం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా సభ్యులు సత్యనారాయణ, ఆర్టిఐ కార్యకర్త భూమన్న మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ట్రాయ్ సభ్యురాలిగ కల్లేపు శోభారాణి నియామకం




**వరంగల్ జిల్లా: 7 జూన్** శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లేపు శోభారాణినీ డిల్లీ ట్రాయ్ డిప్యూటీ అడ్వైసర్ మన్మోహన్ వ్యాస్ తెలంగాణ రాష్ట్రానికి మూడవ సారి టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా సభ్యురాలుగా ఎన్నిక చేస్తు ఉత్తర్వులు జారి చేసాడు. ఈ సందర్భంగా ట్రాయ్ అధికారులు మాట్లాడుతూ: గత మూడు సంవత్సరాలుగా నిరంతరం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టెలికాం వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల పైన స్పందించి వారికి తగిన న్యాయం చేస్తు అలుపెరగని తమ విలువైన సేవలు అందిస్తున్న సందర్భంగా మూడవ సారి కూడా కల్లేపు శోభారాణినీ ట్రాయ్ సభ్యురాలుగా ఎన్నిక చేసి మరెన్నో తమ విలువైన సేవలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టెలికాం వినియోగదారులకు అందించాలని ఈ ఉత్తర్వులు జారి చేయడం జరిగింది. ఈ యొక్క పదవి కాలం 31 మార్చి 2027 వరకు కొనసాగుతుంది అని ట్రాయ్ అధికారులు తెలిపారు. కల్లేపు శోభారాణి గత 28 ఏళ్ల క్రితం శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసి వరంగల్ ఉమ్మడి జిల్లాలతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు ప్రతి ఒక్క అంశాల పైన పూర్తి స్థాయిలో అవగహన కల్పిస్తు వారిని చైతన్య పరుస్తు అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారు. ప్రధానంగ గత 28 ఏళ్లుగా సమాజంలోని నిరు పేద మహిళలకు చేతి వృత్తుల పైన అనేక రకాల శిక్షణలు ఇస్తు వారికి జీవనోపాధి మార్గాలు కల్పిస్తు వారి జీవితాల్లో వెలుగులు నింపుతు ఎంతో మంది నిరుద్యోగులకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టి ఉద్యోగుల అవకాశాలు కల్పించడంతో పాటు విద్యార్థులకు, రైతులకు, వ్యాపారులకు, వికలాంగులకు, అనాథలకు, వృద్ధులకు చేయుతనిస్తూ, గ్రామీణ ప్రజలకు వైద్య శిబిరాలు, పట్టణ ప్రజలకు పర్యావరణ పరిరక్షణ అంశాల పైన అవగహన సదస్సులు నిర్వహించడం చాలా గొప్ప విషయం ఇట్టి వెలకట్టలేని సేవా కార్యక్రమాలను గుర్తించి మూడవ సారి కూడా ట్రాయ్ సభ్యురాలుగా ఎన్నిక చేసి టెలికాం వినియోగదారులకు మరిన్ని సేవలు అందించుటకు మరో సారి ఈ అవకాశం కల్పించడం జరిగింది అని వారు తెలిపారు. ఈ సందర్భంగా కల్లేపు శోభారాణి మూడవ సారి కూడా నాకు ఇంత గొప్ప అవకాశం కల్పించి టెలికాం వినియోగదారులకు మరిన్ని సేవలు అందించుటకు సహకరించిన కేంద్ర కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖమరియు ట్రాయ్ ఉన్నతాధికారులకు హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తాను అని ఆమే అన్నారు.

# భారతీయ జనతా పార్టీ 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం సంకల్పంతో సహకారం - వర్ధన్నపేట మండలం కార్యాశాల



**వర్ధన్నపేట ప్రతినిధి :**వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో వర్ధన్నపేట మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో మండల కార్యాల కన్వీనర్ రాయపురపు కుమారస్వామి అధ్యక్షతన 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం - సంకల్పంతో సహకారం మండల కార్యాశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని బిజెపి మండల అధ్యక్షురాలు కొండేటి అనిత చేతుల మీదుగా పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యశాలకు విశిష్ట అతిథిగా మాజీ పార్లమెంటు సభ్యులు సీతారాం నాయక్ హాజరై నరేంద్ర మోడీ ప్రపంచ దేశాలలో మన దేశ గౌరవ ప్రతిష్టలను ఏ విధంగా బోధిస్తున్నారు, తాను అధికారంలోకి వచ్చిన తర్వాత నుండి ఇప్పటివరకు అభివృద్ధి సంక్షేమ రంగాలలో ఏ విధంగా దోచుకుపోతున్నారు అనే విషయాలపై కూలంకషంగా వివరించారు. మన దేశంతో స్నేహపూర్వకంగా ఉండే దేశాలతో ఎంత ఆప్యాయతగా మెలు గుతున్నామో తెలియజేస్తూ , శత్రు దేశాలను మన వైపు కన్నెత్తి చూస్తే ఏ విధంగా ఎదుర్కొంటున్నామో మొన్న జరిగినటువంటి ఆపరేషన్ సింధూర్ నే ఉదాహ రణగా మనం చెప్పుకోవచ్చునే వారన్నారు. ఈకార్యక్రమమునకు ముఖ్య అతిథిగా విచ్చేసినటు వంటి తాళ్ల పెల్లి కుమారస్వామి మాట్లాడుతూ.. పార్టీ ఈ కార్యశాల ద్వారా సంస్థాగత నిర్మాణంలో భాగంగా బూత్ కమిటీల పై సమీక్ష నిర్వహించి, నూతనంగా ఎన్నిక కాబడిన మండల కార్యవర్గం,శక్తి కేంద్రం ఇన్చార్జిలను పరిచయం చేస్తూ రానున్న రోజుల్లో పార్టీని బలోపేతం చేయడంలో వారు నిర్వహించవలసిన కీలక బాధ్యతలను ఈ సందర్భంగా వారికి వివరించారు. ఈ జూన్ మాసంలో నిర్వహించాల్సిన అంతర్జాతీయ యోగా దినోత్సవం పండిత్ దీన్ దయాలు ఉపాధ్యాయ ఫలితాలు ఇలాంటి అతి ముఖ్యమైన కార్యక్రమాలను బూతు స్థాయి లో ప్రతి ఒక్కరు పాల్గొని నిర్వహించాలని తెలియజేశారు. అధికార పార్టీ అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలలో అర్హులైన లబ్ధిదారులను విస్మరించి, అనర్హులైన వారికి అవకాశం కల్పించి నట్లయితే వాటిని నిలదీసి ప్రశ్నించాల్సిన బాధ్యత స్థానికంగా ఉండే కార్యకర్తలు - నాయకుల దేనని ఇలాంటి పరిస్థితులలో సరైన లబ్ధిదారులకు న్యాయం చేసే వరకు కార్యకర్తలు పోరాడాల ని బూతు స్థాయిలో కార్యకర్త చేస్తున్నటువంటి పనుల వల్లనే పార్టీకి బలం చేకూరుతుందని, స్థానిక ఎలక్షన్లలో పార్టీ గెలుపుకు కూడా ఇవ కారణమవుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, పట్టణ మాజీ అధ్యక్షులు పెద్దూరి రాజ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఆకోజు సాంబయ్య, మండల కార్యవర్గ సభ్యులు శక్తి కేంద్రం ఇన్చార్జీలు బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాలకు ప్రతీక. సామాజిక రుగ్మతలకు సమాధానం బక్రీద్

**సంగారెడ్డి,కంగ్టి,జున్ 07 :** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ కంగ్టి పలు గ్రామాలలో బక్రీద్ పండగ సందర్భంగా శనివారం ఇద్గల వద్ద ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవక్తలు మాట్లాడుతూ నిబద్ధత,విధేయత అనే పదాలకు అర్ధమే కరువవుతున్న నేటి సమాజంలో ప్రజలకు చరిత్రలో వాటి విశిష్టతను తెలియచెప్పే సందర్భాలు కనిపిస్తాయి. వటిలో అత్యంత అరుదైనది ఈద్ ఉల్-అజహాగా పిలిచే బక్రీద్ పండుగ అని అన్నారు. ముఖ్యంగా ముస్లింల చరిత్రలో హద్దుల్లేని త్యాగనిరతికి, అనిర్వచనీయమైన దైవారాధనకు మారు రూపంగా నిలిచే ఓ అరుదైన ఘటనను నేటి తరానికి గుర్తు చేయాలంటే బక్రీద్ పండుగ జరుపుకొని తీరాల్సిందే. ఈ ఘటన గొప్పతనం తెలిస్తే ఈ నాటి సమాజంలో మనం ఎదుర్కొంటున్న ఎన్నో రుగ్మతలకు సమాధానం దొరుకుతుందనడంలో అతిశయోక్తి కాదని అన్నారు.

**బక్రీద్ పండుగ చరిత్ర**

ముస్లింలకు దిశానిర్దేశం చేసేందుకు అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకొనే పండగ అని అన్నారు. బక్రీద్. ఇస్లాం క్యాలెండర్‌లోని బక్రీద్ మాసంలో 11వ రోజున ఈ పండగను జరుపుకోవడం ఆన వాయితీగా వస్తోంది. ఆధునిక సమాజంలో పేరుకుపోతున్న రుగ్మతల నుంచి జనవాళిని జాగృతపరుస్తూ సన్మార్గంలో నడిపించేందుకు అల్లాహ్ భూమండలానికి 80వేల మంది ప్రవక్తల్ని పంపినట్లు ముస్లింల ఆరాధ్యగ్రంథం దివ్యఖురాన్ చెబుతోందని అన్నారు. వారిలో ఒకరు ప్రవక్త హజరత్ ఇబ్రహీం. అల్లాహ్‌పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం గడపాలని



మానవాళికి బోధిస్తున్న ప్రవక్తల్లోని విశ్వాసాన్ని గ్రహించేందుకు అల్లాహ్ అనేక పరీక్షలతో పరీక్షించేవారు. ఈ క్రమంలో ప్రవక్త ఇబ్రహీం అనేక పరీక్షల్లో తన విశ్వాసాన్ని నిరూపించినట్లు పవిత్ర ఖురాన్ చెబుతుందని అన్నారు.

**చరిత్రలో అరుదైన త్యాగం**

తన ప్రవక్తలను అల్లాహ్ వివిధ సందర్భాల్లో భిన్న రూపాల్లో పరీక్షించేవారు. ఇదే క్రమంలో ప్రవక్త హజరత్ ఇబ్రహీం, ఆయన భార్య హాజీరాలకు వారి వృద్ధాప్యంలో సంతానప్రాప్తి కలిగింది. లేక లేక జన్మించిన కుమారుడు ఇస్మాయిల్‌ను వృద్ధ దంపతులు అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న తరుణంలో ఒక రోజు రాత్రి ఇబ్రహీం తమ కుమారుడు ఇస్మాయిల్‌ను అల్లాహ్‌పేర బలిదానం చేస్తున్నట్లు కలగంటారు. దీంతో అల్లాహ్ తన కుమారుడిని బలిదానం కోరుకుంటున్నారని గ్రహించిన ఇబ్రహీం తన కుమారుడు ఇస్మాయిల్‌ను బలిదానం (ఖుర్బానీ) ఇచ్చేందుకు సిద్ధపడతారు. తండ్రి అంతరంగాన్ని గమనించిన కుమారుడు ఇస్మాయిల్,అల్లాహ్ మార్గంలో బలయ్యేందుకు అంగీకరించారని అన్నారు. బలిచ్చే సమయంలో పుత్రవాత్సల్యం అడ్డువస్తే. తనకు బలి ఇవ్వకుండా తన తండ్రి వెనకడుగు వేస్తే, అల్లాహ్‌తో విశ్వాస ఘాతకుడిగా నిలవకుండా,కళ్లకు గంతలతో తనను బలి ఇవ్వమంటూ తండ్రికి సూచిస్తారు. ఆ మేరకు అల్లాహ్ నామ స్మరణతో తన కుమారుడిని బలి ఇచ్చేందుకు గొంతుపై కత్తి పెట్టిన క్షణంలో త్యాగ నిరతికి మెచ్చిన అల్లాహ్ ఆఖరు క్షణం లో అల్లాహ్ ఇస్మాయిల్‌ను తప్పించి అదే స్థానంలో ఒక (పొట్టేలు) ను ప్రత్యక్షం చేస్తారు. దీంతో పొట్టేలు గొంతు తెగి అల్లాహ్ మార్గంలో అది ఖుర్బాన్ అయిందని అన్నారు. ఇబ్రహీం త్యాగ నిరతిని మెచ్చిన అల్లాహ్ ఆరోజు నుంచి ఈదుల్ అజ్ హా (బక్రీద్) పండగ రోజు జంతు బలి ఇవ్వాలనీ,ఈ విధానాన్ని ప్రళయం వరకు కొనసాగించాలని నిర్దేశించినట్లు ఇస్లాం చెబుతోంది. అలాఇబ్రహీం ప్రవక్త,ఆయన కుమారుడు ఇస్మాయిల్ ప్రాణత్యాగానికి సిద్ధపడిన రోజు ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు నేటికీ బక్రీద్ పండుగ జరుపుకుని వారి త్యాగాలను గుర్తు చేసుకుంటుంటారు. త్యాగానికి గుర్తుగా తాము అల్లారు ముద్దుగా పెంచుకున్న మేకలు,పొట్టేళ్లను బలి ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. అలా తాము ఎంతో ఆత్మీయంగా పెంచుకున్న మూగజీవాలను బలి ఇవ్వవలసిన సందర్భంలో త్యాగం విలువ అర్థమవుతుందని అన్నారు. ఇది భవిష్యత్ జీవితానికీ మార్గ దర్శనం చేస్తుందని ముస్లింల నమ్మకం. శతాబ్దాలుగా బక్రీద్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో చేసుకున్న తర్వాత ఈ బలిదానం చేస్తారు. తద్వారా మానవ జీవితంలో త్యాగనిరతికి ఉన్న ప్రత్యేకతను గుర్తు చేసుకుంటుంటారు.

# విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### ఎఐవైఎఫ్ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి మేస్రం భాస్కర్

**ఆదిలాబాద్ జిల్లా : జూన్ 7** విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలపై చర్యలు తీసు కోవాలని,నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ఓపెనింగ్ పర్మిషన్స్ ఇస్తున్న విద్యాకాది కారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ మాట్లాడుతూ డబ్బుంటేనే అడ్మిషన్ ఇస్తామనీ అంటున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాల తీరు ఏమిటని ప్రశ్నించారు. యాజమాన్య విధానాలు అప్రజాస్వా మికమని, ఒకవేళ విద్యాహక్కు చట్టంను కార్పొరేట్ ప్రైవేట్ విద్య సంస్థలు అమలు చేసినట్లయితే ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు రాయితీ తో అడ్మిషన్లు పొందేవారు అని అన్నారు. సదరు పాఠశాలలో తమ పిల్లలను చదివించాలనే కోరిక, ఆశ తీరేదిగా అన్నారు. కానీ, జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థల పాఠశాల యాజ మాన్యం మాత్రం ధనార్జనే ధ్యేయంగా డబ్బులకే ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. నూతన పాఠశాలలకు మండల విద్యాశాఖ అనుమతులు ఇచ్చే క్రమంలో పూర్తి స్థాయి పర్యవేక్షణ చేసి, వాస్తవిక రిపోర్టును పై స్థాయి అధికారులకు ఇవ్వాలి,కానీ అవేమీ జరగకుండా కాసుల కక్కుర్తికి విద్యా శాఖ అధికారులు లొంగు తున్నారని,అందుకే యథేచ్ఛగా ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని ఆరోపించా రు. ఇప్పటికైనా అదిలాబాద్ జిల్లాలో పూర్తి స్థాయిలో నిబంధనల కు విరుద్ధంగా



ఓపెనింగ్ పర్మిషన్లు ఇస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నేతలు దిగంబర్, రాజు, సచిన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

**హనుమకొండ జిల్లా: ఆత్మకూర్. జూన్. 07 :** గీసుగొండ మండల కేంద్రంలోని నంద నాయక్ తండ,సింగ్యా తండ,దూద్యతండా,ఎలుకుర్తి హవేలీ,ఊకల్ హవేలీ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, పాల్గొన్నారు. సందర్భంగా కొబ్బరికాయ కొట్టి ఇంటి నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ. ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇండ్లు,కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన బాధితులకు 863 ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. పేదింటి సొంత కళ కాంగ్రెస్ ప్రజా



ప్రభుత్వంలోనే సాధ్యమవుతుంది,గత ప్రభుత్వ పాలకుల నిర్వాహకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నారు. భారత దేశంలోనే రూ. 5 లక్షలతో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే ఏకైక పథకం అని అన్నారు. ఇందిరమ్మల లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా లోన్ సదుపాయం కల్పించామని, ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. ఇందిరమ్మల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా లోన్ సదుపాయం కల్పించా మని,అలాగే ఉచిత ఇసుకను పంపిణీ చేస్తున్నామని,ఉద్యమ, తెలంగాణ సెంటిమెంట్ తో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పిస్తామని చెప్పి గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేశారన్నారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్య పెట్టాలని బిఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# డ్రగ్స్,సైబర్ నేరాల పై పోలీస్ కళాజాత

**సూర్యాపేట జిల్లా, మఠంపల్లి : జూన్ 7**ఎస్పీ కె నరసింహా ఐపిఎస్ ఆదేశాల మేరకు మఠంపల్లి ఎస్సై పి.బాబు ఆధ్వర్యంలో మండలంలోనీ పెదవీడు గ్రామంలో సైబర్ నేరాల పైన, ఆన్ లైన్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్ మత్తుమందుల పై, రోడ్డు ప్రమాదాలపైపోలీసు కళాబృందంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్సై పి.బాబు మాట్లాడుతూ.. ఎస్పీ కె. నరసింహా ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రజలకు పోలీసుకు మైత్రి కలిగి ఉండడానికే పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని గ్రామ పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేసినారు. ప్రజల రక్షణ భద్రత కోసం పోలీసు ఉందన్నారు

- గ్రామంలో ప్రశాంత వాతావరణం, శాంతిభద్రతలు అదుపులో ఉంటే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయన్నారు.
- గ్రామంలో వర్గాలుగా ఏర్పడి ఎప్పుడు గొడవలు పడుతూ ఉంటే గ్రామం అభివృద్ధి చెందదు.
- మన గ్రామ వాతావరణం మన పిల్లల, యువత భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది.
- సమస్యాత్మక గ్రామంగా పోలీసు రికార్డ్ లలో ఒకసారి నమోదైతే పేరు ఎప్పటికీ అలాగే నిలిచి పోతుంది.
- పెద్దలను చూసి యువత అదే మార్గంలో నడుస్తుంది.
- సమస్యలు సృష్టిస్తారు, గొడవలు పాల్పడతారు అని ఒక వ్యక్తిపై రౌడీ షీటర్, సస్పెక్ట్ షిటర్ గా పోలీసు రికార్డ్ లో నమోదైతే జీవితకాలం ముద్ర అలాగే ఉంటుంది.
- ఎలాంటి అల్లర్లు జరిగిన, ఎన్నికల సమయం వచ్చిన సమస్యలు సృష్టించే వ్యక్తిని ప్రతి సారి బైండోవర్ చేస్తాము.
- మీ ఇంటికి ఎన్నికల సమయంలో, ఇతర అత్యవసర సమయంలో పోలీసు వారు వచ్చి దర్యాప్తు చేస్తున్నారు అంటే మీకు చెడు పేరు వస్తుంది.
- యువత ఒక్కసారి కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే విషయంలో, విదేశాలకు వెళ్లే విషయంలో, పాస్ పోర్ట్, వీసా పొందే విషయంలో పోలీసు అనుమతులు ఇవ్వబడవు, సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.
- మహిళలను గౌరవించాలి, మహిళా రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి, మహిళలను, పిల్లలను వేదిస్తే షీ టీం నెంబరు 8712686056 కి ఫిర్యాదు చేయవచ్చు కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా పోలీసు దర్యాప్తు ఉంటుంది.
- ఉచిత భాహుమతులు, తక్కువ రేటుకు వస్తువులు వస్తాయి, లాటరీ వచ్చినది, తక్కువ వడ్డీ లోన్ లు ఇస్తాము, డబ్బులు కడితే ఉద్యోగం ఇస్తాము, తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం వస్తుంది




ఇలాంటివి ఎవరైనా అపరిచితులు ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా, మెసేజ్ ల ద్వారా తెలిపితే నమ్మి అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురై డబ్బులు పోగొట్టుకోవద్దు.

- సైబర్ మోసానికి గురి అయితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయవచ్చు.
- బెట్టింగ్ ప్రకటనలు నమ్మి డబ్బులు బెట్టింగ్ పెట్టవద్దు, అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవద్దు. అశ్లీలపు వీడియో కాల్స్ మాట్లడి ప్రాణలమీదకు తెచ్చుకోవద్దన్నారు.
- రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తగా ఉండాలి, మద్యం తాగి వాహనాలు నడపవద్దు, పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు.
- గంజాయి లాంటి మాదకద్రవ్యాలు మన గ్రామంలోకి రానివ్వద్దు, ఎవరైనా డ్రగ్స్ కు అలవాటు పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
- గ్రామంలో ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేయవద్దు. PDS బియ్యంతో అక్రమ వ్యాపారం చేయొద్దు.
- పేకాట, బెట్టింగ్ లాంటి, బహిరంగంగా మద్యం తాగడం లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడవద్దు. వీటిపై పోలీసుకు సమాచారం ఇవ్వాలి.
- శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో మూఢనమ్మకాలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమం నందు పోలీస్ సిబ్బంది నాగార్జున, మహమూద్, నాగరాజు, శ్రీనివాస్, కళాబృందం ఇన్చార్జి యల్లయ్య,గోపయ్య,చారి, కృష్ణ, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# ఉట్కూరు గ్రామంలో ఘనంగా జరుపుకున్న బక్రీద్ పండుగ



**నారాయణపేట జిల్లా :** మక్తల్ నియోజకవర్గం ఊట్కూర్ మండల కేంద్రంలో స్థానిక ఈద్గా దగ్గర ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవ శ్రీ డా "వాకిటి శ్రీహరి .ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విఘ్నేష్, సూర్యప్రకాష్ రెడ్డి, నారాయణ రెడ్డి, బాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శివరాములు,ఖుర్షీద్ సాబ్,అరాఫత్, సలీం తదితరులు పాల్గొన్నారు..

# జక్లేర్ చెరువు కట్టపై గల అద్వానపు రహదారికి మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి.....

**సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్**



**నారాయణపేట:** జిల్లామక్తల్..మండల పరిధిలోని జక్లేర్ గ్రామ చెరువు కట్టపై రహదారి అధ్వానంగా ఉందని తక్షణమే రహదారికి మరమ్మతులు చేపట్టాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ శనివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ జక్లేర్ చెరువు కట్టపై గల రహదారిపై నిరంతరం అనేక వందల వాహనాలు తిరుగుతుంటాయని రహదారి కంకరమయమై ప్రయాణికుల ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు.ఈ వినతి పత్రం అందించిన వారిలో దొరోల్ల కృష్ణయ్య,కిష్టప్ప ఉన్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు



**మద్దూరు, (జూన్ 07) :** త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ వేడుకలను శనివారం ముస్లిం సోదరులు మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సంతోషంగా, సోదర భావంతో మెలగాలని ఆకాంక్షించారు. వారికి పలువురు రాజకీయ నాయకులు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ఈద్గాల వద్ద, మసీదుల వద్ద పోలిసుల బందోబస్తు



**నారాయణపేట్ జిల్లా** / బక్రీద్ పండుగ సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో ఈద్గాల వద్ద, మసీదుల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు సిబ్బంది. డిఎస్పి నల్లపు లింగయ్య నారాయణపేట జిల్లా కేంద్రంలోని బువ్వమ్మ గుట్ట ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా శాంతియుతంగా తమ పండుగలు జరుపుకోవాలని డీఎస్పీ తెలిపారు. డిఎస్పీ తో పాటు నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్ ఐ వెంకటేశ్వర్లు తది తరులు పాల్గొన్నారు.

# సైక్లింగ్ అకాడమీలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానం





**నారాయణపేట్ జిల్లా** / తెలంగాణ హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో గల సైక్లింగ్ అకాడమీలో ప్రవేశం కొరకు ఈనెల 10, 11 తేదీలలో రాష్ట్రస్థాయి ఎంపికలు హైదరాబాదులోఇ నిర్వ హిస్తున్నారు. సైకిలింగ్ లో ఆసక్తిగల బాలురు మాత్రమే జూన్ 30, 2009 నుండి 1, జులై 2011 మధ్యన జన్మించిన వారు అర్హులు. సైకిలింగ్ క్రీడలో ఆసక్తి గల బాలురు సంప్రదిం చగలరని జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. హైదరాబాదులో మెరుగైన శిక్షణ ఇచ్చి జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయి సైకిల్ క్రీడలకు ప్రభుత్వము పంపగలదు. అలాగే ప్రస్తుతము 3వ,తరగత ఉత్తీర్ణులైన బాల బాలికలు హైదరాబాద్ లో గల క్రీడా పాఠశాల లో 4వ, తరగతిలో ప్రవేశం కొరకు నిర్వహించే మండల, జిల్లా, రాష్ట్రస్థాయి ఎంపికల కు సంబంధించిన తొమ్మిది క్రీడాంశాలలో మెరుగైన శిక్షణ ఇచ్చి ,క్రీడా పాఠశాలకు పంపగల ము. ఆసక్తిగల బాలబాలికలు 01-09-2016 నుండి 30-08-2017 మధ్యలో జన్మించిన వారు అర్హులు.అని బి. గోపాలం తెలిపారు మిగతా వివరాలకు 7702713139 సంప్రదించగలరు.

# ఎంపి అరుణ సహకారంతో దివ్యాంగులకు అవయవ/చలన పరికరాల గుర్తింపు శిబిరం



**నారాయణపేట్ జిల్లా** నేడు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దివ్యాంగుల కొరకు ఏఎల్ఐయంసిఓ వారి సౌజన్యంతో దివ్యాంగులకు చలన పరికరాలను నమోదు చేసుకోడానికి 100 కి పైగా అప్లికేషన్లు నమోదు చేసుకోవడం జరిగింది.ఇలా పారదర్శకంగా వారి అవసరానుగుణంగా సదరం సర్టిఫికెట్ శాతం చూసి వైద్యులు పర్యవేక్షణ లో నిర్వహించడంతో దివ్యాంగులు చాలా హర్షం వ్యక్తం చేశారు. దీనికి సహకరించి నారాయణ పేట్ లో నిర్వహించడం లో ముఖ్య పాత్ర పోషించిన ఎం.పి డి కే అరుణ కి ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఏఎల్ఐయంసిఓ బృందం, వికలాంగుల వయోవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్ల సాధికార శాఖ బృందం, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొనడం జరిగింది.

# మక్తల్ బాలుర ఉన్నత పాఠశాల లో నిర్వహించిన దివ్యంగుల సదస్సు విజయవంతం..

**బీజేపీ రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి......**

**నారాయణపేట జిల్లా.:**గౌరవ నీయులు శ్రీమతి డీకే అరుణమ్మ పార్లమెంట్ సభ్యురాలు గారి సౌజన్యంతో జిల్లా దివ్యంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యంగులకు అవయవ చలన పరికరాల గుర్తింపు శిభిరనికి నియోజకవర్గం లోని వివిధ మండలాల నుండి విచ్చేసిన దివ్యంగులకు నిష్ణాతులైన వైద్యులేచేత వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వారికీ అవసరమైన పరికరాలను నమోదు చేసుకోవడం జరిగిందని, బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు ఉమ్మడి జిల్లా లోని ప్రతి గ్రామ దివ్యంగుల సంక్షేమం కోసం ప్రతేక శ్రద్ద తీసుకోని మన అరుణమ్మ గారు ఈ కార్యక్రమన్ని తీసుకోవడం జరిగిందని, నమోదు చేసుకొని అర్హత కల్గిన ప్రతి దివ్యంగునికి చలన పరికరాలు ఇప్పించేందుకు మన పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ గారు కృషి చేస్తారని చెప్పారు. అనంతరం ఈ ప్రోగ్రాంలో పాల్గొన్న అధికారులకు, సిబ్బందికి చిరు సత్కారంతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో సీడీపీఓ సరోజినీ గారు, అంగన్వాడీ సూపెర్వైజర్ అమ్మక్క అరుణ గారు బీజేపీ నియోజ కవర్గం ఇంచార్జ్ కర్ని స్వామి, మాజీ ఎంపీటీసీ బలరాంరెడ్డి, మాగనూర్, క్రిష్ణ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, మాజీ అధ్యక్షులు జయానంద్ రెడ్డి, మక్తల్ రూరల్ అర్బన్ అధ్యక్షులు బయికడి రాజశేఖర్, ప్రతాప్ రెడ్డి, ఉట్కూర్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ ఫాస్ట్ రీసఃట్ చైర్ పర్సన్ రమేష్ రావ్, ప్రధానకార్యదర్శి దండు రాఘువేంద్ర,గారు పాల్గొన్నారు.



# బక్రీద్ పండుగ సందర్భంగా ప్రశాంతంగా ముగిసిన ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు

**జిల్లా వ్యాప్తంగా బక్రీద్ సందర్భంగా పటిష్ఠ బందోబస్తు**





**సిద్దిపేట :** ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో శాంతి భద్రతలను దగ్గరుండి మరి పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ జిల్లాలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అంతటా ప్రశాంతంగా ఉండే విధంగా చూసుకున్నారు.ట్రాఫిక్ మరియు పలు అంశాల గురించి పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.బక్రీద్ పండుగ సందర్భంగా ఇక్బాల్ మీనార్ మజీద్ వద్ద మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న మసీదులలో ప్రశాంతంగా ముగిసిన ప్రార్థనలు పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం ప్రతి మజీద్ మరియు ఈద్గా వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.సిద్దిపేట పట్టణంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, గజ్వేల్ పట్టణంలో గజ్వేల్ ఎసిపి నరసింహులు, హుస్నాబాద్ పట్టణంలో హుస్నాబాద్ ఏసిపి సదానందం, బందోబస్తును పర్యవేక్షించారు. టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన బక్రీద్ ప్రార్థనలు.

# సమస్యల వలయంలో శంషాబాద్ కాలనీ దారులు

**గ్రామపంచాయతీ నుంచి పురపాలిక వరకుం మారినా ఇదే దుస్థితి**
**పలు ప్రాంతాల్లో ఏళ్ల తరబడి కనీస మరమ్మత్తులకు నోచుకోని వైనం**
**ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాలి**

**రాజేంద్రనగర్, జూన్ 06:** శంషాబాద్ ఒకప్పుడు గ్రామం కాలం మారుతున్న కొద్దీ మేజర్ గ్రామపంచాయతీగా ఆ తదనంతరం పురపాలికగా మారింది, దీనికి తోడు జాతీయ రహదారిపై శంషాబాద్ పట్టణం ఇక అంతర్జాతీయ విమానాశ్రయం ఔటర్ రింగ్ రోడ్ పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుండడం తో పాటు, దినదినాభివృద్ధి చెందుతున్న ప్రాంతం శంషాబాద్ పట్టణం అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్టుగా మారింది పట్టణంలోని కాలనీలో ఉన్న దారుల పరిస్థితి పట్టణం గత పదేళ్లుగా శరవేగంగా అభివృద్ధి చెందుతుంది బహులంతస్తుల నిర్మాణాలు వ్యాపార సంస్థలతో నిత్యం రద్దీగా మారుతుంది ప్రాంతం, దీనికి తోడు వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ప్రాంతం పలు వ్యాపార సంస్థలు విమానాశ్రయంలో ఉద్యోగాల కోసం పలువురు శంషాబాద్ కు వలస వస్తున్నారు. సంతోషపడాల్సినటువంటి విషయం కానీ పురపాలక పరిధిలో గత పదివేల క్రితం గ్రామీణ ప్రాంతంలో ఏ విధంగా దారులు ఉండేవో అదే విధంగా ఈ 10, 15 ఏళ్లలో కూడా కూడా కాలనీలో రహదారులు మాత్రం పలుచోట్ల ఎలాంటి అభివృద్ధికి నోచుకోక కనీసం మరమ్మత్తులకు నోచుకోక వాహనదారులను వెక్కిరిస్తున్నాయి. శంషాబాద్ పురపాలక పరిధిలో పాత పోలీస్ స్టేషన్ పరిధిలో ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఓ ప్రాంతంలో రోడ్డును పూర్తిగా మర్చిపోయారు ఇంతవరకు కనీసం మరమ్మత్తులు కూడా చేపట్టకపోవడంతో వాహనదారులు అటువైపు వెళ్లాలంటే జంకుతున్నారు. ఇలా సిద్ధప్ప రోడ్డు ఆ రోడ్డు కోసం పట్టణ ప్రజలు వాహనదారులు ధర్నాలు, రాస్తారోకోలు చేశారు. జాతీయ రహదారి నుంచి పాత పోలీస్ స్టేషన్ వరకు అప్పట్లో అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు మార్గాన్ని వేశారు. ఆ రోడ్డు మార్గం ఇప్పుడు పూర్తిగా శిథిలావస్తులోకి మారింది పెద్ద పెద్ద గుంతలుగా మారాయి హిస్తారీతిగా తోవడంతో ఆ గుంతల్లో నీరు నిలవడం వాహనదారులకు నరకంగా మారింది. మధుర నగర్ లోని ప్రధాన రహదారి టీ గ్యారేజ్ ప్రధాన రహదారి గుంతల మయంగా మారింది ఎక్కడికక్కడ అవసరాల కోసం పైపులు ఏర్పాటు చేసుకోవడం కోసం తవ్విన గుంతలు అలానే ఉన్నాయి కనీసం మనమత్తులు కూడా చేపట్టడం లేదు. మార్గం గుండా నిత్యం పాఠశాలలకు కళాశాలలకు కాలనీలకు వేలాది వాహనాలు వచ్చిపోతుంటాయి దీంతో మార్గాలు సరిగా లేక వాహనదారులు నిత్యం అవస్థలు పడుతున్నారు. ఇకపోతే సామా ఎంక్లేవ్ విషయానికొస్తే ఇది వర్షాకాలం కనీసం ఏ మాత్రం అడుగు తీసి అడుగు పెట్టలేని విధంగా రహదారులు బురదమయంగా మారి గందరగోళంగా మారుతున్నాయి ఇది గత కొన్నేళ్లుగా ఇదే దుస్థితి ఉన్న అటు అధికారులు కానీ ఇటు ప్రజాప్రతినిధులు కానీ ఎవరు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఇక మధుర నగర్ లోని ప్రియాంక గ్యాస్ ముందు రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారింది ఇక్కడ నుంచి వాహనదారుడు రావాలంటే తలపానం తోకకొస్తుందని వాహనదారులు వాపోతున్నారు. వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ ప్రాంతాల్లో కొత్తదారులే కాదు కనీసం రహదారుల మరమ్మత్తు కూడా చేపట్టడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఇగ రాల్లగూడ రోడ్డు విషయానికొస్తే గత రెండు సంవత్సరాలుగా రోడ్డు వస్తుందని సమస్యలు తీరని ఉన్నాయని వాహనదారులు రోడ్డు కోసం ఎదురుచూస్తున్నారు.



వెంకటాపూర్, రామంతపూర్ రాయన్నగూడ, నర్కుడా, ఈ మార్గాల గుండా వస్తున్న రహదారుల పనులు నత్తనడకన సాగుతున్నాయి, ఔటర్ రింగ్ రోడ్డు ఆవైపున ఉన్న రాళ్లగూడలో మరీ రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో కంటే అద్వానంగా మారాయని వాహనదారులు స్థానికులు వాపోతున్నారు. రైల్వే స్టేషన్ పరిధిలోని దారి కంకర తేలి గత కొన్నేళ్లుగా అధ్వాన్నంగా మారిన ఎవరూ పట్టించుకోవడంలేదని వర్షం వచ్చిన ప్రతిసారి పెద్ద ఎత్తున వరద తేలి కంకర బయటికి వచ్చి వాహనం కదల్లేని పరిస్థితిలో ఉంటుందని అటు రైల్వే అధికారులు కానీ పురపాలక అధికారులు కానీ ఈ మార్గాన్ని పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. శంషాబాద్ లో వేలాది వాహనాలు నిత్యం రాకపోకలు సాగించే ప్రాంతంలో మార్గాలు దానికి సంబంధించిన మరమ్మత్తులు గాని నూతన రోడ్లు గాని వేయకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి సారించి కాలనీల్లో శిథిలావస్థలో ఉన్న రహదారులపై దృష్టి సారించి నూతన మార్గాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# కార్పొరేషన్ తో నష్టం తప్ప లాభం లేదు

**మున్సిపాలిటీ వ్యవస్థ తోనే అభివృద్ధి**
**పంచాయతీలుగా ఉంటేనే గిరిజనులకు న్యాయం**
**గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పంచాయతీలుగా ఉంచాలి**
**నేషనల్ ఎస్సీ కమిషన్ లో కోట శివ శంకర్ ఫిర్యాదు**

**/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**అసంపూర్తిగా అసంబద్ధం గా కొత్తగూడెం కార్పొరేషన్ డివిజన్లు ఏర్పాటు చేయడం జరిగిందని దీనిపై సమగ్ర విచారణ నిర్వహించాలని పేర్కొంటూ నేషనల్ ఎస్సీ కమిషన్ లో ఫిర్యాదు అందించినట్లుగా తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పర్యటనలో తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ పాల్వంచ మున్సిపాలిటీ సుజాతనగర్ నరసింహ సాగర్ నిమ్మలగూడెం లక్ష్మీదేవిపల్లి తండా వివిధ ప్రాంతాలను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 60 డివిజన్లు గా ఏర్పాటు చేయడం జరిగిందని ఈ 60 డివిజన్ల విభజన అసంబద్ధంగా అసంపూర్తిగా ఉందని అన్నారు. బస్తీ ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నాయకుల అభిప్రాయాలు కుల పెద్దలు బస్తీ పెద్దలు కొత్తగూడెం ప్రాంతాల అభివృద్ధి కాంక్షించే అన్ని రాజకీయ పార్టీల నాయకులతో వార్డు సభలను జరపకుండా ఏకపక్షంగా ఒక పార్టీ గెలుపు కోసం డివిజన్లో ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ అదేవిధంగా కొత్తగూడెం కార్పొరేషన్ ను రద్దు చేయాలని



కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను రద్దు చేయాలని కార్పొరేషన్ ఏర్పాటుకు ఏర్పాటు చేసిన డివిజన్లను కూడా పూర్తిగా రద్దు చేయాలని కోరారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఓట్లను మొత్తం చీల్చుతూ కొన్ని వర్గాలకు మాత్రమే అందులో ఒక పార్టీకి మాత్రమే గెలుపుకు అనుకూలంగా వారి గెలుపు కోసం స్థానిక ప్రజా ప్రతినిధి కృషి చేసు కుంటున్నారని ఆరోపించారు.కొత్తగూడెం బిడ్డల భవిష్యత్తు కోసం నూతన పరిశ్రమలు ఉపాధి అవకాశాలు పెంపొందించే ఎమ్మెల్యేలు మాకు కావాలని ఆర్పిఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు భారం తప్ప ఒరిగేదేమీ లేదని ఇంటి పన్నులు పెరుగుతాయి తప్ప ప్రజల ఆదాయ మార్గాలు పెరగవని అదేవిధంగా సుజాతనగర్ నరసింహసాగర్ నిమ్మలగూడెం లక్ష్మీదేవిపల్లి లాంటి పూర్తి పంచాయతీలను కలపడం వలన కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోతాయని గ్రామీణ ప్రాంతాల నిధులు ఆగిపోతాయని తెలిపారు. అనేక ప్రాంతాలు పంచాయతీల నుంచి కార్పొరేషన్ లో ఏర్పాటు అవ్వడం వలన సర్పంచి వ్యవస్థ సర్వనాశనం అవుతుందని దీనివలన గ్రామీణ అభివృద్ధి కుంటపడుతుందని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఇంటి పన్నుల రూపంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని వివరించారు. వందరోజుల హామీ పథకం ఇతర ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే గ్రామీణ ప్రాంతాల నిధులు అనేక పథకాలు ప్రజలకు దూరమవుతాయని తెలిపారు.కొత్తగూడెం కార్పొరేషన్ను విరమించుకోవాలని పాల్వంచ కొత్తగూడెం మున్సిపాలిటీ పాత పద్ధతుల్లోనే ఉండాలని సూచించారు.నిమ్మలగూడెం సుజాతనగర్ లక్ష్మీదేవిపల్లి నరసింహసాగర్ లాంటి ప్రాంతాలు పంచాయతీలు గానే అభివృద్ధి చేయాలని అలా అభివృద్ధి చేసే విధంగా స్థానిక శాసనసభ్యులు కృషి చేయాలని కార్పొరేషన్ ను వెంటనే రద్దు చేసేలా ప్రభుత్వాన్ని ప్రభుత్వ ప్రధానకార్యదర్శిని ప్రిన్సిపల్ సెక్రెటరీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ అధికారు లకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ నేషనల్ ఎస్సీ కమిషన్లో ఫిర్యాదుచేయడంజరిగిందని కోట శివశంకర్ పేర్కొన్నారు

# రోడ్లపై మూగజీవాలు ఆందోళనలో వాహనదారులు


**రాజేంద్రనగర్, జూన్ 07.:**జాతీయ రహదారిపై మూగజీవాలు తిష్ట వేస్తుండడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని బెంగళూరు జాతీయ రహదారి రాల్లగూడ రోడ్లో మూగజీవాలు సంచరిస్తుండడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. రోడ్లపైకి గుంపులు గుంపులుగా ఒకేసారి రావడంతో వాహనదారులు ప్రాణాలు చేతిలో పెట్టుకుంటున్నారు. పలు సందర్భాల్లో అకస్మాత్తుగా పొట్లాట పెట్టుకొని రోడ్డుపైకి రావడం వాహనదారుడు అకస్మాత్తుగా బ్రేక్ వేయడం వెనుక వాహనదారుడు ఢీకొట్టడం ఇలా పలు సందర్భాల్లో జరిగాయని, అదేవిధంగా రాల్లగూడ మార్గంలో కూడా రోడ్డు కట్టంగా తిష్ట వేయడం తో వాహన దారులకు ఇబ్బందులు తప్పడం లేదు. వేలాది వాహనాలు అతివేగంగా రాకపోకలు సాగించే ఈ ప్రాంతంలో పశువులు ఒకేసారి రోడ్డుపైకి రావడం చేస్తుండడంతో ఆట స్థానికులు ఇటు పాదచారులు అటు వాహన దారులకు ఆందోళనకు గురవుతున్నారు. గతంలో ఈ విషయంపై చర్యలు చేపట్టి మూగజీవ జమానులను పిలిచి కౌన్సిలింగ్ సైతం ఇచ్చారు. కానీ మరల కూడా ఇదే తంతు కొనసాగుతుందని వాపోతున్నారు.



న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఎన్‌డిఏ పక్షాలు మోడీ భజన మానాలి!

ఎన్‌డిఏ పక్షంలో ఉన్న ఆయా పార్టీల నేతలు అధికారం కోసం కాకుండా దేశ హితం కోసం పనిచేయాలి. సమస్యలను దేవం ముందు ఉంచాలి. వాటి పరిష్కారానికి ఒత్తిడి తేవాలి. ప్రధానంగా నిరుద్యోగం, ఉపాధి రంగాలు క్షీణించాయి. గత పదేళ్ల మోడీ అధికారం వేరు. ఇప్పుడు మోడీ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోంది. అది కూడా ఎన్‌డిఏ పక్షాల మద్దతుతో కొనసాగుతోంది. ఈ క్రమంలో చంద్రబాబు, నితీశ్ కుమార్లాంటి వారు సమర్థత కనబర్చాలి. జలవనరులు మొదలుకుని అనేక సమస్యలపై చర్చించాలి. ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని ఎన్‌డిఏ పక్షాలు ఇక దేశం కోసం పనిచేయాల్సి ఉంది.ఏడాది కాలం గడిచింది. ఎన్‌డిఏ పక్షాలప్రభావం ఏమాత్రం లేదన్నది సుస్పష్టంగా కనిపిస్తోంది. కేవలం సొంత రాష్ట్రాల ప్రయోజనాలు కాకుండా దేశం కోసం ఆలోచన చేయాల్సిన బాధ్యత ఎన్‌డి పక్షాలపై ఉంది. కేవలం మోడీని పొగడ్తలతో ముంచెత్తకుండా ముందుకు సాగాలి. మోడీ పదేళ్ల కాలం పాలన ఒక ఎత్తు..ఈ ఐదేళ్ల కాలం మరో ఎత్తు అన్న విషయం గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది. ఇందులో ఏడాది గడిచింది. ఇక మిఇలింది నాలుగేళ్ల కాలమే. ఇప్పుడే ఎన్‌డిఏ పక్షాలకు అధికారం వచ్చింది. ఉమ్మడిగా పాలించే అవకాశం చిక్కింది. ఈ క్రమంలో వీరంతా దేశం కోసం కఠిన పరిశ్రమ చేయాలి. దేశం ఎన్నో సమస్యలను, సవాళ్లను ఎదుర్కొంటోంది. అవేమీ పరిష్కరించ లేని సమస్యలు కాదు..అవన్నీ కూడా పరిష్కార యోగ్యంగా ఉన్నవే. కాకపోతే చిత్తశుద్ధి పెట్టి పనిచేయాల్సి ఉంది. ప్రధానంగా ఎన్‌డిఏ పక్షాలు ముందుగా దేశం ముందున్న సమస్యలపై చర్చ చేయాలి. తమతమ రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల ఆకాంక్షలను తెలుసు కోవాలి. వాటిని ఎన్‌డిఏ వేదికపై పెట్టి చర్చించాలి. ముందుగా ప్రజలు తమంతగా తాము ధైర్యంగా బతకగలిగే పరిస్థితులను తీసుకుని రావాలి. ఇందుకు సంకల్పం కూడా కావాలి. ఎన్నికల్లో గెలిచాం..మరో ఐదేళ్ల తరవాత గెలవడం ఎలా



అన్న తరహాలో పథకాలతో పోటిపడుతూ పోతే ప్రజలు మరో పార్టీని ఆదరిస్తారని గుర్తించాలి.దేశీయంగా విమానయాన రంగం పూర్తిగా దెబ్బతింది. అనేక నగరాలకు నేరుగా వెళ్లేలా విమాన సర్వీసులను గుర్తించాలి. ప్రజలకు అందుబాటు ధరల్లో విమాన సౌకర్యం కలిగించేలా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఇక ప్రధానంగా ఉచిత పథకాలకు, తాయిలాలకు స్వస్తి పలకాలి. ప్రజలను బిచ్చగాళ్లుగా చేసే పథకాల రచనను మానాలి. ప్రజలు స్వయం శక్తితో బతికేలా చేయాలి. వండివార్చి పెడతామన్న రీతిలో డబ్బుల పందేరం చేసే పద్దతులను మానుకోవాలి. ప్రధానంగా విద్య,వైద్యరంగాలను బలోపేతం చేయాలి. ప్రతి ఒక్కరు సర్కార్ స్కూళ్ల వైపు చూసేలా చేయాలి. కార్పోరేట్ దోపిడీని అడ్డుకోవాలి. వైద్యరంగంలో కూడా విప్లవాత్మక మార్పులు తీసుకుని రావాలి. ప్రభుత్వ ఆస్పత్రులు కార్పోరేట్ ఆస్పత్రులను తలదన్నేలా పటిష్టం చేయాలి.

ఇందుకు ఎంతైనా ఖర్చు చేయాలి. అలాగే ధరలను అదుపు చేసేందుకు కసతరత్తు చేయాలి. నిరుద్యోగ సమస్యను ప్రధాన అంశంగా తీసుకుని ముందుకు సాగాలి. అదేపనిగా ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలను అడ్డుకోవాలి. విశాఖస్టీల్ కావచ్చు..ఎల్ఐసి లాంటి సంస్థలను బలోపేతం చేస్తే కొంతయినా నిరుద్యోగ సమస్య తీరుతుందని గుర్తించాలి. కొత్తగా సంస్థలను తీసుకుని రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. అవంతేగాకుండా సమస్యలు ఏవైనా పార్లమెంటులో చర్చ జరిగేలా చూడాలి. గత పదేళ్లలో ఏ అంశంలోనూ సమగ్ర చర్చ జరగలేదు. విపక్షాలను పురుగులకన్నా హీనంగా చూశారు. మాట్లాడితే సభనుంచి బయటకు పంపారు. ఈ తరహా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నుంచి బయటపడాలి. బీజేపీలో ఆత్మవిమర్శ వస్తుందని..ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారని..ప్రజలకు మేలు జరుగుతుందని అంతా భావించేలా చేయాలి. బిజెపి అంటే ఇక్కడ మోడీ అని మాత్రమే గుర్తించాలి. మంచి చేసి ప్రజల మనసులు గెల్చుకోవడం ద్వారా ఎన్నికల్లో గెలవాలన్న భావన లేదా ఆలోచన స్థిరపడాలి. ధరలు తగ్గించడం, ముఖ్యంగా గ్యాస్, పెట్రో ధరలు తగ్గించడం, నిత్యావసరాల ధరలు తగ్గించడం, జిఎస్టీ భారాలపై కోతలు పెట్టడం, బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గించడం, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన చేయడం వంటి విషయాల్లో ఆలోచన చేయడం వంటివి బిజెపి నేతల ఎజెండాలో ప్రధానం కావాలి. ఎన్‌డిఏ నేతల ఎజెండాలో ఇవి చేరాలి. వీటికోసం చంద్రబాబు,నితీశ్ తదితరులు పట్టుబట్టాలి. కేవలం బిజెపిని 240 సీట్లకే పరిమితం చేయడం ద్వారా ఎన్‌డిఏ నేతలకు పగ్గాలు అప్పగించారు. ఇప్పటికయినా బిజెపి అగ్రనాయకులుగా ఉన్న మోడీ, అమిత్ షా లు ఈ పరిణామాలను గుర్తించాలి. అన్ని పార్టీలకన్నా తాము భిన్నమని చెప్పుకుంటున్న బిజెపి ప్రజల కోణంలో పాలన చేయడం మొదలు పెట్టాలి. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ చేయాలి. ప్రజలకు నమ్మకం కలిగించాలి. ఇలాంటి సమయంలో బీజేపీ అగ్ర నాయకత్వం స్పీడ్ పెంచాలి. బీజేపీ ఆశించిన స్థాయిలో పరిస్థితులు కనిపించడం లేదన్నది నూటికినూరు శాతం నిజం. ఈ క్రమంలో బిజెపి తన ఎజెండాను మార్చుకోవాలి. ముందుగా ప్రజల ఆశాలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవాలి. అందుకు తగిన ప్రణాళికతో ముందుకు సాగాలి. ఇకపోతే దేశంలో రాజకీయాల తీరు మారాలి. ఇంతకాలం దూకుడు ప్రదర్శించిన బిజెపి ఇప్పుడు దేశం కోసం దూకుడు ప్రదర్శించాలి. ఉమ్మడి పౌరస్మృతి రావాల్సిందే. విపక్షాలను తిట్టిపోస్తూ..అసలు సమస్యలను పక్కదారి పట్టించే రాజకీయాలను మానుకోవాలి.



# బంగారం ధరల దోబూచులాట

## •స్వల్పంగా తగ్గిన ధరలు

**న్యూఢిల్లీ,జూన్7:** బంగారం ధరలు అటుఇటుగా లక్ష దగ్గర దోబూచులాడుతున్నాయి. కొనుగోళ్లు భారీగా పడిపోయాయని అంచనాలు ఉన్నా ధరల్లో మాత్రం తగ్గుదల కానరావడం లేదు. బంగారం భారత దేశ సంస్కృతిలో ఓ భాగం. మిగిలిన దేశాలతో పోల్చుకుంటే భారత్‌లోనే బంగారం వాడకం అధికంగా ఉంటుంది. మరీ ముఖ్యంగా ఆడవాళ్లు బంగారం వైపు ఎక్కువ మొగ్గుచూపుతూ ఉంటారు. అన్ని శుభకార్యాల్లో బంగారానికి పెద్దపీట వేస్తారు. ఏ పని చేసినా బంగారంతో ముడిపడి ఉంటుంది. అలాంటి బంగారం ధరలు గత కొన్ని రోజులనుంచి చుక్కలు చూపిస్తున్నాయి. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర మళ్లీ లక్ష దగ్గరకు చేరింది. బంగారం కొనాలనుకునే వారికి షాక్ ఇచ్చింది. అయితే, గత కొన్ని రోజుల నుంచి వరుసగా పెరుగుతూ పోతున్న బంగారం ధరలు శనివారం స్వల్పంగా తగ్గాయి. హైదరాబాద్ నగరంలో నిన్న 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,300 రూపాయల దగ్గర..10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 99,600 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 74,700 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. నిన్నటితో పోల్చుకుంటే పది



గ్రాముల బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు తగ్గింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 99,590 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,290 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర .. 74,690 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ?మే నెల చివరి వారం వరకు వెండి ధరలు ప్రతీ రోజు ఎంతో కొంత తగ్గుతూ వచ్చాయి. కానీ, జూన్ ప్రారంభం నుంచి వెండి ధరలు పెరుగుతున్నాయే తప్ప తగ్గటం లేదు. నిన్న హైదరాబాద్ నగరంలో 100 గ్రాముల వెండి ధర 10,700 దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,07,000 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు 100 గ్రాముల వెండిపై 10 రూపాయలు, కేజీ వెండిపై 100 రూపాయలు పెరిగింది. 100 గ్రాముల వెండి ధర నేడు 10,710 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ వెండి ధర 1,07,100 దగ్గర ట్రేడ్ అవుతోంది.

# బెడిసికొట్టిన స్నేహబంధం



స్వచ్ఛమైన ప్రేమానురాగాలు, అభిమానం, ఆప్యాయతలే స్నేహానికి పెట్టుబడులు. అది కాదని, పరస్పర స్వార్థ ప్రయోజనాలను ఆశించి చేసే స్నేహబంధం మూణ్నాళ్ల ముచ్చటగానే మిగులుతుంది. ఇందుకు డొనాల్డ్ ట్రంప్ -ఎలాన్ మస్క్‌లను ఉదాహరణగా చెప్పుకోవచ్చు. నిన్నటివరకూ చెట్టాపట్టాలేసుకుని తిరిగిన ఈ స్నేహితులు ఇప్పుడు ఉప్పూనిప్పూలా మారి, ఒకరిపై ఒకరు బహిరంగంగా ఆరోపణలు గుప్పించుకుంటున్నారు.తన మద్దతు లేకుంటే, ఈసారి ట్రంప్ గెలిచేవారు కాదని మస్క్ అంటే, టెస్లా వ్యాపార విస్తరణకోసం మస్క్ ఒత్తిడి తెచ్చారని, తాను అంగీకరించకపోవడంతో ఇప్పుడు తనతో విభేదిస్తున్నారని ట్రంప్ అంటున్నారు. నిజానికి ఈ ఇద్దరి మధ్య గాఢమైన అనుబంధం ఎప్పుడూ లేదు. ఒకప్పుడు ట్రంప్ పేరు చెబితేనే మస్క్ మండిపడేవారు. అధ్యక్ష పదవికి ట్రంప్ సరిపోరని బాహాటంగానే విమర్శించేవారు. ఇదంతా 2016 నాటిమాట. ఆ తర్వాత ట్రంప్ గెలిచే సూచనలు ఉన్నాయని పసిగట్టిన మస్క్, ఆయనకు దగ్గరయ్యారు. ట్రంప్ గెలిచీ గెలవగానే ఆర్థిక సలహా మండలిలో సభ్యుడిగా మస్క్‌ను నియమించారు. అయితే పారిస్ వాతావరణ ఒప్పందంనుంచి అమెరికా తప్పుకోవాలన్న ట్రంప్ నిర్ణయంతో విభేదించారు. ఈ చర్య అమెరికాకు నష్టం కలిగిస్తుందంటూ ప్రకటించి, పదవినుంచి వైదొలగారు.ఐదేళ్ల తర్వాత మరొకసారి వీరి మధ్య స్నేహబంధం చివుళ్లు వేసింది. ఈసారి కూడా స్వార్థ ప్రయోజనాలే అందుకు కారణమయ్యాయి. టెస్లా కంపెనీ విస్తరణ కోసం మస్క్, ఎన్నికల ప్రచారంలో నిధులకోసం ట్రంప్ దగ్గరయ్యారు. ప్రసిద్ధ శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్‌తో మస్క్‌ను పోలుస్తూ ప్రపంచం గర్వించదగిన మేధావులలో ఆయన ఒకరంటూ అప్పట్లో ట్రంప్ చేసిన వ్యాఖ్యలపట్ల మేధావివర్గం ముక్కున వేలేసుకుంది. ఈసారి కూడా ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే మస్క్‌కు కీలకమైన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) నిర్వహణ బాధ్యతలు అప్పజెప్పారు. ప్రభుత్వ వ్యవస్థలో సమూలమైన మార్పులు చేయడం ద్వారా ఖర్చులు తగ్గించడమే ఈ విభాగం లక్ష్యం. ప్రభుత్వ వ్యయాన్ని 2 లక్షల కోట్ల మేరకు తగ్గిస్తానని శపథం బూనిన మస్క్ గత ఆరు నెలల్లోనే వేలాది ఫెడరల్ ఉద్యోగుల పొట్టగొట్టడమే కాకుండా, ఎన్నో ప్రభుత్వ శాఖలను మూసివేయించారు.అయితే అకస్మాత్తుగా డోజ్ పదవికి ఆయన రాజీనామా చేయడం కలకలం సృష్టించింది. అమెరికా చట్టాల ప్రకారం ఎవరికీ 130 రోజులకుమించి ఈ హోదాను ఇవ్వకూడదు. అందువల్లనే మస్క్ వైదొలగుతున్నట్లు అప్పట్లో ప్రచారం జరిగినా, ట్రంప్‌తో పొసగడం లేదని, అందుకే మస్క్ రాజీనామా చేస్తున్నారని అప్పట్లోనే వార్తలు గుప్పుమన్నాయి. అది నిజమేనని తదనంతర పరిణామాలు రుజువు చేశాయి. ట్రంప్ ఇటీవల పట్టుబట్టి తెచ్చిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్' కు నిరసనగా మస్క్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ బిల్లుకు ఇటీవల కాంగ్రెస్ దిగువ సభ ఆమోదం కూడా తెలిపింది. వ్యయ నియంత్రణకోసం డోజ్ పనిచేస్తుండగా, వ్యయాన్ని పెంచే ఈ బిల్లును తీసుకువచ్చినందుకు ఆయన తీవ్రస్థాయిలోనే నిరసన వ్యక్తం చేశారట. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లని మొండిగా వాదించే ట్రంప్ బిల్లును వెనక్కి తీసుకోవడానికి ససేమిరా అంగీకరించకపోవడంతో ఇద్దరికీ మధ్య చెడింది.దీనిపై మస్క్ బహిరంగంగానే తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఈ బిల్లును ఆమోదించినందుకు కాంగ్రెస్ దిగువ సభ సభ్యుల్ని కూడా తప్పుపట్టారు. 'ఇది చాలా చెడ్డ బిల్లు. అయినా ఓటేశారంటే అది మీకే అవమానం' అంటూ విమర్శించారు. ఈ బిల్లు కారణంగా ద్రవ్యలోటు 2.5 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఓపెన్ ఎఐ అనే కృత్రిమ మేధ సంస్థకు, యుఎఇకి మధ్య ఒప్పందాన్ని మస్క్ నిరసించినా, ట్రంప్ పట్టించుకోకపోవడం కూడా ఇద్దరి మధ్య దూరం పెరిగేందుకు కారణమైంది. ప్రస్తుతం ఈ ఇద్దరూ సోషల్ మీడియా వేదికగా ఆరోపణాస్త్రాలు సంధించుకుంటున్నారు.ట్రంప్‌తో విభేదించడంతో మస్క్‌కు చెందిన టెస్లా కంపెనీ మార్కెట్ విలువ 152 బిలియన్ డాలర్ల మేరకు తరిగిపోయింది. ఈ ఇద్దరి మధ్య గొడవల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో జోకులు పేలుతున్నాయి. ట్రంప్- మస్క్‌ల మధ్య 'కాల్పుల విరమణ' కు మోడీ ప్రయత్నించాలంటూ పలువురు నెటిజన్లు సరదాగా చేస్తున్న కామెంట్లు కార్యరూపం దాల్చే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే, స్నేహం ముసుగులో స్వార్థ ప్రయోజనాల కోసం పాకులాడే ఈ ఇద్దరు పెద్ద మనుషులు మళ్లీ ఎప్పుడైనా ఒకటికావచ్చు!

# వాస్తవాలు తెలుసుకోని 'పటేల్ వారసులు'

"నేను కశ్మీర్‌కు చేయగలిగింది చేశాను. కశ్మీరుకు సంబంధించి విధానపరమైన అభిప్రాయ భేదాలు మీకూ నాకూ లేవు. అయినా దురదృష్టవశాత్తూ మనకింద ఉన్నవారు మీకూ నాకూ మధ్య పెద్ద అగాధాలు ఉన్నాయని భావిస్తున్నారు" (సర్దార్ పటేల్ నెహ్రూకు రాసిన ఉత్తరం. అక్టోబర్ 8, 1947 నేషనల ట్రస్ట్ (2010) పుస్తకం నుంచి) పండిట్ నెహ్రూ నాటి దేశ రాజకీయాలనే కాదు, ప్రపంచ రాజకీయాలనే శాసించారు.పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మరణించినప్పుడు అటల్ బిహారీ వాజ్‌పేయీ అర్పించిన నివాళి ఈ విధంగా ఉంది"ఒక కల విచలితమైంది. ఒక పాట మూగబోయింది. ఒక జ్వాల అనంతంలో కలిసిపోయింది. భయం, ఆకలీ లేని ఒక ప్రపంచపు కల అది. ఇటు గీతా సారాన్ని ప్రతిధ్వనించే గీతం అది. అటు రోజా పువ్వు వెదజల్లే పరిమళం అది. ఎదురైన ప్రతి చీకటితో పోరాడుతూ, వెలుగు లీనుతూ, ప్రతి రాత్రీ మేల్కొని మండుతూ ఉన్న దీపం అది. మాకు దారి చూపుతూనే ఒకనాటి ఉదయం నిర్వాణం చెందింది. మరణం తప్పదు.భౌతిక శరీరం తాత్కాలికం. ఆ బంగరు శరీరం నిన్న గంధపు చెక్కల మధ్య మాయమైంది. కానీ, ఆ మృత్యువు ఎందుకంత తొందరపడింది? స్నేహితులంతా నిద్రలో ఉన్నప్పుడు, పహరా కాస్తున్న వారు ఒకింత మగతగా ఉన్నప్పుడు జీవితంలో మాకు ఎంతో విలువైన ఆ బహుమతిని నిర్దాక్షిణ్యంగా లాక్కుపోయిందే? భరతమాత విషాదంలో మునిగిపోయి ఉంది. తన ముద్దుల బిడ్డను, ప్రియతమ రాకుమారుణ్ణి ఆమె ఈ రోజు కోల్పోయింది. తన అనుచరుణ్ణి, తన సహచరుణ్ణి కోల్పోయానని.. మానవత్వం ఈ రోజు ఖిన్న వదనంతో ఉంది. తన పరిరక్షకుడు ఇక లేడని.. శాంతి ఈ రోజు సహనం కోల్పోయింది.అణగారిన బతుకులకు అండ లేకుండా పోయింది.సామాన్యుడి కళ్లలో వెలుగులు ఆరిపోయాయి. తెరపడిపోయింది. ప్రపంచ రంగ స్థలం మీది నుంచి ముఖ్యమైన నటుడు తన చివరి పాత్ర పోషించి, ప్రేక్షకుల ముందు సెలవు తీసుకుని నిష్క్రమించాడు". అటల్ బిహారీ వాజ్‌పేయీ స్వయంగా కవి. భావోద్వేగంలో ఆయన చెప్పిన ఈ మాటలు కేవలం ఆనవాయితీగా చెప్పిన పొడి మాటలు కావు. గుండె లోతుల్లోంచి తన్నుకుని వచ్చినవని తెలుస్తూనే ఉంది. పార్టీలు వేరైనా, రాజకీయంగా భేదాభిప్రాయాలున్నా ఒక మహా మనిషి కనుమరుగైనప్పుడు ఆయన వ్యక్తిత్వాన్ని నిజాయితీగా వ్యక్తీకరించాలి.



# యూకేకు చేరుకున్న టీమిండియా

ఇంగ్లండ్‌తో జరిగే 5 వన్డేల సిరీస్ కోసం శనివారం టీమిండియా యూకేకు చేరుకుంది. తొలి మ్యాచ్ జూన్? 20న లీడ్స్?లో జరగనుంది. రెండు నెలల పాటు ఈ సిరీస్ కొనసాగనుంది. సిరీస్? కోసం శుక్రవారం రాత్రి ముంబయి నుంచి భారత ప్లేయర్లు యూకేకు బయలుదేరారు. ఆటగాళ్లు యూకేకు చేరుకున్న వీడియోను బీసీసీఐ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ సిరీస్? 2025-27 ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్? సైకిల్?లో జరగనుంది.శుభ్?మన్ గిల్? సారథ్యంలో టీమిండియా భారీలోకి దిగుతోంది. టెస్ట్ ఫార్మాట్?కు రోహిత్?, కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో ఇద్దరు దిగ్గజాలు లేకుండా? తొలిసారి టీమిండియా టెస్ట్ సిరిస్ ఆడబోతోంది. దీంతో యువ ఆటగాళ్లు ఎలా ఆడతారో అన్న ఉత్కంఠ క్రికెట్ అభిమానుల్లో నెలకొంది. అయితే రోహిత్?, కోహ్లీ ఫ్యాన్స్ మాత్రం తమ ఇష్టమైన ప్లేయర్ లేకపోవడంతో నిరాశకు గురవుతున్నారు.సిరీస్? షెడ్యూల్? ఇవే!మొదటి టెస్ట్ - జూన్? 20, వేదిక హెడింగ్లీ, లీడ్స్రెండో టెస్ట్ - జూలై 2-6, వేదిక ఎడ్జ్?బస్టన్, బర్మింగ్?హామ్?మూడో టెస్ట్ - జూలై 10-14, వేదిక లార్డ్స్, లండన్?నాలుగో టెస్ట్ - జూలై 23-27, వేదిక ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్?ఐదో టెస్ట్ - జూలై 31- ఆగస్ట్ 4 వేదిక కెన్నింగ్టన్? ఓవల్?,లండన్?

# వెస్టిండీస్‌పై ఇంగ్లండ్ ఘన విజయం

**• మొదటి టీ20లో**

**21పరుగుల తేడాతో గెలుపు**



వెస్టిండీస్‌తో మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌ను ఇంగ్లాండ్ అద్భుతంగా ప్రారంభించింది. ఈ మ్యాచ్‌లో పవర్‌ఫుల్ బ్యాటింగ్‌తో కెప్టెన్ జోస్ బట్లర్ మ్యాజిక్ చేశాడు. చెస్టర్-లే-స్ట్రీట్‌లో జరిగిన మొదటి టీ20 మ్యాచ్‌లో జోస్ బట్లర్ 59 బంతుల్లో 96 పరుగులు చేశారు. అతను కేవలం 25 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఆరు ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాదాడు. బట్లర్ సెంచరీ చేయలేకపోయి నప్పటికీ, అతని మెరుపు ఇన్నింగ్స్ ఇంగ్లాండ్‌ను విజయతీరాలకు చేర్చింది. టాస్ గెలిచిన ఇంగ్లాండ్ జట్టు మొదట బ్యాటింగ్ చేసింది. ఆరు వికెట్లు కోల్పోయి వెస్టిండీస్‌కు 188 పరుగులు లక్ష్యాన్ని నిర్దేశించింది. లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన వెస్టిండీస్ జట్టు 167/9 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లాండ్ ఈ మ్యాచ్‌లో 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. బ్యాటింగ్‌తో కెప్టెన్ అదిరిపోయే ఇన్నింగ్స్ ఆడితే ఇంగ్లాండ్ స్పిన్నర్ లియామ్ డాసన్ బంతితో ప్రత్యర్థులను వణికించాడు. విజయంలో కీలక పాత్ర పోషించాడు. తన స్పెల్‌లో కేవలం 20 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీశాడు. స్పిన్ మాయాజాలంతో మలుపు తిప్పిన డాసన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' వరించింది. బట్లర్ అద్భుతమైన ఇన్నింగ్స్, లియామ్ డేంజరస్ బౌలింగ్‌తో ఇంగ్లాండ్ 21 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్‌లో 1-0 ఆధిక్యాన్ని సాధించింది.ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ జట్టు ప్రారంభం చాలా పేలవంగా మొదలైంది. రెండో ఓవర్లోనే బెన్ డకెట్ అవుట్ అయ్యాడు. ఆ తర్వాత బట్లర్, జేమీ స్మిత్ మధ్య మంచి భాగస్వామ్యం ఏర్పడింది. ఇద్దరూ కలిసి పరుగులు పెంచడానికి ప్రయత్నించారు, కానీ మోతీ తన స్పెల్ తో ఇంగ్లండ్‌ను దెబ్బతీశాడు. గుడాకేష్ మోతీ అద్భుతమైన బౌలింగ్ చేశాడు. అతని స్పెల్‌లో పరుగులు కోసం ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ తీవ్రంగా శ్రమించారు. అతని బౌలింగ్‌లో ఒక్క బౌండరీ కూడా కొట్టలేకపోయారు అంటే అతను చేసిన అద్భుతం ఏంటో అర్థమవుతుంది. ఏడో ఓవర్ వరకు జాగ్రత్తగా ఆచితూచి ఆడిన ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ తర్వాత గేర్ మార్చే ప్రయత్నం చేశారు. ఎనిమిదో ఓవర్లో రోమారియో షెపర్డ్ బౌలింగ్ స్మిత్ అవుట్ అయ్యాడు. ఓవైపు తరచూ వికెట్లు పడుతున్నా , జోస్ బట్లర్ కాన్‌సెంట్రేషన్ మాత్రం కోల్పోలేదు. ధాటిగా ఆడుతూ 25 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. 12వ ఓవర్ వచ్చేసరికి ఇంగ్లాండ్ పవర్ హిట్టర్లందరూ కరేబియన్ బౌలర్ల చేతిలో పెవిలియన్ చేరారు. హ్యారీ బ్రూక్‌ను రోస్టన్ ఛేజ్ ఔట్ చేయగా, టామ్ బాంటన్‌ను ఆండ్రే రస్సెల్ ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేశాడు. అప్పుడు ఇంగ్లాండ్ స్కోరు 116 పరుగులు, 4 వికెట్లు కోల్పోయింది. ఇక్కడి నుంచి బట్లర్ తన ఇన్నింగ్స్‌ను వేగవంతం చేశాడు. అతను షెపర్డ్ బంతిని అద్భుతంగా రివర్స్-స్వెట్ చేసి ఫోర్ కొట్టాడు. దీంతో 96 పరుగులకు చేరుకున్నాడు, సెంచరీ అవుతుందని అంతా అనుకన్నారు. కానీ అల్జారీ జోసెఫ్ అతన్ని ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేయడంతో సెంచరీ చేయకుండానే బట్లర్ ఇన్నింగ్స్ ముగిసింది. అతను షార్జాలో 2021 ప్రపంచ కప్ తర్వాత తన మూడో టీ20 సెంచరీని కోల్పోయాడు. 189 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన వెస్టిండీస్ జట్టు ప్రారంభంలో చాలా దూకుడుగా కనిపించింది. స్పిన్నర్స్ రంగంలోకి దిగడంతో వారి ఇన్నింగ్స్ కుప్పకూలింది. ఇంగ్లాండ్ అత్యంత ప్రభావవంతమైన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ లియామ్ డాసన్ వెస్టిండీస్‌పై నాలుగు ఓవర్లలో కేవలం 20 పరుగులు ఇచ్చి 4 కీలక వికెట్లు తీశాడు. అతను వెస్టిండీస్ బ్యాటింగ్‌ను పూర్తిగా దెబ్బతీశాడు. అతనితో పాటు ఇతర బౌలర్లు కూడా మంచి లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేశారు, ఫలితంగా వెస్టిండీస్ జట్టు 167/9 పరుగులు చేసి ఆలౌట్ అయింది.

# నార్వే చెస్ టోర్నీ ఛాంపియన్‌గా కార్ల్‌సన్



నార్వే చెస్ 2025 టోర్నమెంట్‌లో ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ చివరి రౌండ్‌లో ఊహించని రీతిలో ఓటమి చెందడం వల్ల మూడో స్థానానికే పరిమితయ్యాడు. దీంతో ప్రపంచ నంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్ తన చివరి రౌండ్‌లో గెలిచిన టైటిల్?ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఉత్కంఠగా జరిగిన పదో రౌండ్‌లో గుకేశ్‌కు తీవ్ర నిరాశనే మిగిల్చింది. తొమ్మిదో రౌండ్ వరకు గుకేశ్ 14.5 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. టైటిల్ రేసులో ఉన్న గుకేశ్ పదో రౌండ్‌లో ఫాబియానో కరువానా (అమెరికా)తో తలపడ్డాడు. నువ్వా నేనా అన్నట్లు సాగిన ఈ రౌండ్‌లో చివరి క్షణాల్లో గుకేశ్ ఓడిపోయాడు. దీంతో మూడో స్థానానికి పరిమితమయ్యాడు. అగ్రస్థానంలో ఉన్న కార్ల్‌సన్ చేతిలో అర్జున్ ఓడిపోయాడు.ఇక మహిళల విభాగంలో కోనేరు హంపి కూడా మూడో స్థానంతోనే టోర్నీని ముగించింది. తొమ్మిదో రౌండ్‌లో లీ టింగ్‌జీ (చైనా) చేతిలో ఓడి 13.5 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. చివరి రౌండ్‌లో వెన్‌జున్ (చైనా)తో హంపి క్లాసికల్ గేమ్‌ను డ్రా చేసుకుంది. అయితే ఆర్మగెడినో విభాగంలో హంపి విజయం సాధించింది. దీంతో హంపి ఖాతాలో 15 పాయింట్లు వచ్చి చేరాయి. అగ్రస్థానంలో ఉన్న అనా ముజ్‌చుక్ (ఉక్రెయిన్, 16.5), వైశాలితో జరిగిన క్లాసికల్ గేమ్‌ను డ్రా చేసుకోవడం వల్ల టైటిల్‌ను సొంతం చేసుకుంది. చివరి రౌండ్‌లో పుంజుకున్న చైనా క్రీడాకారిణి లీ టింగ్‌జీ (16) రెండో స్థానం సాధించింది.

# ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం అంటే నాకెంతో గౌరవం

**ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిషెల్ స్టార్క్**



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ కు దుమ్మా కొట్టడంపై ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిషెల్ స్టార్క్ మనసులోని మాటలను బయట పెట్టాడు. తన నిర్ణయాన్ని సమర్థించుకున్నాడు. గతనెల రెండో వారంలో భారత్, పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో వారం రోజులపాటు ఐపీఎల్ ను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. వారం తర్వాత అంటే మే 18 నుంచి ఐపీఎల్ స్టార్ట్ కాగా, చాలామంది విదేశీ ప్లేయర్లు తాము ప్రాతినిథ్యం వహిస్తున్న ఆయా జట్ల ట్రైనింగ్ సెషన్లకి చేరుకున్నారు. అయితే కొంతమంది విదేశీ ప్లేయర్లు మాత్రం బ్రేక్ తర్వాత ఇండియాకు రాలేదు. తమ స్వదేశంలోనే ఉండిపోయారు. అలాంటి వారిలో ఆస్ట్రేలియాకు చెందిన స్టార్క్ తోపాటు జాక్ ఫ్రేజర్ మెక్ గర్క్ తదితరులు ఉన్నారు. తాజాగా ఐపీఎల్ రీ స్టార్ట్ కు తను రాకపోవడం వెనకాల కారణాన్ని స్టార్క్ బయట పెట్టాడు. ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఉండటంతో తన మనసు రెడ్ బాల్ పైకి మళ్ళిందని, అందుకే ఇండియాకు తిరిగి రాలేదని చెప్పుకొచ్చాడు. లాస్ట్ ఎడిషన్ ఫైనల్లో భారత్ ను ఓడించిన ఆసీస్.. ఈసారి డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగుతోంది. ఇక ఐపీఎల్ రీ స్టార్ట్ తర్వాత తను తిరిగి రాకపోవడానికి కట్టుబడి ఉన్నానని స్టార్క్ తెలిపాడు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో సరైన సమచారం లేకుండా తిరిగి రావడం కరెక్టు కాదని భావించినట్లు వెల్లడించాడు. ఇప్పటికీ దీనికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నాడు. మరోవైపు ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఈనెల 11 నుంచి లార్డ్స్ మైదానంలో జరుగుతుంది. డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాతో తలపడుతుంది. అయితే ఆసీస్ జట్టులోనే జోష్ హేజిల్ వుడ్ మాత్రం ఐపీఎల్ రీ స్టార్ట్ అయ్యాక తిరిగి వచ్చాడు. తను ప్రాతినిథ్యం వహిస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మెయిడిన్ టైటిల్ గెలవడంలో కీలకపాత్ర పోషించాడు. ఇక ఐపీఎల్ రీస్టార్ట్ కు రాకపోవడం, టోర్నీ నుంచి తప్పుకోవడం లాంటిది కాదని స్టార్క్ అన్నాడు. తననెంతో ఆదరించిన ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం అంటే తనకెంతో గౌరవమని చెప్పాడు. అయితే కొంతమంది ప్లేయర్ ఐపీఎల్ యాక్షన్ లో ఎంపికయ్యాక, టోర్నీ ప్రారంభానికి ముందు తప్పుకున్నారని, తాను అలాంటి వాడిని కాదని చెప్పుకొచ్చాడు. అయితే ఈ విషయాన్ని ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ హేరీ బ్రూక్ ను ఉద్దేశించే అన్నట్లు పలువురు భావిస్తున్నారు. తను గత రెండేళ్లుగా ఐపీఎల్ యాక్షన్ లో పేరు నమోదు చేసుకుని, వేలంలో అమ్ముడు పోయాక, టోర్నీ నుంచి తప్పుకున్నాడు. దీంతో అతనిపై ఈసారి బీసీసీఐ కొరడా ఝుళిపించి, నిషేధం కూడా విధించింది. అయితే తను బ్రూక్ మాదిరిగా చేయలేదని స్టార్క్ సంజాయిషీ ఇచ్చాడు. ఇక ఐపీఎల్లో ఆడిన మ్యాచ్ ల మేరకే డబ్బులు వస్తాయని సమాచారం. దీంతో స్టార్క్ కు తన రెమ్యునరేషన్ లో ఆ మేరకు కోత పడుతుందని తెలుస్తోంది. దీంతో తనకు లభించిన దానితోనే సంతృప్తి పడతానని స్టార్క్ ఈ సందర్భంగా చెప్పుకొచ్చాడు.

# శ్రేయస్ అయ్యర్‌కు జాక్‌పాట్!



ఐపీఎల్ 2025 సీజన్ ఫైనల్లో పంజాబ్ కింగ్స్ ఓడినా.. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఉన్నతాధికారులు ఫిదా అయినట్లు తెలుస్తోంది. భవిష్యత్తులో టీమిండియా కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ పేరును కూడా పరిశీలించాలని బీసీసీఐ అధికారులు చర్చించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అతి త్వరలోనే శ్రేయస్ అయ్యర్‌కు టెస్ట్ టీమ్‌లో కూడా చోటు దక్కుతుందని, భవిష్యత్తులో మూడు ఫార్మాట్లలో టీమిండియా కెప్టెన్‌గా అతను వ్యవహరించే అవకాశం ఉందని క్రికెట్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది.ఇప్పటికే చాలా మంది మాజీ క్రికెటర్లు శ్రేయస్ అయ్యర్‌కు టీమిండియాను నడిపించే సత్తా ఉందని అభిప్రాయపడ్డారు. ఐపీఎల్‌లో మూడు వేర్వేరు జట్లను ఫైనల్ చేర్చిన ఏకైక సారథి శ్రేయస్ అయ్యర్. ఢిల్లీ క్యాపిటల్స్‌తో పాటు కేకేఆర్, పంజాబ్ కింగ్స్‌ను అయ్యర్ ఫైనల్ చేర్చాడు. కేకేఆర్‌కు టైటిల్ కూడా అందించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలం ముంగిట కేకేఆర్‌ను అయ్యర్ వదిలేయడంతో పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. కెప్టెన్‌గా అవకాశం ఇచ్చింది. రికీ పాంటింగ్ పర్యవేక్షణలో శ్రేయస్ అయ్యర్ దుమ్మురేపాడు. అటు బ్యాటర్‌గా.. ఇటు కెప్టెన్‌గా సత్తా చాటాడు. ఐదుగురు అనామక ఆటగాళ్లతో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ చేర్చాడు.దురదృష్టవశాత్తు ఫైనల్లో శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్‌లో విఫలమవ్వడంతో పంజాబ్‌కు ఓటమి తప్పలేదు. అయినా ఆఖరి బంతి వరకు ఆ జట్టు పోరాడి 6 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఫైనల్లోనూ అయ్యర్ కెప్టెన్సీ అందర్నీ ఆకట్టుకుంది. ముఖ్యంగా జోష్‌లో ఉన్న ఆర్‌సీబీ బ్యాటర్లను కట్టడి చేసిన విధానం అందరికీ నచ్చింది. ఈ క్రమంలోనే శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీపై జోరుగా చర్చ సాగుతోంది. ఇంగ్లండ్ పర్యటనలో శుభ్‌మన్ గిల్ తేలిపోతే.. అయ్యర్‌కు అవకాశం దక్కనుంది. ప్రస్తుతం భారత్.. మూడు ఫార్మాట్లకు వేర్వేరు కెప్టెన్లను నియమించింది. టీ20ల్లో సూర్యకుమార్ యాదవ్, వన్డేల్లో రోహిత్ శర్మ, టెస్ట్‌ల్లో శుభ్‌మన్ గిల్ భారత జట్టును నడిపిస్తున్నారు. వాస్తవానికి భారత్ జట్టు మూడు ఫార్మాట్లకు వేర్వేరు కెప్టెన్ల విధానానికి వ్యతిరేకంగా ఉంటుంది. రోహిత్ శర్మ పూర్తిగా రిటైర్మెంట్ ప్రకటించకపోవడంతో వేర్వేరు కెప్టెన్లను నియమించింది. భవిష్యత్తులో ఒక్కడే మూడు ఫార్మాట్లను నడిపించే ఛాన్స్ ఉంది. అది శ్రేయస్ అయ్యర్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. ఇప్పటికే అయ్యర్.. తన కెప్టెన్సీతో యువ ఆటగాళ్లను ఆకట్టుకుంటున్నాడు. ప్లేయర్ల కెప్టెన్‌గా ప్రశంసలు అందుకున్నాడు.

# మరోసారి సత్తా చాటిన జ్యోతి యర్రాజీ

**• గోల్డ్ మెడల్ సాధించిన తెలుగు తేజం**

తెలుగు తేజం, భారత హర్డిల్ క్వీన్ జ్యోతి యర్రాజీ మరోసారి సత్తా చాటింది. తైవాన్ అథ్లెటిక్స్ ఓపెన్-2025లో బంగారు పతకం సాధించింది. శనివారం జరిగిన 100 మీటర్ల హర్డిల్స్ ఫైనల్లో జ్యోతి 12.99 సెకన్లలో రేసును పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచింది. చివరి రెండు హర్డిల్స్ వరకు వెనుకంజలో ఉన్న జ్యోతి యర్రాజీ రెప్పపాటు సమయంలో అందరినీ దాటుకుంటూ వచ్చి విజేతగా నిలిచింది. ప్రస్తుతం జ్యోతి యర్రాజీ రేసుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. బంగారు పతకం సాధించిన జ్యోతి యర్రాజీకి తెలుగు రాష్ట్రాల ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేశారు.జ్యోతితో పాటు పూజ, తేజస్ శిర్సే, అబ్దుల్లా అబూబాకర్ బంగారు పతకాలు సాధించారు. పురుషుల 110 మీటర్ల హర్డిల్స్ రేసును తేజస్ శిర్సే 13.52 సెకన్లలో పూర్తి చేసి పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నాడు. ఇది అతని కెరీర్ బెస్ట్ టైమింగ్ కావడం విశేషం. పురుషుల ట్రిపుల్ జంప్‌లో అబ్దుల్లా అబూబాకర్ తన మూడో ప్రయత్నంలో 16.21 మీటర్లు దూకి బంగారు పతకం గెలిచాడు. మహిళల 1500 మీటర్ల రన్నింగ్ ఈవెంట్‌లో పూజ 4:11.65 సెకన్ల టైమింగ్‌తో అగ్రస్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. ప్రస్తుతం భారత్ ఖాతాలో నాలుగు బంగారు పతకాలు చేరాయి. ఈ మెడల్స్ సంఖ్య పెరిగే అవకాశం ఉంది.జ్యోతి యర్రాజీ సూపర్ ఫామ్‌లో ఉంది. ఇటీవల సౌత్‌కొరియా వేదికగా జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లోనూ జ్యోతి యర్రాజీ గోల్డ్ మెడల్ సాధించింది. ఈ టోర్నీలో 100 మీటర్ల హర్డిల్స్‌ను జ్యోతి యర్రాజీ 12.96 సెకన్లలోనే పూర్తి చేసింది.కేరళ వేదికగా ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన నేషనల్ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్ 2025 పోటీల్లోనూ జ్యోతి యర్రాజీ బంగారు పతకం సాధించింది. ఫిబ్రవరిలో ఉత్తరాఖండ్ వేదికగా జరిగిన నేషనల్ గేమ్స్‌లోనూ జ్యోతి యర్రాజీ 100 మీటర్ల హర్డిల్స్‌తో పాటు 200 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకాలు గెలిచింది.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పూరీ- విజయసేతుపతి చిత్రానికి విచిత్రమైన టైటిల్.. షూటింగ్ ఎప్పుడు అంటే.



కొన్నాళ్లుగా ఫ్లాపులతో సతమతం అవుతున్న పూరీ జగన్నాథ్ ఇప్పుడు టాలెంటెడ్ హీరో విజయ్ సేతుపతితో కలిసి ఓ ప్రాజెక్ట్ చేసేందుకు సిద్ధమయ్యాడు. ఈ సినిమాను చాలా పకడ్బందీగా ఎలా అయినా హిట్టు కొట్టాలని గట్టిగానే ప్లాన్ చేసారు పూరీ జగన్నాథ్. కొద్ది రోజులుగా ఈ సినిమాకు సంబంధించి అనేక రకాల వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తూ ఉన్నాయి. ఈ సినిమాలో టబు, రాధిక ఆప్టే వంటి హీరోయిన్లు నటించబోతున్నారు అంటూ వార్తలు రాగా, ఆ తర్వాత రాధికా ఆప్టే స్థానంలో నటి నివేదా థామస్ నటించనున్నట్లు ప్రచారం జరిగింది. వీటిపై ఇంతవరకు ఎలాంటి క్లారిటీ లేదు.ఇక ఈ సినిమా షూటింగ్ కోసం హైదరాబాద్ , చెన్నైలలో లొకేషన్లను వెతుకుతున్నారట. ఈ సినిమా షూటింగ్ జూన్ చివరి వారంలో ప్రారంభమవుతుందని తెలుస్తుంది. విజయ్ సేతుపతి, దర్శకుడు పూరి జగన్నాథ్ కలిసి నటిస్తున్న మొదటి చిత్రం కాగా, ఈ మూవీ హిట్ కావడం పూరీ జగన్నాథ్‌కి చాలా అవసరం. ఈ సినిమాపైనే పూరీ భవితవ్యం ఆధారపడి ఉంటుంది. ఏమాత్రం తేడా కొట్టి బెడిసి కొట్టినా కూడా పూరి జగన్నాథ్ కెరీర్ అంధకారంలో పడడం ఖాయం. అందుకే ఈ మూవీని ఒళ్లు దగ్గర పెట్టుకొని చిత్రీకరించనున్నాడు.పూరి జగన్నాథ్ తనదైన శైలిలో, ఓ సరికొత్త కథాంశంతో ఈ చిత్రాన్ని పూర్తిస్థాయి మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దుతాడని తెలుస్తుంది. విజయ్ సేతుపతి ఇమేజ్‌కు తగ్గట్టుగా ఆయన పాత్రను పవర్‌ఫుల్‌గా డిజైన్ చేసినట్లు సమాచారం. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ ఈ చిత్రాన్ని నిర్మించనుండగా, ఇప్పటికే నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక పూర్తయినట్టు తెలుస్తుంది. తొలి షెడ్యూల్‌లో విజయ్ సేతుపతితో పాటు ప్రధాన తారాగణం అంతా పాల్గొననున్నారు. ఈ సినిమాలో కన్నడ నటుడు దునియా కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమాను ఏకకాలంలో విడుదల చేయనున్నారు. అయితే ఈ మూవీకి 'బెగ్గర్' అనే టైటిల్ ముందుగా అనుకున్నారు..ఇప్పుడు 'భవతీ భిక్షాందేహి' అనే టైటిల్ పరిశీలిస్తున్నారని తెలుస్తుంది. మూవీ టైటిల్ చూస్తుంటే బిచ్చగాడు మూవీ తరహాలో ఈ మూవీ ఉంటుందా అని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# కుబేర' డబ్బింగ్ షురూ చేసిన నాగార్జున




టాలీవుడ్ క్లాసిక్ చిత్రాల దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం కుబేర . తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో మల్టీ లింగ్వెల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్‌అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు, ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచాయి. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి కొత్త అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమా విడుదలకు ఇంకా 13 రోజులే ఉండడంతో శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది చిత్రయూనిట్.మరోవైపు ఈ సినిమా డబ్బింగ్ పనులు జెట్‌స్పీడ్‌లో జరుగుతుండగా.. నాగార్జున తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్ పనులను మొదలుపెట్టినట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. దీనికి సంబంధించిన ఒక పోస్ట్ ను కూడా విడుదల చేసింది. ఇందులో నాగార్జునతో పాటు డబ్బింగ్ స్టూడియోలో శేఖర్ కమ్ములఉన్నారు.

# 2026-2027లో రానున్న ఆ రెండు సినిమాలపైనే అందరి దృష్టి..!



ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో భారీ బడ్జెట్ చిత్రాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్నాయి. ప్రతి సినిమా కూడా రికార్డులని బ్రేక్ చేసేలా చిత్రీకరించబడుతుంది. అయితే పురాణేతిహాసం 'రామాయణం' ఆధారంగా 'దంగల్' ఫేం నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న రామాయణం -1, రామాయణం -2 చిత్రాలపై అందరిలో చాలా ఆసక్తి నెలకొంది. అందుకు కారణం ఇందులో బిగ్గెస్ట్ స్టార్స్ నటిస్తుండడం. ఇందులో రావణాసురుడి పాత్ర పోషిస్తున్న యష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండడం విశేషం. దాదాపు ఈ చిత్రాలని రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రూపొందిస్తున్నట్టు టాక్.రావణాసురుడి పాత్ర ప్రేక్షకులకి పిచ్చెక్కించనుందని అంటున్నారు. ఇప్పటికే 70రోజుల పాటు రావణాసురుడి పాత్రపై చిత్రీకరణ సాగినట్టు వార్తలు రావడంతో రాముడు, లక్ష్మణుడు, సీతల పాత్రకి సంబంధించిన సన్నివేశాలు కూడా దాదాపు పూర్తైనట్టు తెలుస్తుంది. ఇక ఇందులో కునాల్ కపూర్ ఇంద్రదేవుని పాత్ర పోషిస్తున్నాడు. ఈ మధ్య రావణ్, ఇంద్ర దేవుని మధ్య పోరాటంకి సంబంధించిన సన్నివేశాలు కూడా చిత్రీకరించారు. ఈ చిత్రంలో రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తుండగా, సన్నీడియోల్ ఆంజనేయుడి పాత్రను పోషిస్తున్నారు. 2026 దీపావళికి తొలి భాగం రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నారు మేకర్స్.ఇక రెండో భాగం 2027లో విడుదల కానుంది. అయితే రామాయణంకి సంబంధించి అనేక సీరియల్స్, సినిమాలు వచ్చాయి. అయితే ఎన్నిసార్లు రామాయణం వచ్చిన ప్రజలు ఆదరిస్తూనే ఉన్నారు. ప్రభాస్ నటించిన ఆదిపురుష్ మాత్రం కాస్త తేడా కొట్టింది. ఈ సినిమాలో చేసిన తప్పులు నితీష్ చేయకుండా రామాయణం చిత్రాలని టెక్నాలజీని సద్వినియోగం చేసుకుంటూ అవెంజర్స్, అవతార్ రేంజులో తెరకెక్కించాలని అభిమా నులు కోరుకుంటున్నారు. రామాయణంలో ఎన్నో కథలు ఉంటాయి. ఒక్కొక్కరు ఒక్కో కథని బేస్ చేసుకొని సినిమాలు తీస్తుంటారు. ఇప్పుడు నితీష్ దేనిని బేస్ చేసుకొని సినిమాలు తీస్తున్నాడనేది ప్రస్తుతం సస్పెన్స్‌గా మారింది. రావణ- రాముడి పోరాటాలు, యుద్ధాలపైనా? ఏమోషన్స్ పైనా? అనేది తెలియాలంటే కొద్ది రోజులు వేచి చూడక తప్పదు.

# ఓజీ సెట్స్‌లో పవన్‌కల్యాణ్‌ను కలిసిన అర్జున్ దాస్.. ఫొటోలు వైరల్



టాలీవుడ్ కథానాయకుడు పవన్‌కల్యాణ్ ఒకవైపు డిప్యూటీ సీఎంగా తన విధులు నిర్వర్తిస్తునే మరోవైపు సినిమాలపై కూడా ప్రత్యేకంగా దృష్టిపెడుతున్నారు. సాధ్యమైనంత తొందరలో తన సినిమాలను పూర్తిచేయాలనే సంకల్పంతో ఉన్నారు. ఇప్పటికే హరిహర వీరమల్లును విడుదలకు సిద్ధం చేసిన పవన్ ప్రస్తుతం 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్) సినిమాను కూడా కంప్లీట్ చేసే పనిలో పడ్డాడు. ఇటీవల షూటింగ్ ప్రారంభించిన ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమాలో తమిళ నటుడు అర్జున్ దాస్ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ షూటింగ్‌లో పాల్గోన్న అర్జున్ దాస్ తాజాగా పవన్ కళ్యాణ్‌తో దిగిన ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్నాడు.పవన్‌కల్యాణ్ గారూ, మీతో కలిసి పనిచేయడం నాకు దక్కిన గొప్ప గౌరవం. మీతో పనిచేసిన ప్రతి రోజునూ నేను ఎప్పటికీ మర్చిపోలేను. మీరు ఎంత బిజీగా ఉన్నా, షూటింగ్ సమయంలో నా కోసం సమయం కేటాయించి నాతో మాట్లాడినందుకు ధన్యవాదాలు. మన సంభాషణలను నేను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను. సర్, మీతో మళ్ళీ కలిసి పనిచేసే అవకాశం వస్తుందని ఆశిస్తున్నాను అంటూ అర్జున్ దాస్ ఈ ఫొటోలను ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ రాసుకోచ్చాడు.

# ఉత్కంఠగా ఆది సాయికుమార్ 'శంబాల' టీజర్




టాలీవుడ్ యువ కథానాయకుడు ఆది సాయికుమార్ నటిస్తున్న తాజా చిత్రం 'శంబాల.. ఏ మిస్టిక్ వరల్డ్' యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్న ఈ సూపర్ నాచురల్ హారర్ థ్రిల్లర్‌లో అర్చన అయ్యర్, స్వాసిక్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా నుంచి టీజర్‌ను తాజాగా విడుదల చేసింది చిత్రయూనిట్.ఈ విశ్వంలో అంతుపట్టని రహస్యాలు ఎన్నో ఉన్నాయి. సైన్స్‌కు సమాధానందొరకనప్పుడువాటిని మూఢమ్మకం అంటుంది. అదే సమాధానం దొరికితే అదే తన గొప్పతనం అంటుంది అనే డైలాగ్‌తో ఈ టీజర్ స్టార్ట్ అవుతుంది. అనంతరం ఆకాశం నుంచి ఒక ఉల్క లాంటి రాయి కిందికి వచ్చి ఒక ఊరిలో పడుతుంది. అయితే అది పడిన తర్వాత నుంచి ఆ ఊరిలో ప్రజలు వింతగా ప్రవర్తిస్తుంటారు. అయితే దాని వెనుక ఉన్న రహస్యం ఏంటీ అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. ఆది సాయికుమార్ ఈ చిత్రంలో భౌగోళిక శాస్త్రవేత్తగా ఓ ఛాలెంజింగ్ పాత్రలో కనిపించనున్నారు.

# టాలీవుడ్ కష్టాలకు పరిష్కారం: ప్రత్యేక కమిటీ ఏర్పాటు




తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నెలకొన్న సమస్యలకు సంబంధించి టాలీవుడ్ ఇటీవల తరచుగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సమస్యలను పరిష్కారించడానికి 30 మంది సభ్యులతో కూడిన ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తాజాగా ప్రకటించింది. ఈ కమిటీలో నిర్మాతలతో పాటు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల రంగాల నుంచి సభ్యులున్నారు. ఈ కమిటీకి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్ ఛైర్మన్‌గా వ్యవహరించనుండగా, ఛాంబర్ సెక్రటరీ దామోదర ప్రసాద్ కన్వీనర్‌గా ఉండనున్నట్లు తెలిపారు. నిర్మాతల విభాగం తరపున దామోదర ప్రసాద్, దిల్ రాజు, ప్రసన్నకుమార్, సి.కల్యాణ్, రవికిషోర్, రవి శంకర్, నాగవంశీ, దానయ్య, స్వప్నదత్, సుప్రియ. సభ్యులు ఉండనున్నారు.గత నెల మే 30న విశాఖప ట్నంలో జరిగిన తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఈ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు ఫిల్మ్ ఛాంబర్ ప్రకటించింది. ఈ కమిటీ ఇండస్ట్రీలో ప్రస్తుతం ఉన్న సమస్యలపై చర్చించి త్వరలోనే పరిష్కార మార్గాలను చూపనున్నట్లు తెలుస్తుంది

# శివయ్యా' డైలాగ్ ట్రోలింగ్‌పై స్పందించిన మంచు విష్ణు



మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న డ్రీమ్ ప్రాజెక్టు 'కన్నప్ప' ఈ నెల 27న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వరుస ప్రమోషన్స్‌లో పాల్గోంటున్నాడు కథానాయకుడు మంచు విష్ణు. ఇందులో భాగంగానే సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంటున్నాడు. అయితే రీసెంట్‌గా ఈ సినిమాలోని శివయ్య(%ూఱఙఖఎఖ%) అనే డైలాగ్‌ను సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేయడంతో పాటు శ్రీవిష్ణు నటించిన సింగిల్ సినిమాలో కూడా వాడిన విషయం తెలిసిందే. దీనిపై సీరియస్ అయిన మంచు విష్ణు సింగిల్ చిత్రబృందంకి వార్నింగ్ ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. ప్రొడ్యూసర్ కౌన్సిల్‌కు లేఖ రాసి, ఆ డైలాగ్‌ను తీయించేశారని అప్పట్లో గుసగుసలు వినిపించాయి. అయితే ఈ వివాదంపై తాజాగా స్పందించాడు మంచు విష్ణు.'సింగిల్' సినిమాలో 'శివయ్యా' డైలాగ్‌ను అల్లు అరవింద్ ఎందుకు తీయించేశారు, మీరేమైనా చేశారా? అన్న ప్రశ్నకు మంచు విష్ణు సమాధానమిస్తూ, "నేను ప్రొడ్యూసర్ కౌన్సిల్‌కు ఒక లేఖ రాశాను. బయటి వాళ్ళందరూ మనల్ని విమర్శిం చేటప్పుడు.. లేకపోతే ఎగతాళి చేసేటప్పుడు మనమందరం ఒకటి అవ్వాలి. మనమందరం ఒకటిగా ఉండాలి. ఆ సినిమాలో ఒకటి నందమూరి బాలకృష్ణ గారిని ఇమిటేట్ చేసి ఎగతాళి చేశారు. అదే టైమ్ లో ఆయనకు పద్మ భూషణ్ అవార్డు వచ్చింది. ఒక్కరు కూడా ఆయనకు కంగ్రాట్స్ మెసేజ్ పెట్టలేదు కానీ, ఆయన కామెడీ అయితే చేశారు. అలాగే కన్నప్ప సినిమాలోని శివయ్య డైలాగ్‌పై కూడా ట్రోల్ చేశారు. ఇండస్ట్రీలో ఇది ఏమైనా కొత్త ట్రెండా..? ఒకవేళ కొత్త ట్రెండ్ అయితే చెప్పండి.. రేపు నా సినిమాలో కూడా ఇలానే పెట్టి తీస్తాను అప్పుడు నన్ను ఎవరైనా అడిగితే మాత్రం బావుండదు. అలాగే శివయ్య డైలాగ్ తీయమని నేను అరవింద్‌కి చెప్పలేదు. వాళ్లే తీసేశారు. వాళ్లు ఎందుకు తీశారో అరవింద్ గారినే అడగండంటూ మంచు విష్ణు చెప్పుకో చ్చాడు.ఈ చిత్రం జూన్ 27న విడుదల కానున్న విషయం తెలిసిందే. ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్ వంటి స్టార్ హీరోలు ప్రత్యేక పాత్రల్లో కనిపించ నున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్‌లు, టీజర్,పేక్షకులనువిశేషంగాఆకట్టుకున్నాయి.

# పాత గుర్తులను చెరిపేస్తున్న సమంత.. తాజా వీడియోలో ఆ టాటూ మాయం..?



టాలీవుడ్ స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయం, నటనతో కోట్లాది మంది అభిమానుల్ని సొంతం చేసుకుంది. 'ఏ మాయ చేశావే' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయం అయిన సామ్.. ఆ తర్వాత నాగచైతన్యతో ప్రేమలో పడింది. దాదాపు పదేళ్ల ప్రేమాయణం తర్వాత కుటుంబ సభ్యుల అంగీకారంతో వివాహ బంధంతో ఒక్కటైంది ఈ జంట. అయితే, పెళ్లైన నాలుగేళ్లకే వీరు విడిపోయి ఫ్యాన్స్‌కు షాకిచ్చారు. ఆ తర్వాత ఎవరి పనుల్లో వారు బిజీ అయిపోయారు.నాగ చైతన్యతో విడాకుల అనంతరం పలు అనారోగ్య కారణాలతో సినిమాలకు కాస్త బ్రేక్ తీసుకున్న సామ్.. ఇప్పుడిప్పుడే మళ్లీ ఫామ్‌లోకి వచ్చింది. వరుస ప్రాజెక్టులతో బిజీగా మారిపోయింది. వరుస పెట్టి సినిమాలు, వెబ్‌సిరీస్‌లు చేస్తోంది. అదే సమయంలో తన పాత జ్ఞాపకాలను కూడా ఒక్కొక్కటిగా చెరిపేస్తోంది. 'నథింగ్ టు హైడ్' అంటూ సామ్ షేర్ చేసిన తాజా వీడియో ప్రస్తుతం చర్చకు దారి తీస్తోంది.ఆమె తొలి సినిమా 'ఏ మాయ చేశావే' పేరులోని మొదటి అక్షరాలును మెడ వెనుక భాగంలో పచ్చబొట్టుగా వేయించుకున్న విషయం తెలిసిందే. అయితే, తాజా వీడియోలో ఆ టాటూ కనిపించలేదు. దీనిపై నెటిజన్లు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. '.. టాటూను సమంత తొలగించేశారా?' అని సందేహం వ్యక్తం చేస్తున్నారు. అలా జరిగి ఉండకపోవచ్చని.. మేకప్‌తో అది కనిపించకుండా కవర్ చేసి ఉండొచ్చని మరికొంతమంది అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా ఈ టాటూ వ్యవహారం ప్రస్తుతం నెట్టింట హాట్‌టాపిక్‌గా మారింది.

# అల్లు అర్జున్-అట్లీ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా దీపికా పదుకొనే.!




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. "పుష్ప 2: ది రూల్" తర్వాత అల్లు అర్జున్ చేయబోయే 22వ సినిమా ఇది. జవాన్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అట్లీ దర్శకత్వంలో రూపొందనున్న ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. ఇది సైన్స్ ఫిక్షన్, యాక్షన్-ఫాంటసీ జోనర్‌లో భారీ బడ్జెట్‌తో తెరకెక్కనుందని తెలుస్తోంది. సినిమాకు అందించడానికి ప్రముఖ స్టూడియోలతో భాగస్వామ్యం కుదుర్చుకున్నారని సమాచారం.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861